## సొంత గూటికి చేరిన మాజీ కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్
### మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్




శంకర్ పల్లి (నేటి శుభోదయ జనవరి 21): నేడు మాజీ మంత్రి వర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబిత ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి గారి సమక్షంలో శంకర్ పల్లి మున్సిపాలిటీకి చెందిన ముఖ్య నాయకులు శ్రీనాథ్ గౌడ్ గారు (మాజీ కౌన్సిలర్) దండు సంతోష్ గారు (మాజీ ఉప సర్పంచ్), వడ్డే మహేష్ దీనా పార్టీ లో చేరారు. కెసిఆర్ గారి నాయకత్వంపై నమ్మకంతో, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన సబిత ఇంద్రారెడ్డి. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బద్దం శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ డి గోవర్ధన్ రెడ్డి, మం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గండి చర్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం చిన్న నర్సింలు, బిఆర్?స్ సీనియర్ నాయకులు న్యాయవాది ఉపేందర్ రెడ్డి, ఏజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లోని అన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకోవాలి
### నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం , నేటి శుభోదయ ::: జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ విజయ ఢంకా మోగించాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మన జిల్లాలోని మున్సిపాలిటీ ఎన్నికల కొరకు తెలంగాణ రాష్ట్ర అటవీ,దేవాదాయశాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ ని ఖమ్మం పార్లమెంటరీ ఇంచార్జిగా పార్టీ అధిష్ఠానం నియమించారని,ఆదే విధంగా ఈరోజు జరిగిన టి పి సి సి జూమ్ మీటింగ్ లో టి పి సి సి అధ్యక్షులు మహేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల కొరకు ఇంచార్జి లను నియమించామని, కమిటీలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కన్వీనర్ గా ఉంటారని తెలిపారని,జిల్లా లోని మున్సిపల్ పరిధిలోని నాయకులు,కార్యకర్తలు,అభిమానులు నియోజకవర్గ శాసనసభ సభ్యుల సహకారంతో వారి సూచన మేరకు సమావేశమై తద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా అందరు కలిసి కట్టుగా ఉండి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో విజయకేతనం ఎగురవేయాలని కోరారు.

## సికింద్రాబాద్, మణుగూరు రైలుకు కారేపల్లిలో హాల్టింగ్ పునరుద్ధరణ

కారేపల్లి, నేటి శుభోదయ ::: సికింద్రాబాద్ - మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ (12745) రైలుకు నేటినుండి కారేపల్లి రైల్వే స్టేషన్ లో నిలుపుదలను పునరుద్ధరిస్తు రైల్వే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మణుగూరు నుండి సికింద్రాబాద్ కు వెళ్లేటప్పుడు ఈ రైలుకు కారేపల్లి రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఉండగా తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుండి మణుగూరు వచ్చేటప్పుడు కారేపల్లి స్టేషన్ లో హాల్టింగ్ లేదు.ఈ సమస్యతో పాటు కరోనా సమయంలో రద్దు అయిన మిగతా రైళ్ళను పునరుద్ధరించాలని, భద్రాచలం రోడ్డు తిరుపతి మధ్య కొత్త రైలును నడపాలని కోరుతూ సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఇటీవల కారేపల్లి పర్యటనకు వచ్చిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎంపీ ఈ విషయాలను రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్ మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ కు కారేపల్లి స్టేషన్లో హాల్టింగ్ కల్పిస్తూ రైల్వే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమస్య పరిష్కారానికి కృషిచేసిన ఎంపీ రఘురాం రెడ్డి కి సామాజిక కార్యకర్త సురేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత హోమియో వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే - చిర్రి




పోలవరం ప్రతినిధి: (నేటి శుభోదయ): ఆంధ్రప్రదేశ్ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో బుట్టాయగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత హోమియోపతి వైద్య శిబిరాన్ని బుధవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రి ప్రాంగణాన్ని సందర్శించి, శిబిరం నిర్వహణ తీరును పరిశీలించారు. వైద్యులతో మాట్లాడి శిబిరానికి వచ్చిన రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యంగా హోమియోపతి వంటి ప్రత్యామ్నాయ వైద్య విధానాల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులకు సమర్థవంతమైన చికిత్స లభిస్తుందని పేర్కొన్నారు. పేద ప్రజలు ఖరీదైన వైద్యం కోసం ఇబ్బందులు పడకుండా ఉచిత వైద్య శిబిరాలను విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ హోమియో వైద్య శిబిరం ద్వారా బుట్టాయగూడెం పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో లబ్ధి పొందనున్నారని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి శిబిరాలను భవిష్యత్తులో మరిన్ని మండలాల్లో ఏర్పాటు చేయడానికి తమ వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, గ్రీనర్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, తీగల గోపాలకృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## కిందిరి సుభాష్ కుమార్తె చంద్రిక పుట్టినరోజు వేడుకల్లో -ఎమ్మెల్యే చిర్రి



బుట్టాయిగూడెం: (నేటి శుభోదయ): బుట్టాయగూడెం మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన కిందిరి సుభాష్ కుమార్తె చిన్నారి చంద్రిక నాలుగో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రత్యేక అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. చిన్నారి చంద్రికకు చిరునవ్వుతో శుభాకాంక్షలు తెలియజేసిన ఆమె ఆరోగ్యంగా, దీర్ఘాయుష్మంతురాలిగా, మంచి భవిష్యత్తుతో ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో స్నేహపూర్వకంగా మమేకమై పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం ద్వారా ఎమ్మెల్యే ప్రజలతో తన ఆత్మీయ అనుబంధాన్ని మరోసారి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, బుట్టాయగూడెం మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, గ్రీనర్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, తీగల గోపాలకృష్ణతో పాటు కూటమి నాయకులు,గ్రామస్తులు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు



## టిడిపి నాయకులు బుడిపూడి చిరంజీవి కుమార్తెల ఓణీల వేడుకలో
### -ఎమ్మెల్యే బాలరాజు



జీలుగుమిల్లి : (నేటి శుభోదయ): జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామానికి చెందిన కూటమి నాయకులు బుడిపూడి చిరంజీవి కుమార్తె ఓణీల వేడుకకు హాజరై ఆశీర్వదించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. అనంతరం ఎమ్మెల్యే బాలరాజు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పద్దం వెంకటకృష్ణ, తమ్మన సాంబశివరావు, కర్రిపోతుల రాజ్ కుమార్, తుంపాటి రవి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు



# ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ పిలుపు

వైరా, నేటి శుభోదయ ::: హైదరాబాద్ లో ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు జరుగుతున్న అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, ఐద్వా వైరా



మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ పిలుపు నిచ్చారు. హైదరాబాద్లో జరుగు ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ వైరా మండలంలోని పలు గ్రామాలను పర్యటిస్తూ ఐద్వా మహిళా సంఘం జెండాను ఆవిష్కరణ



చేయడం జరిగింది. గన్నవరం గ్రామంలో డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత ఐద్వా జెండాను ఎగురవేశారు. దాచాపురం గ్రామంలో మండల అధ్యక్షురాలు బాణాల వెంకటరావమ్మ ఐద్వా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత, బాణాల వెంకట్రావమ్మ మాట్లాడుతూ ఈనెల 25న హైదరాబాదులో జరిగే బహిరంగ సభకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున మహిళలు కదలిరావాలని వారు కోరారు. మహిళల హక్కుల కోసం, మహిళల సమస్యల పరిష్కారం కొరకు ఐద్వా ఆధ్వర్యంలో ఉద్యమాలు, సమరశీల పోరాటాలు చేయడం జరిగింది అన్నారు. ఐద్వా మహిళా సంఘం పోరాటాలు ఫలితంగానే కొన్ని హక్కులు సాధించామని, సమస్యలు పరిష్కారం జరిగాయని వారన్నారు. నిత్యం మహిళలపై జరుగుతున్న దాడులు లైంగిక వేధింపులు, అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు విమర్శించారు. హైదరాబాదులో జరిగే జాతీయ మహాసభల్లో మహిళల హక్కులు, సమస్యలపై చర్చించి విధివిధానాలను రూపొందించుకొని భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. మహిళా సమస్యలపై ఐద్వా ఆధ్వర్యంలో జరిగే పోరాటాలులో పాల్గొని మద్దతు ఇవ్వాలని మహిళలను ప్రజాతంత్ర వాదులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా గన్నవరం, దాసాపురం కార్యదర్శులు కారుమంచి నాగమణి, మాగంటి సుందరమ్మ, కారుమంచి అరుణ, కారుమంచి నాగరాణి, సులోచన, మాగంటి భాగ్యమ్మ, అలివేలు, వసంత, తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక యాజమాన్య దత్తత గ్రామంగా అల్వాల ఎంపిక



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి : కేశంపేట మండల పరిధిలోని అల్వాల గ్రామాన్ని సాంకేతిక యాజమాన్య దత్తత గ్రామంగా ఎంపిక చేసి, రైతులలో ఆధునిక వ్యవసాయ సాంకేతికతను విస్తరించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి శిరీష తెలిపారు. బుధవారం అల్వాల రైతు వేదికలో నీటి యాజమాన్య విభాగ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని సుమారు తొమ్మిది మంది రైతులను ఎంపిక చేసి, వారికి టమాటా విత్తనాలు, నర్సరీ ట్రేలు, కోకోపీట్ బస్తాలను ఉచితంగా అందించారు.ఈ దత్తత గ్రామ కార్యక్రమం ద్వారా రైతులకు నీటి యాజమాన్యం, ఆధునిక సాగు పద్ధతులు, కూరగాయల సాగు, ఆరుతడి పంటల ప్రోత్సాహంపై శిక్షణ అందించనున్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. పరిమిత నీటిని సమర్థవంతంగా వినియోగించి ఎకరాకు అవసరమైన నీటితో దాదాపు రెండు ఎకరాల వరకు సాగు చేసుకునే అవకాశం ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ సురేష్, మండల వ్యవసాయ శాఖ అధికారి శిరీష, అల్వాల గ్రామ సర్పంచ్ సురేష్ రెడ్డి, డిప్యూటీ సర్పంచ్ మల్లేష్, వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్?తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన
### సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: గ్రామంలో ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పాఠశాలకు హాజరై, మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం పొందేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పోమాల్ పల్లి ప్రభుత్వ పాఠశాలతో పాటు అంగన్వాడీ కేంద్రాలను పాలకవర్గ సభ్యులతో కలిసి ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించడంతో పాటు, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల హాజరు, వారికి అందుతున్న పోషకాహారాన్ని సర్పంచ్ పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, వారి చదువులో ప్రగతి, ఉపాధ్యాయుల బోధనా విధానాలపై ఆయన ఉపాధ్యాయులతో వివరంగా చర్చించారు. పిల్లల భవిష్యత్తుకు పునాది వేయేది ప్రాథమిక విద్యేనని పేర్కొంటూ, నిర్లక్ష్యం లేకుండా ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.గ్రామంలో విద్యాభివృద్ధికి పంచాయతీ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు దాసరి యాదమ్మ నర్సింహా, నిదురం వరలక్ష్మి, రోషయ్య యాదవ్, రాఘవేందర్, నిదురం జంగయ్య యాదవ్, హనుమ గల్ల బాలయ్య, యువకులు పోలేపోగు శ్రీకాంత్, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దావోస్ లో మూడో రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన

### పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో సంభాషించిన వివిధ జాతీయ, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు టైమ్ మీడియా ప్రతినిధి టిమ్ హోవాట్, బ్లూమ్బెర్గ్ ప్రతినిధి జీనెత్ రోడ్రిగ్స్, బిజినెస్ టుడే ప్రతినిధి ఆలోక్ నాయర్, ఎన్డీటీవీ నుంచి ఆయుష్ ఐలావాదిలతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సీఎం

దావోస్, నేటి శుభోదయ ::: (మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ " ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి విషయంలో జరుగుతున్న పరిణామాలను, ప్రభుత్వ పాలసీలను మీడియా ప్రతినిధులకు వివరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా పెట్టుబడులు ఆకర్షించటంతో పాటు వివిధ రంగాల్లో నూతన పరిణామాలను గమనించడానికి ఈ సదస్సు అద్భుతమైన వేదిక అని చెప్పారు. గతంలో ఉమ్మడి ఏపీని ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ను బ్రాండింగ్ చేసేందుకు వరల్డ్ ఎకనామిక్ ఫోరంను నేను ఉపయోగించుకున్నాను. రాష్ట్రానికి బ్రాండింగ్ వస్తే పెట్టుబడులు వస్తాయి. పెట్టుబడులు వస్తే అభివృద్ధి జరుగుతుంది. అభివృద్ధి జరిగితే పేదలకు సంక్షేమం అందించవచ్చు అని తెలిపారు. నాడు సింగపూర్ మాజీ అధ్యక్షుడు లీక్వాన్యూ, మలేషియా మాజీ అధ్యక్షుడు మహతీర్ నాకు స్ఫూర్తి అని తెలిపారు. నేను ఆశావాదిని, భారీ లక్ష్యాలు నిర్దేశించుకోవడం, వాటి కోసం నిరంతరం పనిచేయడం నాకు అలవాటు అని చెప్పారు. ముందుచూపుతో వ్యవహరించి, వినూత్నంగా ఆలోచించి, చిత్తశుద్ధితో, కష్టపడి పని చేస్తే ఏదైనా సాధ్యం అని నమ్ముతాను. యువతకు నేను ఇదే విషయాన్ని చెబుతూ ఉంటాను. ఆ దిశగా ప్రోత్సహిస్తూ ఉంటాను. పరిశ్రమల ఫ్రెండ్లీ గవర్నమెంట్ మాది, ఈజ్ ఆఫ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులిస్తున్నాం. పరిశ్రమలకు ఎస్క్రో ఖాతా ద్వారా ప్రోత్సాహకాలిచ్చే విధానాన్ని అమలు చేస్తున్నాం. అనుమతుల నుంచి పరిశ్రమల స్థాపన వరకు ప్రతి అంశాన్ని రియల్ టైంలో మానిటర్ చేస్తున్నాం. పరిశ్రమలకు వేగంగా అనుమతులివ్వడంతోపాటు ఉత్పత్తి వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. విశాఖకు గూగుల్ కంపెనీ రాక ఏపీ అభివృద్ధిలో గొప్ప ముందడుగు. ఏపీ ఐటీ మంత్రి లోకేష్ ఈ విషయంలో చూపిన చొరవ, ఫాలో అప్ వల్లే ఆ పెట్టుబడి సాధించాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ పెట్టుబడిపై లోకేష్ సంప్రదింపులు జరిపారు. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంతో పరిస్థితులు పూర్తిగా మారుతున్నాయి. రాష్ట్రంలో అగ్రిటెక్ విధానాన్ని అమలు చేస్తున్నాం.



గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ ఆమోనియా గురించి అంతా చర్చిస్తున్న సమయంలోనే ఏపీలో ఉత్పత్తికి అడుగులు వేసి పరిశ్రమ నిర్మిస్తున్నాం. విదేశాలకు గ్రీన్ అమోనియా ఉత్పత్తి ఎగుమతి చేసేందుకు ఇప్పటికే ఒప్పందాలు జరిగాయి. టెక్నాలజీ, టెలికాం, విద్యుత్, ఏవియేషన్, నేషనల్ హైవేస్ రంగాల్లో వచ్చిన సంస్కరణలతో దేశ దశదిశ మారిపోయింది. 30 ఏళ్ల క్రితం దేశ అభివృద్ధిలో కీలక అడుగులు పడ్డాయి. నేడు ప్రతి రంగంలో దేశం అద్భుత పురోగతి సాధిస్తోంది. అప్పుడు, ఇప్పుడు సంస్కరణలను అందిపుచ్చుకుంటున్నాం. ఆ సంస్కరణలే మా రాష్ట్రంలోని యువతకు అవకాశాలు కల్పించాయి. రాజధాని నిర్మాణం ఒక అవకాశం. ఒక అద్భుతమైన ప్రణాళికతో రాజధాని నిర్మాణం జరుగుతోంది. అమరావతి భవిష్యత్ నగరంగా ఉంటుంది. టెక్నాలజీ, గ్రీన్-బ్లూ సిటీగా అమరావతి నిర్మిస్తున్నాం. టూరిజం అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. మా రాష్ట్రంలో అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. ఏపీలో గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ఏర్పాటు చేయాలనేది నా ఆలోచన. ఏపీ అమలు చేస్తున్న విధానాలను, చేస్తున్న ఆఆలోచనలను, వేగంగా తీసుకుంటున్న నిర్ణయాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పారిశ్రామిక రంగం ఏపీ గురించి చర్చించుకుంటోంది. చైనా, జపాన్ సహా అనేక దేశాల్లో ఉన్న ఏజింగ్ సమస్య భారత దేశానికి లేదు. సమర్థ మానవ వనరులు, టెక్నాలజీ భారతదేశ అదనపు బలం. ఒకప్పుడు భారత్ ఎలక్ట్రానిక్స్ వస్తువులను దిగుమతి చేసుకునేది. అలాంటి పరిస్థితి నుంచి ఆ రంగంలో ఎగుమతులు చేసే స్థాయికి చేరుకుంది.

### గతంలో డబుల్ డిజిట్ గ్రోత్ అంటే నమ్మలేదు ఇప్పుడు అదే నిజమైంది గ్రీన్ అమ్మోనియా తయారీ కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టండి జెరా గ్లోబల్ సీఈవో యుకియో కానితో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు.

దావోస్ (స్విట్జర్లాండ్): జపాన్ కు చెందిన ప్రముఖ రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ జెరా గ్లోబల్ సీఈవో అండ్ చైర్ యుకియో కానితో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ లో భేటీ అయ్యారు. జపాన్, ఇతర ఆసియా మార్కెట్లకు లో-కార్బన్ అమ్మోనియాను సరఫరా చేయడానికి ఆంధ్రప్రదేశ్ లోని మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఉపయోగించుకొని సమీపంలోని గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టండి. పారిశ్రామిక వినియోగదారులకు దృఢమైన క్లీన్ ఎనర్జీ (భవిష్యత్తులో సంభావ్యంగా అమ్మోనియా ఎనేబుల్ చేయబడిన) సరఫరా చేయడానికి రాయలసీమలో సౌర-పవన హైబ్రిడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయండి. విశాఖపట్నం, కాకినాడ, కృష్ణపట్నం వంటి ఓడరేవుల నేతృత్వంలోని పారిశ్రామిక నోడ్?లు పునరుత్పాదక ఇంధన వనరులు, ఎల్ ఎన్ జి / లో- కార్బన్ అమ్మోనియా మౌలిక సదుపాయాలు, తయారీని సహ-స్థాపనకు అనుమతిస్తాయి, ఇక్కడ జెరా యాంకర్ పరిశ్రమల కోసం ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ ప్లాట్?ఫారమ్?లను రూపొందించండి. గ్రిడ్ విశ్వసనీయతను కొనసాగిస్తూనే ఆంధ్రప్రదేశ్ లో ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడటానికి, కాలక్రమేణా అమ్మోనియా కో ఫైరింగ్?ను పరీక్షించడానికి, థర్మల్ ప్లాంట్లలో పైలట్ ప్రాజెక్టులను అంచనా వేయడం, రూపొందించడంలో ఏపీ జెన్కో, ఎన్ టీపీసీ వంటి సంస్థలతో భాగస్వామ్యం వహించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. యుకియో కాని మాట్లాడుతూ జపాన్ భవిష్యత్తు క్లీన్ ఇంధన దిగుమతులకు మద్దతు ఇవ్వడానికి భారతదేశంలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చైన్లను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రెన్యూ ఎనర్జీ గ్లోబల్ తో భాగస్వామ్యం ద్వారా యుటిలిటీ-స్కేల్ పునరుత్పాదక శక్తి తయారీలో భాగస్వామ్యం వహిస్తున్నట్లు చెప్పారు. పునరుత్పాదక శక్తితో పాటు ఎల?న్ జీ ఆధారిత విద్యుత్ పరివర్తన, గ్రిడ్-బ్యాలెన్సింగ్ పరిష్కారాలపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని యుకియో కాని పేర్కొన్నారు.

# పెద్ద పులి సంచారంతో భయాందోళనలో ఆదివాసీలు

## చెన్నపురం ప్రాంతంలో మరో అవును చంపినట్లుగా సమాచారం

## పెద్ద పులి సంచారం తో ఆందోళన లో ఆదివాసీలు

## పులి సంచార ప్రాంతాలను పరిశీలించిన పోలీసులు, ఆటవీశాఖ అధికారులు

## అప్రమత్తంగా ఉండాలని సూచనలు



ఆశ్వారావుపేట, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని కాపడిగుండ్ల అటవీప్రాంతంలో పెద్ద పులి సంచారంతో సమీప గ్రామాలు తీవ్ర భయాందోళనకు గురుపుతున్నారు .కావడిగుండ్లలో రెండు ఆవులను చంపిన పెద్ద పులి చెన్నాపురం గొత్తికోయల కాలనీ సమీపంలో మంగళవారం రాత్రి మరో ఆవును చంపినట్లుగా ప్రచారం జరిగింది. దీంతో పెద్ద పులి ఈ ప్రాంతంలోనే సంచరిస్తుందనే సమాచారంతో ఈ ప్రాంతంలోని గిరిజన గ్రామాల వాసులు ఆందోళన చెందుతున్నారు .అటవీప్రాంతం నుంచి గ్రామాలోకి వస్తుందనే అనుమానంతో అందరూ భయం భయంగా ఉంటున్నారు. పెద్ద పులి సంచారం నైపేద్యం లో బుధవారం అశ్వారావుపేట పోలీసులు, అటవీశాఖ అధికారులు ఆయా ప్రాంతంలో అర్యటించారు. ఎస? యయాతిరాజు, రేంజర్ మురళీలు తమ సిబ్బంది.



గ్రామస్తులతో కలిసి పులి సంచరించిన ప్రాంతంలో అడుగు జాడలను పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాలవారికి పలు సూచనలు చేశారు. అటవీ ప్రాంతానికి మేతకు తొలుకెళ్ల వద్దని సూచించారు. అవసరం అయితే తప్ప బయటకు రాదని కోరాను ఆటవీప్రాంతంలో నివాసం ఉండే వారు చాలా అప్రమత్తంగా ఉంచాలని తెలిపారు. రేంజర్ మురళీ పెద్ద పులి కదలికలపై మా మని అనుమానస్పద కదలికలు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు .తమ సిబ్బంది కొద్దిరోజుల పాటు ఉంటారని, ఎవరూ అధైర్యపడవదని తెలిపారు.

# 17 సంవత్సరాలుగా సామాజిక సేవలందిస్తున్నాం

## ఎంతోమంది నిరుపేదలను ఆదుకున్నాం

## డాక్టర్ కాపమురళీకృష్ణ




**(నేటి శుభోదయ):** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 17 సంవత్సరాలుగా సమాజంలో అత్యంత నిరుపేదలకు ఆర్థిక సహాయంతో పాటు ఎన్నో సేవలు అందించామని ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వివరించారు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో వైరాకు చెందిన కేశవ రాణి కి బుధవారం సాయిబాబా మందిరంలో రాయితీతో కూడిన కుట్టు మిషన్ ను అందించారు ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజసేవే పరమావధిగా లయన్స్ క్లబ్ నుండి ఎంతో మందిని ఆదుకున్నామని పేదలను నిరుపేదలను విద్యార్థులను వృద్ధులను చేయూతనందించి కులాలకు మతాలకు అతీతంగా సేవలందించామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పేద వర్గాలు లేని సమాజం చూడటమే లయన్స్ క్లబ్బుల ధ్యేయమని అని అన్నారు 17 సంవత్సరాలుగా నిరుపేద విద్యార్థులకు పైచదువుల నిమిత్తం ఆర్థికంగా కూడా ఆదుకున్నామని క్లబ్ ద్వారా చదువులో రాణించి ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ఆయన తెలిపారు అన్ని వర్గాల వారిని ఆదుకుంటూ సమాజానికి సేవలు అందిస్తున్నామని డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు లయన్స్ క్లబ్ మహిళా కోఆర్డినేటర్ మాది నేని సునీత తదితరులు పాల్గొన్నారు


# వైరా శిక్షణ సబ్ రిజిస్ట్రార్ గా బి మాధవ్

## 8 ఉద్యోగాలు సాధించిన మాధవ్ -గ్రూప్ 1 లో 36 వా ర్యాంక్



నేటి శుభోదయ: గ్రూప్ 1 ఫలితాలలో 36వ ర్యాంక్ సాధించిన వరంగల్ కు చెందిన బి మాధవ్ మంగళవారం డిస్టిక్ రిజిస్టర్ శిక్షణలో భాగంగా వైరాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు శిక్షణ సబ్ రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ది మాధవ్ కు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. వరంగల్ కు చెందిన బి మాధవ్ విద్యాభ్యాసం మొత్తం అక్కడే జరిగింది. ఎస్సార్ యూనివర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన మాధవ్ 2019లో సబ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం పొంది 2025 వరకు విధులు నిర్వహించారు. మాధవ తండ్రి పోస్ట్ మాన్ గా విధులు నిర్వహిస్తున్నారు .విద్యాభ్యాసంలో అత్యధిక మార్కులు సాధించుకుంటూ ర్యాంకులు సాధించిన మాధవ్ వరసగా 8 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. 2018లో విఆర?, గ్రూప్ ఫోర్ లో 37వ ర్యాంక్, సివిల్ ఎస్సై ,రైల్వే ఎస్సై, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ,అసిస్టెంట్ కమాండెంట్, రైల్వే ఇంజనీర్ ఇలా ఉద్యోగాలు వరుసగా సంపాదించిన మాధవ్ గ్రూప్ 1 లో 36వ ర్యాంకు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లా డిస్టిక్ రిజిస్ట్రార్ శిక్షణ లో భాగంగా వచ్చిన బి మాధవ్ వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు శిక్షణ సబ్ రిజిస్టర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర? మాధవ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన అద్వేయమని అన్నారు

# బ్రతుకుభారంగా ఉంది!...



## ఉపాధి ఉన్నచోట పునరావాసం ఇవ్వండి!..

## మీరిచ్చే పునరావాసం మాకోద్దు!..

## మండల నిర్వాసితుల ఆవేదన..

## అధికారులతీరుపై తీవ్ర అసంతృప్తి..

వి.ఆర్.పురం,జనవరి21(శుభోదయ ప్రతినిధి)బ్రతుకు భారంగా ఉంది, ఉపాధి అవకాశాలు ఉన్న చోట పునరావాసం ఇవ్వండి,మాఇష్టం లేకుండా,ఉపాధి లేని గంగవరం ప్రాంతానికి బలవంతంగా తరలించేందుకు అధికారులు వత్తిడి చేస్తున్నారు. అంగీకరించకపోతే మాగ్రామాన్ని పెండింగ్ లిస్టులో పెడతామని అంటూన్నారని



మండలానికి చెందిన ధర్మాతాళ నిర్వాసిత గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులైనతమకు, అప్పట్లోప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్,ఉన్న సమయంలోనే యటపాక మండలంలోనే పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారని,ఆహామీ మేరకే ప్రతి గ్రామసభలో ఇదేతీర్మానంచేసి అధికారులకు సమర్పించామని గ్రామస్తులు గుర్తుచేశారు. కానీ ఇప్పుడు ఆహామీలన్నింటినీ పక్కనపెట్టి,తమను గంగవరం ప్రాంతానికి వెళ్లాలంటూ అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు.అక్కడ మాజీవనాధారంలేదు, వ్యవసాయంలేదు,ఉపాధి అవకాశాలు లేవు,మాపిల్లల చదువుకు కూడా సరైన సదుపాయాలు లేవు,ఇలాంటి చోటికి మమ్మల్ని పంపడం న్యాయమా?అని గ్రామస్తులు ప్రశ్నించారు. ఈసందర్భంగా గ్రామస్తులు మీడియా సాక్షిగా వీడియో రికార్డింగ్ లో తమగోడును వెల్లడించారు.అవకాశంఇచ్చిన చోటకు వెళ్లకపోతే మీగ్రామం పెండింగ్ లో పడుతుందని తర్వాత ఇబ్బందులు పడతారనిచెపుతున్నారు. మాగ్రామాన్ని పెండింగ్ లిస్టుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు.ఆర్, అండ్,ఆర్. పి.డి.ఫ్.లుకూడ మా చిన్న గ్రామంలో ఆగిపోయని వారి కి తొందరగా క్లియరెన్స్ ఇప్పించండని వారు కోరారు. ఈ సంఘటనను,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయంకోసం ప్రయత్నిస్తామని, అక్కడ కూడా న్యాయం జరగకపోతే న్యాయపోరాటానికి దిగుతామని గ్రామస్తులు ముక్తకంఠంతో ప్రకటించారు.మాకు ఇష్టంలేనిచోట బలవంతపు పునరావాసం మాకు ఆమోదయోగ్యం కాదని,మా హక్కుల కోసం చివరి వరకు పోరాడుతాం,అంటూనిర్వాసితులు స్పష్టంచేశారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గ్రీన్ గ్రాడ్యుయేషన్ డ్

## గ్రీన్ గ్రాడ్యుయేషన్ డేను ప్రారంభించిన ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య




రాజేంద్రనగర్,జనవరి21(నేటి శుభోదయ): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో గ్రీన్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ రోజు నాటిన మొక్కలను ఒక చిన్న బిడ్డల సంరక్షించాలని



సూచించారు.మొక్కలను ప్రేమతో పెంచితే అవి భవిష్యత్తులో సమాజానికి ఆక్సిజన్ తో పాటు ఆశను కూడా అందిస్తాయని పేర్కొన్నారు.విద్యార్థులు నాటిన మొక్కలను నాలుగు సంవత్సరాల పాటు సంరక్షిస్తే పట్టభద్రులు అయ్యే సమయంలో ఆ మొక్కతో పాటు విద్యార్థి ఫోటోను గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ తో పొందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఇది విద్యార్థుల్లో పర్యావరణ బాధ్యతను మరింతగా పెంపొందించే వినూత్న ఆలోచనగా ఆయన అభివర్ణించారు.ఈ కార్యక్రమానికి విస?న్ వి ప్రసాద్,ఐఎఫ?స్సి (డైరెక్టర్,హెచ?ఓడిఏ),శ్రీనివాస్,ఐఎఫ?స్(ఎన?పి హెచ?ం) ముఖ్య అతిథులుగా విచ్చేశారు.గ్రీన్ గ్రాడ్యుయేషన్ డే ద్వారా పర్యావరణహిత జీవన విధానాలు,పచ్చదనం పెంపొందించడం,వనరుల సుస్థిర వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు.విద్యార్థులు భవిష్యత్ లో తమ వృత్తి జీవితంలోనూ పర్యావరణ అనుకూల విధానాలను అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్ విద్యాసాగర్,డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి,రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.గోవర్ధన్ పాల్గొని ఉపకులపతి,ముఖ్య అతిథులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా బీఎస్సీ ఏజీ మొదటి సంవత్సర విద్యార్థులు సుమారు 500 మొక్కలను నాటారు.ఈ భారీ స్థాయిలో జరిగిన మొక్కలు నాటడం ద్వారా క్యాంపస్ ను హరితమయం చేయడమే కాకుండా,పర్యావరణ సంరక్షణపై విద్యార్థుల్లో దీర్ఘకాలిక అవగాహన కల్పించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.అలాగే ఎన?స?స్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని మొక్కలు నాటడం,విద్యార్థులను సమన్వయపరచడం,కార్యక్రమ నిర్వాహణలో కీలక పాత్ర పోషించారు.గ్రీన్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు,అధ్యాపకులు,సిబ్బంది,ఎన?స?స్ ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు 500 మంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# విద్యార్థులకు పరిశ్రమావకాశాలు

## ప్రియదర్శినిలో సావరిన్ ఐటీ సొల్యూషన్స్ ప్రాంగణ నియామకాలు

## ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో సావరిన్ ఐటీ సొల్యూషన్స్ క్యాంపస్ ఇంటర్వ్యూలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కేంద్రంగా పనిచేస్తున్న సావరిన్ ఐటీ సొల్యూషన్స్ సంస్థ ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో ఐటీ ప్రొఫెషనల్స్ నియామకానికి క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో అకాడమిక్ లెర్నింగ్, పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాల మధ్య ఉన్న గ్యాప్?ను



తగ్గించడమే లక్ష్యంగా శిక్షణతో కూడిన నియామక విధానం అమలు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ అందించి, ఉద్యోగాల్లో స్థిరపడేలా చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ, నేటి వేగంగా మారుతున్న ఐటీ రంగంలో విద్యార్థులు కేవలం అకాడమిక్ జ్ఞానంతోనే కాకుండా, పరిశ్రమకు అవసరమైన ప్రాక్టికల్ నైపుణ్యాలతో ముందుకు రావాల్సిన అవసరం చాలా ఉందని. ఆ దిశగా ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో సావరిన్ ఐటీ సొల్యూషన్స్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలు విద్యార్థులకు గొప్ప అవకాశంగా నిలుస్తాయని , అకాడమిక్ లెర్నింగ్ మరియు ఇండస్ట్రీ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు శిక్షణతో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాల ద్వారా మా విద్యార్థులు ఉత్తమ ఐటీ ప్రొఫెషనల్స్?గా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ అవకాశాన్ని తమ కళాశాలకు ఇచ్చినందుకు సావరిన్ ఐటీ సొల్యూషన్స్ సంస్థకు, మరియు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తుల గోపాల్ మాట్లాడుతూ ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులను సమగ్రంగా అభివృద్ధి చేసి, పరిశ్రమకు పూర్తిస్థాయిలో సిద్ధం చేయడమే మా సంస్థ ప్రధాన లక్ష్యమని, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం అకాడమిక్ జ్ఞానం పొందడమే కాకుండా, పరిశ్రమకు అవసరమైన ప్రాక్టికల్ నాలెడ్జ్, టెక్నికల్ స్కిల్స్, సమస్య పరిష్కార సామర్థ్యం మరియు ప్రొఫెషనల్ నైపుణ్యాలు కూడా కలిగి ఉండాలని, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు రియల్ టైమ్ ఇండస్ట్రీ ఎక్స్?పోజర్ పొందడమే కాకుండా, ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశం లభించింది. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వారి కెరీర్ దిశను స్పష్టంగా రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, మా విద్యార్థులను ఉత్తమ ఐటీ ప్రొఫెషనల్స్?గా తీర్చిదిద్దేందుకు ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాల కట్టుబడి ఉంటుందని తెలిపారు . మొత్తం 102 మంది విద్యార్థులు పాల్గొనగా 26 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. సావరిన్ ఐటీ సొల్యూషన్స్ అధ్యక్షుడు ప్రకాశ్ మాట్లాడుతూ ఖమ్మం కేంద్రంగా పనిచేస్తున్న సావరిన్ ఐటీ సొల్యూషన్స్ ఒక ప్రముఖ ఐటీ శిక్షణ మరియు సేవల సంస్థగా తనదైన గుర్తింపును సంపాదించుకుందని, విద్యార్థులు, యువతను పరిశ్రమకు సిద్ధం చేయడమే ప్రధాన లక్ష్యంగా, అకాడమిక్ లెర్నింగ్,




ఇండస్ట్రీ అవసరాల మధ్య ఉన్న గ్యాప్?ను తగ్గించే దిశగా సంస్థ విస్తృతంగా పనిచేస్తోందని, సావరిన్ ఐటీ సొల్యూషన్స్ ఆధునిక సాంకేతికతలకు అనుగుణంగా సాఫ్ట్?వేర్ డెవలప్?మెంట్, వెబ్ టెక్నాలజీస్, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి విభాగాల్లో ప్రొఫెషనల్ ట్రైనింగ్ అందిస్తోందని, పరిశ్రమ అనుభవం కలిగిన నిపుణుల ద్వారా ప్రాక్టికల్ ఓరియెంటెడ్ శిక్షణ, రియల్ టైమ్ ప్రాజెక్ట్స్, కెరీర్ గైడెన్స్, మాక్ ఇంటర్వ్యూలు నిర్వహించడం సంస్థ ప్రత్యేకత. అదేవిధంగా, శిక్షణతో కూడిన నియామక విధానం ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు, ప్లేస్?మెంట్ సపోర్ట్, ఉద్యోగావకాశాలు కల్పిస్తోందని , ఈ విధానం ద్వారా విద్యార్థులు ఉద్యోగ ప్రపంచంలోకి సులభంగా అడుగుపెట్టేలా చేయడం సంస్థ ముఖ్య ఉద్దేశమని, సావరిన్ ఐటీ సొల్యూషన్స్ పరిశ్రమలు--విద్యాసంస్థల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేస్తూ, నైపుణ్యవంతులైన ఐటీ ప్రొఫెషనల్స్?ను సమాజానికి అందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు . అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులలో టెక్నికల్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రొఫెషనల్ ఎటిక్స్ పెంపొందించేందుకు పరిశ్రమలతో భాగస్వామ్యం చాలా అవసరం. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూ కార్యక్రమం అదే దిశగా ఒక కీలక అడుగు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ట్రైనింగ్ ఎంప్లాయిస్మెంట్ ఆఫీసర్ మన్మోహన్ తివారి, ఫైనలియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయం ద్వారా గుణాత్మక విద్య

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జనవరి 21, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: కేంద్రీయ విద్యాలయం ద్వారా విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన గుణాత్మక విద్య అందించబడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల ప్రధానమంత్రి శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన వార్షిక క్రీడా దినోత్సవం వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాల ద్వారా కుణాత్మక విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల నిర్వహణ కమిటీ ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు జరుగుతూ ఉంటాయని, ఈ నేపథ్యంలో వారి పిల్లలకు విద్యా సంవత్సరంలో ఆటంకం కలగకుండా ఈ విద్యాలయాల ద్వారా విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. భారత ప్రభుత్వం ప్రతి జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసి నిర్ణీత సీట్లు కల్పించడం జరిగిందని, సీట్ల ఎంపికలో పూర్తి పారదర్శకంగా లాటరీ పద్ధతిన విద్యార్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, సంగీతం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కళలు, చిత్రలేఖనం ఇతర విభాగాలలో రాణించేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాలలో విద్యాభ్యాసించిన విద్యార్థులు సమాజంలో అన్ని రంగాలలో రాణిస్తూ అద్భుతాలు సృష్టించగలరని, నాయకత్వ లక్షణాలు అలవడతాయని,




కష్టపడి పని చేయడం, టీం వర్క్ అలవాటు అవుతుందని తెలిపారు. ఇతర పాఠశాలలతో పోలిస్తే కేంద్రీయ విద్యాలయంలో విద్యా విధానాలు వేరుగా ఉంటాయని తెలిపారు. విద్యాలయ భవనాలలో పూర్తి సౌకర్యాలు కల్పించబడి, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యా బోధన జరుగుతుందని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే భావితరాలను తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్రీ స్కూలింగ్ పద్ధతిని ప్రారంభించడం జరిగిందని, విద్యాలయంలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించడం జరిగిందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయం విద్యార్థికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, అన్ని రంగాలలో క్రీడా స్ఫూర్తితో ఉండాలని, గెలుపు మాత్రమే కాకుండా అందరితో స్నేహభావంతో కలిసి ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాలసదనము భవన నిర్మాణ పనులను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. బాలల సంరక్షణ కొరకు 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య నిధులతో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని, పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలకు అలుపెరుగని సేవలందించాలి..!

### దాసు ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే జూలకంటి..





మాచర్ల : ఆర్ సి ఇన్చార్జి జనవరి 21; నేటి శుభోదయ : అణగారిని వర్గాలకు ఎస్సీ కమిషన్ అలుపెరుగైన సేవలు అందించాలని శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. బుధవారం విజయవాడలోని రాష్ట్ర ఎస్సీ కమిషన్ కార్యాలయంలో ఎస్సీ కమిషన్ మెంబర్ గా మేకల దాసు ప్రమాణస్వీకారోత్సవం అతిరథ మహారథుల సమక్షంలో వేడుకగా జారిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దాసును ఘనంగా సన్మానించి, అనంతరం ఏర్పాటు చేసిన వేదిక పై ఆయన మాట్లాడారు. వైసీపీ హయంలో దళితులపై జరిగిన దమనకాండను పూర్తిస్థాయిలో విచారించి, బాధితులకు న్యాయం చేయాలని ఆకాంక్షించారు. పిన్నెల్లి గ్రామంలో వ్యక్తిగత కారణాలతో జరిగిన తగాదాకు వైసీపీ రాజకీయరంగు పులమడాన్ని ఆయన ఖండించారు. ఎస్సీ కమిషన్ పదవులకు వన్నెతెచ్చేలా ప్రజలకు సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. మేకల దాసు ప్రమాణ స్వీకారోత్సవంలో మాచర్ల నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి..!

### ఎమ్మెల్యే జూలకంటి



మాచర్ల : ఆర్ సి ఇన్చార్జి జనవరి 21; నేటి శుభోదయ: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం పిలుపునిచ్చారు. ఈ నెల 23 న నియోజకవర్గ వ్యాప్తంగా ఒక పండగ వాతావరణం జన్మదిన వేడుకలు నిర్వహించాలని ఆయన కోరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ, వార్డు, బూత్ ఇన్చార్జులు సమన్వయంతో ఒక వేడుకగా కూటమి పార్టీల వారిని కలుపుకుని అట్టహాసంగా వేడుకలను, సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని సూచించారు.

## సమసమాజ స్వప్నాన్ని నిజం చేసిన లెనిన్ : డి. రాజా

### లెనినకు ఘన నివాళి



ఖమ్మం, నేటి శుభోదయ ::: మార్క్స్ ఎంగిల్స్ కలలు కన్న సమసమాజ స్వప్నాన్ని నిజం చేసిన మహోన్నతుడు విఐ లెనిన్ అని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. రష్యా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలోనూ లెనిన్ నిర్వహించిన పాత్ర అమోఘమని ఆయన తెలిపారు. -విఐ లెనిన్ 103వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గం ఘనంగా నివాళులర్పించింది. లెనిన్ చిత్ర పటానికి డి. రాజా, -అమర్జిత్ కౌర్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని -అభివృద్ధి చేసిన లెనిన్ సామ్రాజ్యవాదాన్ని గురించి గొప్పగా విశ్లేషించారన్నారు. పెట్టుబడిదారి సమాజం యొక్క అత్యున్నత దశ సామ్రాజ్యవాదమని లెనిన్ ఉద్బోదించారని రాజా తెలిపారు. లెనిన్ రష్యాలో సైద్ధాంతిక రాజకీయ విషయాలపై దృష్టి సారించారన్నారు. సోషలిస్ట్ సమాజ స్థాపన ద్వారా ఈ ప్రపంచానికి ఒక ఆదర్శవంతమైన, అసమానతలు లేని సమాజాన్ని చూపించారని ఆయన తెలిపారు. పెట్టుబడిదారి సమాజం ప్రస్తుతం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని ఈ క్రమంలోనే ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు శక్తులు పురోగమిస్తున్నాయన్నారు. పలు దేశాలలో ప్రజాస్వామిక పద్ధతుల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం ఇందుకు నిదర్శనమన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారం మార్క్సిజమేనని ఆయన స్పష్టం చేశారు. మార్క్సిజానికి మించిన ప్రత్యామ్నాయం -మరొకటి లేదని రాజా తేల్చి చెప్పారు. ట్రంప్ ప్రపంచ నియంతగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారని రాజా తెలిపారు. అంతర్జాతీయ గుత్తాధిపత్యం కోసం ఆయన ప్రత్నిస్తున్నారని ఆయన తెలిపారు. లెనిన్ ఆశయ సాధనకు కృషి చేయడం ఆయన ఆశించిన సమసమాజ -నిర్మాణానికి పాటుపడటమే మనం ఆయనకు ఇచ్చే సరైన నివాళి అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ కార్యదర్శులు అమర్త్ కౌర్, రామకృష్ణ పాండా, గిరిష్ శర్మ, కె. ప్రకాష్బాబు, పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, పల్లవ్సస్గుప్తా, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## 9.వ వార్డు సమస్యల పరిష్కారానికి వార్డు సభ్యురాలు లావణ్య శివకృష్ణ ప్రత్యేక చొరవ




బోనకల్ , జనవరి 21 :: **(నేటి శుభోదయ):** బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని 9.వ వార్డులో నెలకొన్న పలు ప్రజా సమస్యల పరిష్కారానికి 9.వార్డు సభ్యురాలు లావణ్య శివకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. వార్డులో త్రాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల దుస్థితి, వీధి దీపాల సమస్యలపై ఆమె ప్రత్యక్షంగా పర్యటించి స్థానికుల నుంచి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ శుభ్రత పనులు, తాగునీటి సరఫరా మెరుగుదల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా లావణ్య శివకృష్ణ మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధే లక్ష్యంగా ప్రతి సమస్యపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామ సర్పంచ్ జ్యోతి, ఉప సర్పంచ్ కొండ, పంచాయతీ కార్యదర్శి పోల రాజేశ్వరి వార్డు సమస్యల పట్ల సహకరిస్తున్నారని పేర్కొన్నారు. లావణ్య శివకృష్ణ తీసుకుంటున్న చర్యలపై వార్డు ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.





## ఈ డ్యామ్ అందాలను మీరు ఎప్పుడైనా చూసారా

# ఎక్కడ ఉందో తెలుసా...?



అనంతపురం, నేటి శుభోదయ ::: **(నేటి శుభోదయ):** అనంతపురం జిల్లా కరువుకు కేరాఫ్ అడ్రస్ గా చెప్పుకుంటాం. అయితే అక్కడక్కడ ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన జలపాతాలు అందరినీ ఆకట్టుకుంటూ అహ్లాదకర వాతావరణాన్ని పంచుతున్నాయి. తాడిపత్రి దగ్గర పుట్లూరు మండలం సంజీవపురం సమీపంలో ఉన్న సుబ్బరాయ సాగర్ డ్యాం ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటుంది. నీరు జాలు వారుతున్న దృశ్యాలను స్వయంగా ఆస్వాదించేందుకు తాడిపత్రి, అనంతపురం ప్రాంతాలు నుంచి కుటుంబ సమేతంగా వస్తుంటారు. మీరు ఎప్పుడైనా చూశారా..!

# పొలాల్లో ఎలుకల నిర్మూలన తప్పనిసరి



నేటి శుభోదయ - వెలుగోడు నంద్యాల ప్రతినిధి:: వెలుగోడు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి.స్వాతి, వ్యవసాయ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం బుధవారం నుంచి చేపట్టారు.వారు మాట్లాడుతూ రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రాఫ్టర్ 2025- 26 పథకం కింద మండలానికి 18.8 కేజీల బ్రోమోడియోలిన్? మందు ఎలుకల నివారణ కోసం ప్రతి రైతు సేవ కేంద్రంలో రైతులకు పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులంతా అన్ని ప్రాంతాల్లో ఒకేసారి సామూహికంగా ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టాలని వారు సూచించారు. రైతులకు బ్రోమోడియోలిన్? మందును 100 శాతం రాయితీతో వ్యవసాయ, వ్యవసాయేతర ఖాళీ భూములు వద్ద ఎలుకల నివారణ కోసం వినియోగించాలన్నారు. ఎలుకల వల్ల వరి పిలకల దశలో 40 నుంచి 60 శాతం మేర నష్టం కలుగుతుందని, పూత దశలో అయితే 5 నుంచి పది శాతం మేర నష్టం కలగజేస్తాయన్నారు. ఎలుకలు చాలా తెలివైన జీవి అని ఇవి విత్తనాలను, నారు మొక్కలను, ఆకులు, కాండాలను, పూతను నాశనం చేస్తాయని వీటి నివారణకు సంబంధించి పొగపెట్టె విధానం, ఎలుకల సహజ శత్రువులను పెంపొందించే విధానం ఎర పద్ధతి లేదా రసాయన మందులు వినియోగం ద్వారా వీటిని నివారించవచ్చు,96 శాతం నూకలు, 2 శాతం నూనె, 2 శాతం బ్రోమోడియోలిన్? మందును కలిపి విషపు ఎరను తయారు చేసి పెట్టుకోవాలన్నారు.మొదటిరోజు పొలాలు, పొలం గట్లు, పోరంబోకులు, కాలువ గట్లు, రోడ్లు, బంజరు భూములు మొదలైన వాటిలోని అన్ని బొరియలను మూసివెయ్యాలి, రెండవ రోజు తిరిగి తెరిచిన బొరియలను లెక్కించి, బొరియలకు బ్రోమాడియోలోన్ (0.005%) ఎర ప్యాకెట్ 10 గ్రా, బొరియలో పెట్టాలి,10వ రోజు అక్కడ తెరిచి ఉన్న బోరియాలను గమనించి,మరల విషపూ ఎర్రను బొరియలో ఉంచాలి.15 రోజుల అనంతరం తిరిగి తెరిచిన బొరియలను గమనించి, బొరియల సంఖ్య మరియు నష్ట సూచిక పద్ధతుల ద్వారా ఎలుకలను నివారించుకోవాలని రైతులను ఏఓ కోరారు. అనంతరం బ్రోమోడియోలిన్? విషపు ఎర్రను ఎలా తయారు చేసుకోవాలి ఎలా ఉపయోగించాలని వెలుగోడు లోని రైతు సేవా కేంద్రం లో రైతులకు ప్రదర్శన ద్వారా తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రం సిబ్బంది సంబంధిత గ్రామాల్లో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అశోక్, నాగమణి, పలువురు రైతులు పాల్గొన్నారు. ఈ-పంట నమోదు త్వరగా పూర్తి చేయాలి. రబి 2025 బండి ఆత్మకూరు మండలంలో 14316 ఎకరాలు పంటలు సాగు చేశారని, రైతుల సాగు చేసిన ప్రతి సర్వే నెంబరు ల్యాండ్ పార్సల్ ఈపంట నమోదు త్వరగా పూర్తిచేయాలని రైతు సేవా కేంద్ర సిబ్బందిని ఏఓ హెచ్చరించారు. రోజువారి టార్గెట్ 100 ల్యాండ్ పార్సిల్ ప్రతి సిబ్బంది పంట నమోదు పూర్తి చేయాలని వారు ఆదేశించారు.

# విత్తన బిల్లు రైతుల పాలిట మరణ శాసనం

### పెరుగుతున్న వ్యవసాయ దిగుమతులతో సంక్షోభంలోకి సాగు రంగం

### ఏఐకెఎస్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు రాజు క్షీర్ సాగర్, రావుల వెంకయ్య




ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన విత్తన బిల్లు 2025 రైతుల పాలిట మరణ శాసనమని అఖిల భారత కిసాన్ సభజాతీయ అధ్యక్ష, కార్యదర్శులు రాజు క్షీర్సాగర్, రావుల వెంకయ్య లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం రైతాంగ విధానాలను అవలంభిస్తుందని ఈ క్రమంలో వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్ శక్తులు ఆక్రమిస్తున్నాయని వారు తెలిపారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రావుల వెంకయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా ఉండే విత్తన బిల్లును, విద్యుత్ బిల్లును తీసుకు వచ్చిందని వీటిని ఏఐకెఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అదే సమయంలో ఇండో యుఎస్ వాణిజ్య ఒప్పందాలను సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. భారతదేశం వ్యవసాయ దిగుమతులను పెంచడంతో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రావుల వెంకయ్య తెలిపారు. గతంలో విదేశీ వ్యవసాయ దిగుమతులు కేవలం రూ.70వేల కోట్లు ఉంటే ఇప్పుడు రూ. 3లక్షల కోట్లకు పెరిగాయని వెంకయ్య తెలిపారు. విదేశీ దిగుమతుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రావడం లేదని -ఆయన తెలిపారు. కనీస మద్దతు ధర కోసం పోరాడుతున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని స్వామినాథన్ చెప్పినట్లుగా సి2ప్లస్ 50 శాతాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అయినా ఈ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. జాతీయ అధ్యక్షులు రాజు క్షీర్సాగర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక, రైతాంగ -వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని దీనిని నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఆయన తెలిపారు. -జనవరి మూడు, నాలుగు తేదీలలో నాగపూర్లో జరిగిన జాతీయ సమితి సమావేశాల్లో రైతాంగ సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ పరిరక్షణకు బహుముఖ ఆందోళనలు చేయాలని నిర్ణయించినట్లు క్షీర్సాగర్ తెలిపారు. మోన్స్ శాంటో, బోల్ గార్డ్ తదితర విత్తన సంస్థలు -రైతులను మోసం చేస్తున్నాయని అయినా మోడీ ప్రభుత్వం విత్తన సంస్థలకు మద్దతుగా నిలుస్తుందన్నారు. సిసిఐ, నాఫెడ్ లాంటి సంస్థలను -రంగంలోకి దింపి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలన్నారు. రైతు రుణ విముక్తి చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేస్తున్నామని -తెలిపారు. ఆరావళి పర్వతాలను కార్పొరేట్ శక్తులకు అప్పగించడాన్ని నిరసిస్తున్నామన్నారు. ఫిబ్రవరి, మార్చి మాసాల్లో జరిగే రైతాంగ ఉద్యమాలను చేపట్టనున్నామని ఆయన తెలిపారు. నాలుగు లేబర్కోడ్స్కు వ్యతిరేకంగా జరిగే బంద్కు ఏఐకెఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందన్నారు. ఈ మీడియా సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సీనియర్ నాయకులు అడపా రామకోటయ్య, రైతు సంఘం బాధ్యులు మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ప్రభుత్వాలకు బాధ్యత ప్రాథమిక ఆడిటింగ్ సంస్థల సంస్థాగత చట్రం

### వృత్తిపరమైన సామర్థ్యం,ఆడిట్ పద్ధతులను బలోపేతం లక్ష్యంతో,సిఐఏఆర్డి-ఎన ఆర్ డిపిఆర్,ఐసిఎఎల్ సహకారం:ఆడిటర్ జనరల్ సంజయ్ మూర్తి.



రాజేంద్రనగర్,జనవరి21(నేటి శుభోదయ):స్థానిక ప్రభుత్వాలకు బాధ్యత వహించే ప్రాథమిక ఆడిటింగ్ సంస్థల (పిఏ/లు) సంస్థాగత చట్రం,వృత్తిపరమైన సామర్థ్యం,ఆడిట్ పద్ధతులను బలోపేతం చేసే లక్ష్యంతో,సిఐఏఆర్డి-ఎన?ఆర్ డిపిఆర్,ఐసిఎఎల్ సహకారంతో నిర్వహించిన స్థానిక నిధుల ఆడిట్ డైరెక్టరేట్లు రాష్ట్ర ఆడిట్ విభాగాల కోసం మూడు రోజుల జాతీయ వర్క్షాప్ జనవరి19 నుండి 21 వరకు హైదరాబాద్ లోని ఎన?ఆర్ డిపిఆర్ లో జరిగింది.ముగింపు సమావేశానికి భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ సంజయ్ మూర్తి,ఎన?ఆర్ డిపిఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్ర కుమార్,డిప్యూటీ సి,ఏజీ మనీష్ కుమార్,పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సుశీల్ కుమార్ లోహాని



హాజరయ్యారు.ఐసిఏఎల్ డైరెక్టర్ జనరల్ హెచ్,కె.ధర్మదర్శి కూడా పాల్గొన్నారు.23 రాష్ట్రాలకు చెందిన డిఎల?ఫ్ ఏలు,రాష్ట్ర ఆడిట్ విభాగాలు,ఇఎల?ఫ?లకు ప్రాతినిధ్యం వహిస్తున్న నలభై ఒక్క మంది అధికారులు,వివిధ రాష్ట్రాల పిఏజిలు,ఏజిలు ఈ వర్క్షాప్లో పాల్గొన్నారు.కార్యక్రమ వివరాలను సభికులకు వివరిస్తూ,వర్క్షాప్ డైరెక్టర్ డాక్టర్ యు.హేమంత కుమార్,స్థానిక నిధుల ఆడిట్లో సవాళు ,,పిఏఐ పరిపక్వత అంచనా,సిఏజి యొక్క సాంకేతిక మార్గదర్శకత్వం, మద్దతు (టిజిఎస్) ఫ్రేమ్ వర్క్,ఆడిట్ ప్రణాళిక,నివేదన,స్థానిక సంస్థలతో అనుసంధానంపై అనుభవాల పంచుకోవడం వంటి అంశాలను వర్క్షాప్ చర్చలు కవర్ చేశాయని హైలైట్ చేశారు.వివిధ రాష్ట్రాల స్థానిక నిధుల ఆడిట్ డైరెక్టర్లు పిఏఐ పరిపక్వత,వర్చువల్ ఆడిట్ సిస్టమ్,గ్రామ పంచాయతీల రిమోట్ ఆడిట్,తనిఖీ నివేదికలు, ఆడిట్ ప్రణాళికల ప్రామాణీకరణ, ఐటీ,ఏఐ, సిఏ ఏటిల ద్వారా టిజిఎస్ ను బలోపేతం చేయడం అనే ఐదు నేపథ్య సమూహ చర్చలలో పాల్గొన్నారు.స్థానిక పరిపాలనలో ఆడిట్ కవరేజ్,నాణ్యత, పారదర్శకతను పెంపొందించడానికి సరళీకృత ,ప్రామాణిక ఆడిట్ ఫ్రేమ్ వర్క్ల అవసరం,సాంకేతికత ఆధారిత, రిమోట్ ఆడిట్ వ్యవస్థల స్వీకరణ,ఫాలో-అప్,అమలు యంత్రాంగాలను బలోపేతం చేయడం, డిఎల?ఫ్ ఏల సామర్థ్య నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలను సమూహ ప్రజెంటేషన్లు నొక్కి చెప్పాయి.భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్, రాష్ట్రాల స్థానిక నిధుల ఆడిట్ వ్యవస్థను బలోపేతం చేయడానికి పాల్గొన్న వారితో సంభాషించారు. పాల్గొన్న వారి ప్రజెంటేషన్లను ఆయన అభినందించారు.వివిధ రాష్ట్రాలు హైలైట్ చేసిన సవాళ్లు,ఉత్తమ పద్ధతులను పరిగణనలోకి తీసుకుని,తగిన ఫాలో-అప్,వ్యవస్థ మెరుగుదల కోసం రాబోయే అన్ని రాష్ట్రాల కార్యదర్శుల వర్క్షాప్ లో సమర్పిస్తామని పేర్కొన్నారు. ఎన?ఆర్ డిపిఆర్ డైరెక్టర్ జనరల్ ముగింపు ప్రసంగం,ప్రముఖులను సన్మానంతో వర్క్షాప్ ముగిసింది.

## తాజ్ పూర్ కు 50 నూతన విద్యుత్ దీపాలు


### కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ సమస్య ల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు పోతున్న సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 21 (నేటి శుభోదయ): భువనగిరి మండలం లోని తాజ్పూర్ గ్రామంలో చాలా రోజులు గా సర్పంచ్ ల పాలన లేకపోవడం తో గ్రామంలో పాడై పోయిన స్ట్రీట్ లైట్ లు పట్టించుకున్న వాళ్ళు లేని పరిస్థితి...నూతన పాలకవర్గం ఏర్పడిన వెంటనే తాజ్ పూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ బుధవారం రోజున 50అత్యధిక వెలుగునిచ్చే 50వాట్స్ స్ట్రీట్ లైట్ లను తెప్పించి,గ్రామంలో పాడై పోయిన లైట్ లను తొలగించి కొత్త లైట్ లను బిగించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో బిఆరస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిహెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలి

### మాత శిశు ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని /పెద్దపల్లి, జనవరి-21, నేటిశుభోదయ: మాత శిశు ఆరోగ్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని హెల్ప్ డెస్క్, స్కానింగ్ రూమ్, చిన్న పిల్లల వార్డు, ఆప్తామాలజిస్ట్ ఓపి వార్డ్, ఫార్మసి, ఆర్థో, జనరల్ వార్డులను, ప్రసూతి ఓపి, పాలాటివ్ కేర్ వార్డ్, డయాగ్నోస్టిక్ హబ్, బ్లడ్ బ్యాంక్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ....ఫార్మసీ స్టోర్ లో అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ల్యాబ్ లో రక్త పరీక్షల నిర్వహణకు ఏమైనా పరికరాలు అవసరం ఉంటే వివరాలు అందించాలని అన్నారు. ఎం.సి. హెచ్ నందు గర్భిణీ మహిళలకు , పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏవైనా పరికరాలు అవసరమైతే ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి పనులను కలెక్టర్ పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పి.ఓ.డాక్టర్ వాణిశ్రీ, ఆరంఓ డాక్టర్ విజయ్, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంపన్న వర్గాల పైనే మోడీ ప్రేమ

## మతోన్మాద వ్యతిరేక శక్తులను కూడగడతాం
## మోడీ పాలనలో సంక్లిష్ట స్థితికి దేశం
## ట్రంప్స్ సామ్రాజ్యవాద ధోరణి
## కేరళను కాపాడుకుంటాం
## - బలాన్ని పెంచుకుంటాం
## మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా




ఖమ్మం, నేటి శుభోదయ ::: మోడీకి ఈ దేశంలో రైతులు, కార్మికుల గురించి పట్టదని ఆయన ప్రేమంతా సంపన్న వర్గాలపైనేనని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. ట్రంప్ సామ్రాజ్యవాద ధోరణితో వ్యవహరిస్తున్నా కనీసం ఖండించలేని స్థితిలో భారత ప్రధాని మోడీ ఉన్నారని ఆయన తెలిపారు. సిపిఐ జాతీయ కౌన్సిల్ సమావేశాలు ముగిసిన తర్వాత ఖమ్మంలో జరిగిన మీడియా సమావేశంలో రాజా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయని పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ప్రదర్శనను, బహిరంగ సభను విజయవంతం చేశారన్నారు. ఈ ఉత్సవాలకు వేదికగా నిలిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీకి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఐ శాఖలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ట్రంప్ సామ్రాజ్యవాద ధోరణితో వ్యవహరిస్తూ అత్యంత ప్రమాదకారిగా మారుతున్నారని ఈ సమయంలో వెనుజులాకు తాము మద్దతుగా నిలుస్తున్నామన్నారు. వెనుజులాపై దాడి కేవలం ఆయిల్ సంపద కోసమేనని ఆయన స్పష్టం చేశారు. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయవద్దని భారత్పై ఒత్తిడి తీసుకు వస్తున్నా మోడీ స్పందించడం లేదని నోరు మెదిపే సాహసం కూడా చేయలేకపోతున్నారని రాజా ఆరోపించారు. పాలస్తీనా, వెనుజులాలకు అంతర్జాతీయ మద్దతు పెరుగుతుందన్నారు. భారతదేశాన్ని నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మోడీ చెబుతున్నారని కానీ దేశంలో నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని ఆశ్రిత పెట్టుబడిదారి విధానంతో దేశం విచ్ఛిన్నం దిశగా ప్రయత్నిస్తుందని రాజా తెలిపారు. అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ శక్తులు శ్రామిక జనులను దోపిడీ చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ రంగం నిర్వీర్యం అవుతుందని ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ప్రైవేట్ పరం చేస్తున్నారని ఇటువంటి సమయంలో ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎయిర్పోర్టులు, ఓడరేవులు, అగ్రికల్చర్, ఎలసి, అణు విద్యుత్ కేంద్రాలను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని రాజా తెలిపారు. ఎన?ర?జిఎస్ పథకాన్ని పోరాడి సాధించుకుంటే దానిని రద్దు చేసేందుకు బిజెపి కుట్ర చేస్తుందని ఇందుకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతునిస్తూ సమ్మె జయప్రదానికి కృషి చేస్తుందన్నారు. సంఘ్ పరివార్ శక్తులు కులాన్ని, మతాన్ని అడ్డుపెట్టుకుంటున్నాయని వీటికి వ్యతిరేకంగా పోరాడతామన్నారు. సనాతన ధర్మం, మహిళల పట్ల వివక్ష కొనసాగుతుందని ఆయన తెలిపారు. మతతత్వ శక్తుల కారణంగా దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని ఆయన తెలిపారు. గవర్నర్ల వ్యవస్థను సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు స్థానిక ప్రభుత్వాలను ఇబ్బందులు పెడుతుందని ఆయన తెలిపారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను గవర్నర్ శాసించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య రంగంలోనూ మతాన్ని చొప్పిస్తున్నారని విద్యా వ్యవస్థను వ్యాపారమయంగా మార్చారని రాజా తెలిపారు. పార్లమెంటును నిర్వీర్యం చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టివేస్తున్నారని బిజెపి పాలన ఆర?స?స్ కనుసన్నల్లో సాగుతుందని ఆయన తెలిపారు. దేశంలో లౌకికవాద ప్రజాతంత్ర శక్తులను కలుపుకుని సమైక్య పోరాటం చేస్తామన్నారు. కేరళను కాపాడుకోవడంతో పాటు త్వరలో ఎన్నికలు జరగనున్న మిగిలిన నాలుగు రాష్ట్రాల్లో కలిసి వచ్చే శక్తులతో కలిసి బలాన్ని పెంచుకుంటామన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమం అంటే త్యాగాలు, పోరాటాలేనని ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలకు, పోరాటాలకు సమాయత్తం అవుతామని రాజా తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శులు రామకృష్ణ పాండా, పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఎస్కె సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ బిడ్డకు అక్షరప్రవీణ జాతీయ పురస్కారం!..
### మన్యం కవి నూనె రమేష్ కు మండలప్రజల అభినందనలు!..



వి.ఆర్.పురం, జనవరి 21 (నేటి శుభోదయ ప్రతినిధి) తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీబుక్ ఆఫ్ రికార్డ్స్,గోదావరి సోషల్ అండ్ కల్చరల? సోసియేషన్, అంతర్జాతీయ సాహిత్య సేవాసంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో మన్యంకవి నూనే రమేష్ ను అక్షర ప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారంతో సత్కరించారు.పోలవరం జిల్లా! ఏజెన్సీలోపుట్టి తెలుగుభాష తెలుగు సంస్కృతి తెలుగు వైభవం,తెలుగు సాహిత్యం, తెలుగుకళలు పరిరక్షణ సామాజిక సేవతో కూడిన కవితలు పాటలువ్యాసాలురాస్తూ!నిరంతరాయంగా సాహిత్య, సాంస్కృతిక,సామాజిక సేవాకార్యక్రమాలతో సాహితీ ప్రభంజనం సృష్టిస్తున్న మన్యం కవి నూనే రమేష్,ను ఈపురస్కారం వరించింది.అంతర్జాతీయ సాహిత్య సేవాసంస్థ శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రాచీనకవుల వారసులచే నిర్వహించిన సాహితీ,సాంస్కృతిక పట్టాభిషేక మహోత్సవం కార్యక్రమంలో పురస్కారం ప్రదానం చేసారు.నూనే రమేష్ చేస్తున్న సేవలను గుర్తింపులభించడంపట్ల నూనే రమేష్,స్వగ్రామంలో గ్రామస్తులు, మండల ప్రజలు,ప్రముఖులు,విద్యావేత్తలు, కళాకారులు, ఆనందం వ్యక్తం చేశారు.నూనే రమేష్ ను అభినందించారు.శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్,శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరి భూషణం,శ్రీ శ్రీ కళా వేదక జాతీయ కన్వీనర్ టి పార్థసారథి,ప్రాచిన కవుల వారసులు విజయవాడలో జరిగిన జాతీయ సాహిత్య సభలో అవార్డు ప్రదానంచేశారు.నూనే రమేష్ తల్లితండ్రులు నూనే అజరయ్య శాంతి దంపతులు ఆనందోత్సవాల్లో ఉన్నారు.



## టేక్మాల్ లో మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్



టేక్మాల్ జనవరి 21 నేటి శుభోదయం: టేక్మాల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా సోషల్ టీచర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టేక్మాల్ మండల విద్యాధికారి శ్రీమతి. సుజాత, స్థానిక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ. రాజేంద్ర ప్రసాద్ గారు హాజరై ప్రశ్న పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం. ఈ. ఓ సుజాత గారు మాట్లాడుతూ విద్యార్థులు నేటి ప్రపంచంలో పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని అందుకోసం ఇలాంటి పరీక్షలు ఉపయోగపడతాయని తెలిపారు.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇదే స్ఫూర్తితో రాబోయే పరీక్షలు విజయం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించిన పరీక్షలో తెలుగు మీడియం నుండి మొదటి స్థానంలో వి. ఐశ్వర్య జెడ్. పి. హెచ్. ఎస్. టేక్మాల్,రెండవ స్థానంలో పి. ప్రవళిక జెడ్. పి. హెచ్. ఎస్. టేక్మాల్, మూడవ స్థానంలో వైష్ణవి జెడ్. పి. హెచ్. ఎస్ ధనురా. అలాగే ఇంగ్లీష్ మీడియం నుండి మొదటి స్థానంలో త్రినాథ్ జెడ్. పి. హెచ్. ఎస్ టేక్మాల్, రెండవ స్థానంలో నైత్రిక జి ఎం ఎస్ టేక్మాల్, మూడవ స్థానంలో రేణుక జెడ్. పి. హెచ్. ఎస్ టేక్మాల్,నిలిచారు. వీరందరికి అతిథుల ద్వారా బహుమతులు, సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండలం సోషల్ ఫోరమ్ కన్వినర్ బి. అశోక్, ఉపాధ్యాయులు శాంసన్ రెడ్డి, సి. హెచ్. అశోక్, శ్రీకాంత్ రెడ్డి, బీరప్ప, రజాక్ మియా, పి. రవి, మల్లారెడ్డి, మరియు వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ఆహ్వానం పలికిన చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర



నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం మండలం తంటి కొండ గ్రామంలో వెంకటగిరి శిఖరమున వెలసి వేంచేసియున్న కలియుగ దైవం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 66వ బ్రహ్మోత్సవాల కు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను జగ్గంపేట మండలం ఇర్రిపాక శివకేశ్వర ఆలయం వద్ద ఆహ్వానం పలికిన దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర, జగ్గంపేట రావులమ్మ నగర్ లో టిడిపి కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ఆహ్వాన పత్రం నుంచి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన చైర్మన్ అచ్చన్న దొర. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి పదంలోనడిపిస్తున్నామని ఆలయ పునర్నిర్మాణం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం వారిని కోరడం జరిగిందని అన్నారు. జనవరి 23వ తేదీ శుక్రవారం నుండి జనవరి 27వ తేదీ మంగళవారం వరకు అంగరంగ వైభవంగా తంటికొండ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని గిరి ప్రదక్షణ, శ్రీ లక్ష్మీనరసింహ సహిత మహా సుదర్శన హోమం, చక్రస్నానం, మహా పూర్ణాహుతి, శ్రీ స్వామి వారి తెప్పోత్సవం, శ్రీ స్వామివారి గరుడ సేవ, గ్రామోత్సవం ఘనంగా నిర్వహించి బ్రహ్మోత్సవాల జరిగిన ప్రతిరోజు బదిరెడ్డి నరసయ్య దొర వెంకయ్యమ్మ దంపతులచే వారి కుమారుడు సీతారామయ్య వారి జ్ఞాపకార్థం మహా అన్నదానం నిర్వహించబడుతుందన్నారు. కావున భక్తులందరూ ఈ కార్యక్రమాలను కలున్నార వీక్షించి వెంకటేశ్వర స్వామి కృపా కటాక్షాలకు పాత్రులవుతారని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తంటికొండ దేవస్థానం బోర్డు సభ్యులు చింతల నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చల్ల ఉదయ బాబు నాయుడు, దేవస్థానం బోర్డు సభ్యులు సుంకర వీరమణి చంటి, దేవస్థానం గుమస్తా నారా రామారావు(చిన్న) ఆలయ అర్చకులు పణి, అన్నదానం సూపర్వైజర్ పసల వంశీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లాలో ఎగిరిన తురక కాశ జెండా...
### ఖమ్మం జిల్లా తురక కాశ కమిటీ ఏర్పాటు - జిల్లా అధ్యక్షుడిగా ఇమాం ఏకగ్రీవం




తిరుమలయపాలెం మండలం 21:**(నేటి శుభోదయ):** తిరుమలయపాలెం మండలం లోని జింకల గూడెం (సయ్యద్ నగర్) లో తురక కాశ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ బుధవారం తురక కాశ సంక్షేమ సంఘం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా తురక కాశ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షులుగా సయ్యద్ ఇమాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు అబ్దుల్ సలాం, ప్రధాన కార్యదర్శి షేక్ కమాల్, కోశాధికారి అక్బర్, కమిటి సభ్యులు షేక్ మస్తాన్, షేక్ ఖాసీం, షేక్ కరీం, సయ్యద్ మదార్, షేక్ జబ్బార్, సయ్యద్ అజీమ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు ఇమాం మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా తురక కాశల అభివృద్ధికై కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహీం, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు షేక్ మౌలాన, తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు
### రూ.12,500 కోట్ల పెట్టుబడికి రష్మి గ్రూప్ ఎంవోయూ
### 12 వేల మందికి ప్రత్యక్ష-పరోక్ష ఉద్యోగాలు



మంథని / హైదరాబాద్, జనవరి-21, నేటిశుభోదయ: డక్టైల్ ఐరన్ (డీఐ) పైపుల తయారీలో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన రష్మి గ్రూప్, తెలంగాణలో స్టీల్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూ ఈ ఎఫ్ )--2026 సదస్సులో భాగంగా దావోస్?లో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం రష్మి గ్రూప్?తో కలిసి రూ.12,500 కోట్ల పెట్టుబడికి అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో 12 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఈ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. తెలంగాణ విభిన్న పరిశ్రమలతో బలమైన పారిశ్రామిక వ్యవస్థగా ఎదుగుతోందని , ముఖ్యంగా తయారీ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన అన్ని సహాయాలు, బొగ్గు సరఫరా లింకేజీలు సహా అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రష్మి గ్రూప్ ప్రమోటర్ సజ్జన్ కుమార్ పట్వారి, డైరెక్టర్ సంజిబ్ కుమార్ పట్వారి తెలంగాణ రైజింగ్ బృందంతో భేటీ అయ్యారు. స్టీల్ ప్లాంట్ లేబర్--ఇంటెన్సివ్ తయారీ విధానంతో పనిచేస్తుందని, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని డైరెక్టర్ సంజిబ్ కుమార్ తెలిపారు.గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, సర్క్యులర్ ఎకానమీ వంటి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యంపై కూడా చర్చలు జరిగాయి. రష్మీ గ్రూపు ఆసియాలోని 40 దేశాలు, యూరప్, ఆఫ్రికా, ఉత్తర,దక్షిణ అమెరికా దేశాల్లో కంపెనీ కార్యకలాపాలు నిర్వహిస్తుంది.




## హుస్నాబాద్ ఎమ్మార్వో పై భూ అక్రమాల ఆరోపణలు...
### 50 లక్షల విలువైన భూమిని అన్యాక్రాంతం చేసేందుకు ప్రయత్నం
### బాధిత రైతు ఆవేదన.
### అక్రమాలకు పాల్పడి నన్ను ఇబ్బందులు పెడుతున్నారు.
### తన పేరు పై పట్టా పాస్?బుక్ కూడా ఉందని పేర్కొన్నారు.



నేటి శుభోదయ సిద్దిపేట రిపోర్టర్...: హుస్నాబాద్ ఎమ్మార్వో లక్ష్మారెడ్డి అవినీతి, అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడి తన భూమిని అన్యాక్రాంతం చేసేందుకు సహకరించాడని బాధితుడు ఏ.ధర్మారెడ్డి (రిటైర్డ్ టీచర్) తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్?కు ఆయన ఫిర్యాదు చేశారు. హుస్నాబాద్ శివారులో ఎల్లమ్మ గుడి సమీపంలో ఉన్న సర్వే నంబర్ 554/దీ1 లో సుమారు 50 సంవత్సరాల క్రితం తాను 20 గుంటల భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేసినట్లు ధర్మారెడ్డి తెలిపారు. ఆ భూమికి సంబంధించి తన పేరు పై పాస్?బుక్ కూడా ఉందని పేర్కొన్నారు. సుమారు 20 సంవత్సరాల క్రితం తన మనుమడు రావుల శ్రీధర్ రెడ్డి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటానని చెప్పడంతో, గ్రామ పంచాయతీ అనుమతుల నిమిత్తం ఒక గుంట భూమి మాత్రమే ఇవ్వడానికి అంగీకరించానని తెలిపారు. అయితే తనకు తెలియకుండా ఒక గుంటకు బదులుగా 5 గుంటల భూమిని దొంగ రిజిస్ట్రేషన్ ద్వారా నమోదు చేశారని ఆరోపించారు. ఈ విషయాన్ని ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లగా, మొదట స్లాట్ బుకింగ్ రద్దు చేయాలని చెప్పినప్పటికీ, తరువాత అక్రమ రిజిస్ట్రేషన్?ను రద్దు చేయకుండా నిర్లక్ష్యం వహించారని ధర్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, వ్యవసాయ భూమి కింద వాటర్ ప్లాంట్, నివాస భవనాన్ని రిజిస్ట్రేషన్ చేసి భారీ కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించారు. తన వద్ద పూర్తి చట్టబద్ధమైన పత్రాలు ఉన్నప్పటికీ, సుమారు రూ.50 లక్షల విలువైన భూమిని అన్యాక్రాంతం చేయడానికి ఎమ్మార్వో సహకరిస్తున్నారని, ప్రస్తుతం తన భూమిని విక్రయించుకునేందుకు కూడా అడ్డుపడుతున్నారని వాపోయారు. 9వ తారీకు రోజున ఫిర్యాదు చేయగా ఇంతవరకు పట్టించుకోని అధికారులు ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, ఎమ్మార్వో లక్ష్మారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసి తనకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్?ను బాధితుడు కోరారు. భూ కబ్జాలు, నకిలీ రిజిస్ట్రేషన్లకు పాల్పడే అధికారులపై కఠిన శిక్షలు విధించాలని ఆయన డిమాండ్ చేశారు.

## జల్లేపల్లి పిండిప్రోలు సుబ్లేడు లో సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం






తిరుమలాయపాలెం జనవరి 21 ( నేటి శుభోదయ): సీఎం కప్పు ఆటల పోటీలు తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు సుబ్లేడు జల్లేపల్లి గ్రామంలో బుధవారం నాడు పిండిప్రోలు సుబ్లేడు జల్లేపల్లి గ్రామాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సీఎం కప్ క్రీడా పోటీలను పిండిప్రోలు గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త ఉప సర్పంచ్ చామకూరి రాజు సుబ్లేడ్ గ్రామ సర్పంచ్ సంఘు బత్తుల స్వాతి సుమన్ రెడ్డి ఉపసర్పంచ్ భూక్య కానిల్ కుమార్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్ల కిరణ్ కుమార్ జల్లేపల్లి గ్రామ సర్పంచ్ అన్నపర్తి రవి రిబ్బన్ కట్ చేసి ఆటల పోటీలను ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ లు మాట్లాడుతూ సీఎం కప్పు ఆటల పోటీలు గ్రామీణ యువత ప్రతిభను రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చే లక్ష్యంతో సీఎం కప్ ఆటల పోటీలు ఈనెల 17 నుంచి అధికారికంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని తెలిపారు. ఇవి కేవలం క్రీడలు మాత్రమే కాదు ఇది యువతకు, మహిళలకు, చిన్నారులకు శిక్షణ ప్రతిభ చూపే వేదిక అని కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దారా రాజేష్, బాబు, సీతారాం రెడ్డి, పి గోపాల్ రావు, ఫిజికల్ డైరెక్టర్ ఎస్ సుజాత, పి ఈ టి షేక్ షబల మాట్లాడుతూ ఈ యొక్క క్రీడాలను మూడు రకాలుగా విభజించారని సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ లుగా విభజించారని వీటిలో గెలిచిన వారికి పథకాలతో పాటు నగదుకూడ ఇస్తారని, గెలుపొందిన వారు మండల స్థాయికి నియోజకవర్గస్థాయికి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయికి రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని ఆయన తెలియజేశారు. మన గ్రామస్థాయి పిల్లలు రాష్ట్రస్థాయిలో గెలుపొంది పథకాలు తేవాలని ఆయన ఆకాంక్షించారు. యొక్క ఆటల పోటీలు జనవరి 17 నుండి 22 వరకు గ్రామస్థాయిలో 28 నుండి 31 వరకు మండల స్థాయిలో ఫిబ్రవరి3 నుండి 7 వరకు నియోజకవర్గస్థాయిలో 10 నుండి 14 వరకు జిల్లా స్థాయిలో 19 నుండి 26 వరకు రాష్ట్రస్థాయిలో ఈ యొక్క ఆటల పోటీలు నిర్వహించబడతాయని హెడ్ మాస్టర్ తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి టి రాము రమేష్, రాజ్ కుమార్, గ్రామ ఉపసర్పంచ్ లు చామకూరి రాజు రేఖ భద్రకాళి, అంగన్వాడి టీచర్ ఎస్ పద్మ గ్రామ కాంగ్రెస్ నాయకులు వార్డ్ మెంబర్లు దోమల్ల శ్యామల పగిడిపల్లి ఉపేంద్ర తేజావత్ ఉపేందర్, తురక వేణు పప్పుల ఉపేందర్ చామకూరి రేణుక పదముత్తు సుమలత దొడ్డ గురవయ్య టిఆర?స్ యూత్ నాయకులు చామకూరి శరత్ చామకూరి సునీల్ కాంగ్రెస్ నాయకులు మెట్టు అనిల్ కుమార్ సిపిఎం నాయకులు చల్లా వెంకటేశ్వర్లు రామనబోయిన రవి పిట్టల పాపారావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి తిరుమణి రాఘవేందర్ గౌడ్ 50 కిలోల బియ్యం పంపిణీ
### మానవసేవే మాధవసేవ అంటూ కుమార్ కుటుంబానికి భరోసా కల్పించిన బిజెపి నాయకులు

నేటిశుభోదయ తలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీ 10వ వార్డు ఇశ్రాయిపల్లికి చెందిన రాశులపల్లి కుమార్ (31) అనే వ్యక్తి సూర్యలత స్పిన్నింగ్ మిల్ నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం లో పనిచేస్తూ జీవనం కొనసాగించే వారు అనివార కారణాలవల్ల తేదీ-16/01/2026 రోజున కుమార్ మరణించడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న స్థానిక బిజెపి నాయకులు కుమార్ భార్య రాసులపల్లి రేణుక, ఇద్దరు పిల్లలు కూతురు అక్షిత,కుమారుడు సిద్ధు కి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి 50 కేజీ ల బియ్యం ఇచ్చి ఆర్థికంగా ఆదుకుంటామని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీశైలం గౌడ్,సాదక్ అలీ,ఇంజమూరు నరసింహ,గడ్డం విజయ్ యాదవ్,శేఖర్,ప్రజాపతి, చింతకాయల శ్రీను,ఆయిల్ ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శివభక్త మార్కండేయ జయంతి

శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం.



గజ్వేల్ నియోజకవర్గం 21 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ పట్టణంలోని శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలో ప్రాంగణంలో వేలిసిన శ్రీ శివభక్త మార్కండేయ స్వామి పంచలోహ విగ్రహాన్ని గజ్వేల్ పట్టణ పురవీధుల గుండా గుర్రపు బండ్లతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శివ పార్వతుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి, అలాగే అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించారు, అనంతరం గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ నేతృత్వంలో మహా ప్రసాదం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు పట్టణ పద్మశాలి కుల బాంధవులు, పట్టణ ప్రజలు, పెద్ద సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు దేవదాస్ మాట్లాడుతూ కలియుగ దైవం శివ మార్కండేయ కళ్యాణంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని, అనంత కోటి ఈ విశ్వంపై ఆయన అనుగ్రహం ఉండాలని ఆ దేవుణ్ణి కోరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గడ్డమీడి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు గాడిపలి విజయ్ కుమార్, కోశాధికారి అడేపు బాల్ చంద్రం, కార్యవర్గ సభ్యులు తుమ్మ శ్రీనివాస్, సూరం లింగం, స్వర్గం చంద్రం, తలకొక్కుల ప్రేమ్ కుమార్, నల్ల శివ కుమార్, బండి వెంకట నర్సయ్య, షేర్ల నర్సింలు, రాచకొండ శ్రీనివాస్, చేప్యాల మల్లేశం, మార్కండేయ భక్తులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఎస్ పి ని కలిసిన సిరి వేలు గంగాధర్




పులిచెర్ల, జనవరి 21,(నేటి శుభోదయ) :మదనపల్లిలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార? స్పి ధీరజ్కె ను బుధవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర హస్తకళ ల కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ తో కలిసి. పుంగనూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సిరి వేలు గంగాధర్ అలియాస్ చిన్నా రాయల్. మర్యాదపూర్వకంగా కలిశారు పుంగనూరు శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రహరీ గోడ నిర్మాణం. మినీ స్టేడియం తదితర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్. బెజవాడ దినేష్, తంబళ్లపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ సాయినాథ్, మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం,తదితరు ఉన్నారు.



# మనవరరామచంద్రాపురంలో!..

**మీసమస్యలు పరిస్కారం కోసం!..**
**మీ ముందుకు!.. మనశాసనసభ్యురాలు!..**
**తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..**




వి.ఆర్.పురం,జనవరి21(నేటి శుభోదయ ప్రతినిధి)ప్రజా ధర్బార్,మన రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి,అధ్యక్షతన పోలవరం జిల్లా, వరరామచంద్రాపురం మండలంమండల ప్రజాపరిషత్ కార్యాలయంనందు 23.01.2026 శుక్రవారంఉదయం 10 గంటలకు,హాజరవుతున్నారు. శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి,అధ్యక్షతన ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుంది.అధికారులు, అందరూ తప్పకుండా హాజరు కావాలని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,సూచించారు.మన మండలపరిధిలోని ప్రజలు తమ తమ సమస్యలను నేరుగా ప్రజా ధర్బార్ లో విన్నవించుకోవాలని కోరారు.మీకోసం మీ సమస్యల పరిస్కారం కోసం మీ ముందుకు మన శాసన సభ్యురాలు వస్తున్నారని వివరించారు.అన్నీ డిపార్ట్మెంట్స్ అధికారులు సంబంధిత రికార్డులు సమాచారంతో తప్పనిసరిగా హాజరుకావలసిందిగా!ఆదేశించడం అయినదని వివరించారు.

# మున్సిపల్ కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన విక్రమ్ సింహా రెడ్డి



నేటి శుభోదయ వికారాబాద్ 21 జనవరి : వికారాబాద్ మున్సిపల్ కొత్త కమిషనర్?గా విక్రమ్ సింహ రెడ్డి బాధ్యతలు చేపట్టడం పట్టణ పాలనలో కొత్త దశకు నాంది పలికినట్లుగా భావించవచ్చు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయన పట్టణంలోని ప్రాథమిక సమస్యలపై దృష్టి సారించనున్నట్లు సంకేతాలు ఇచ్చారు. ముఖ్యంగా డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీటి సరఫరా, పారిశుధ్యం వంటి ప్రజల రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేసే అంశాలపై సమగ్ర సమీక్ష చేపట్టే అవకాశముంది. గత కొంతకాలంగా వికారాబాద్?లో ఎదురవుతున్న మౌలిక సదుపాయాల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపాలనే లక్ష్యంతో పని చేయనున్నారని స్థానికులు ఆశిస్తున్నారు. అలాగే మున్సిపల్ శాఖలో పారదర్శకత, క్రమశిక్షణ పెంపొందించడంపై ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపనున్నట్లు సమాచారం. అధికారుల పనితీరులో వేగం పెంచడం, ప్రజల ఫిర్యాదులకు త్వరితగతిన స్పందించే విధానం తీసుకురావడం వంటి చర్యలు పట్టణ అభివృద్ధికి తోడ్పడతాయని భావిస్తున్నారు. మున్సిపల్ సిబ్బందితో సమన్వయం కలిగి పనిచేస్తూ, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలతో నేరుగా సంభాషించే విధానాన్ని అనుసరిస్తే అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలం చేకూరనుంది. మొత్తంగా విక్రమ్ సింహ రెడ్డి కమిషనర్?గా బాధ్యతలు చేపట్టడం వికారాబాద్ పట్టణానికి సక్రమ పాలన, అభివృద్ధి దిశగా ముందడుగు వేయించే అంశంగా మారుతుందని పట్టణవాసులు భావిస్తున్నారు. ఆయన పాలన శైలి, తీసుకునే నిర్ణయాలు రాబోయే రోజుల్లో పట్టణ ముఖచిత్రాన్ని మార్చేలా ఉంటాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# ఖమ్మంలో టిబిజెఏ కమిటీ సమావేశం



ఖమ్మం, నేటి శుభోదయ ::: టిడబ్ల్యూజేఎఫ్ అనుసంధానంతో తెలంగాణ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టిబిజెఏ) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం జిల్లా పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో టిబిజెఏ ఖమ్మంజిల్లానూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, పట్టణ అధ్యక్షులు ఎలుగోటి వెంకట్ లు కలిసి, జిల్లా కోశాధికారిగా కే. శ్రీధర్, పట్టణ ఉపాధ్యక్షులుగా ఎన్. రాకేష్, షేక్ సోందుమియా, సహాయ కార్యదర్శిగా సి.హెచ్. రాంబాబులను ఏకగ్రీవంగా నియమించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి ఆర్వపల్లి నగేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీడియో జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు అమర బోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సహాయ కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ నగర అధ్యక్షులు వెంకట్, షేక్ మీరా, అలీమ్, రామచందర్, షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖలు టీటీడీ సంస్థలో పెండింగ్లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి




పులిచెర్ల, జనవరి 21,(నేటి శుభోదయ) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి జిల్లాల ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుల సమావేశం విజయవాడ ప్రెస్ క్లబ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పలు జిల్లాల ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, వి. రాజ్ కుమార్, జయ శ్రీ, యల్లన్న, ఆరవ పార్వతయ్య, మణిందర్ లు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో మరియు టీటీడీ సంస్థలో పెండింగ్లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేసి, రూల్ ఆఫ్ రిజర్వేషన్ల విధానం ను పాటించి ఎస్సీ ,ఎస్టీల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారముకు ముందు ఏర్పాటు చేసిన'' స్పెషల్ డియస్పీ" విధానం బాగా పనిచేయడం వల్ల సత్ఫలితాలు వచ్చాయి.. కానీ ఇప్పుడు ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులలో పై విధానం లేక సాధారణ డి.ఎస్. పి లు పని వత్తిడితో. పరిమితి సమయంలో చార్జ్ షీట్ ఏయలేక, సుప్రీం కోర్టులు తీర్పులు ఉన్నా అట్రాసిటీ కేసుల్లో 41నోటిస్లు ఇస్తూ అట్రాసిటీ చట్టం యొక్క ఉద్దేశ్యంను పరోక్షంగా దెబ్బతీసేలా ఉంది. కావున మరల ఎస్సీ ఎస్టీ స్పెషల్ డిఎస్పి సెల్ ను ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రములో ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో సాంఘిక సంక్షేమ శాఖ మరియు రెవెన్యూ శాఖ సంయుక్తముగా పనిచేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు న్యాయం చేయాలి.కానీ అందుకు భిన్నముగా బాధితులకు కాంపొజిషన్ ఫండ్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అట్రాసిటీ కేసుల్లో బాధితులు చనిపోతే వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని భర్తీ చేయడంలో చాలా అలసత్వం చూపిస్తున్నారని వీరు ఆవేదన వ్యక్తపరిచారు. రాష్ట్రంలో చాలా జిల్లాలలో ఎస్సీ ఎస్టీ వాడలకు స్మశానాలు ఉన్న ఆ స్మశానాలకు దారి సమస్యలు చాలా ఉన్నాయి. స్మశానాలు లేని వాడలకు స్మశానం కల్పించి, దారి సమస్య ఉన్న వాళ్లకు ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూమి చట్టం ప్రకారం దారులను ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చేసేలా చర్యలు తీసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ లకు మార్చిలోగా నిధులు మంజూరు చేసి సూక్ష్మ ఎస్సి, ఎస్టీ పారిశ్రామికులకు సబ్సిడీ రుణాలు అందించాలని , రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ప్రజల భూ సమస్యల పట్ల ప్రజా సమస్యల పరిష్కారం కొరకు జీవో నెంబర్ 694/2001 ప్రకారం ప్రతి నెల చివరి వారంలో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ రాష్ట్రంలో అన్ని జిల్లా కలెక్టరేట్లో జరిపేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వీరు కోరారు. అదేవిధంగా డాక్టర్ సుధాకర్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించి వారి సుధాకర్ కుమారుడికి డిప్యూటీ తహసిల్దార్ క్యాడర్ ఉద్యోగం కల్పించడం హర్షించదగ్గ విషయమని అలాగే గత ప్రభుత్వం నుంచి నేటి వరకు దళిత ,గిరిజన కుటుంబాల్లో అగ్రవర్ణాల చేతుల్లో హత్యకు గురైన కుటుంబాలను కూడా గుర్తించి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి ఆర్థిక సాయం అందించాలని వీరు ప్రభుత్వాని కోరారు.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గౌరవ గౌరవ జవహర్ బాబు గారిని మర్యాదపూర్వకంగా రాష్ట్రస్థాయి జిల్లాల డివిఎంసి సభ్యులు శుభాకాంక్షలు తెలిపి పై తెలిపిన సమస్యల పట్ల వారికి వినతి పత్రం అందించి రాష్ట్ర ప్రభుత్వం స్పందించేలా తమరు చర్య తీసుకుని ఎస్సీ ఎస్టీ ప్రజలకు మరియు భాధితులకు న్యాయం చేయాలని కోరడంతో అందుకు ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ బాబు సానుకూలంగా స్పందించి త్వరలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారని మీరు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా డీవీఎంసీ సభ్యులు బ్రహ్మయ్య, రెడ్డి రమణమ్మ, ప్రశాంతి, తిరుపతి జిల్లా డివిఎంసి సభ్యులు పెంచులయ్య , చిత్తూరు జిల్లా డివిఎంసి సభ్యులు ఎస్. రవి ,అనకాపల్లి జిల్లా డివిఎంసి సభ్యులు అప్పారావు, రాజు, ప్రకాశం జిల్లా డివిఎంసి సభ్యులు మణిందర్, వెంకటేశ్వర్లు, సత్యసాయి జిల్లా డివిఎంసి సభ్యులు కృష్ణమూర్తి, గంగాధర్ అన్నమయ్య జిల్లా డివిఎంసి సభ్యులు బండ కింద మనోహర్, పల్నాడు జిల్లా డివిఎంసి సభ్యులు రవికాంత్, బాపట్ల జిల్లా డివిఎంసి సభ్యులు భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ లతో పాటు నగర సుందరి కరనే నా ధ్యేయం

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏం సాధించారని మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజల ముందుకు వచ్చి ప్రచారం చేస్తారు..**

**తనకు ఎమ్మెల్యే ఫండ్ కింద ఒక్క పైసా ఇవ్వడం చేతకాని ప్రభుత్వం ప్రజలకు ఏం ఒరగబెడుతుంది..**

**పలు అభివృద్ధి భూమి పూజ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 21 నేటి శుభోదయ: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిపోయినప్పటికీ ముఖ్యంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఏం సాధించి పెట్టారని రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఏం మొహం పెట్టుకొని ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడుగుతారని ఇందూరు అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఇందుకు ఉదాహరణనే తాను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా గెలిచి రెండు ఏళ్ళు గడుస్తున్నప్పటికీ,తనకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే ఫండ్ కింద ఒక్క పైసా కూడా మంజూరు చేయని చేతకాని ప్రభుత్వం అని దుయ్యబట్టారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు మేయర్ పీఠం మాదే అని విజయం తమదే అని మాయమాటలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు.ఈ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మూడు నుంచి ఐదు సీట్లు కూడా రావని ఎమ్మెల్యే ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఇస్తానన్న 2,500 రూపాయలు ఎక్కడ అని,అలాగే 2000 పెన్షన్ దారులకు 4000,4000 పెన్షన్ దారులకు 6000 చేస్తామని గొప్పలు చెప్పిన రేవంత్ సర్కార్ ఇప్పుడు తమ దగ్గర ఖజానా లేదని చేతులు ఎత్తేయడం ఏంటని ప్రశ్నించారు.బిజెపి ఎక్కడ ఉందో అక్కడ అభివృద్ధి,విశ్వాసం ఉంటుందని ప్రజల్లో ఒక నమ్మకం ఏర్పడిందన్నారు.రాబోయే ఇందూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని అన్ని సర్వేల్లో చెబుతున్నాయని మరి ముఖ్యంగా కాంగ్రెస్ చేపట్టిన సర్వేలో కూడా అదే వెలువడిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి మేయర్ అయ్యాక ఇప్పుడు చేపడుతున్న డివిజన్ కు కోటి రూపాయల అభివృద్ధి కాకుండా రెట్టింపు స్థాయిలో నిధులు మంజూరు చేస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.ముఖ్యంగా ప్రజలు ఎదురుచూస్తున్న డ్రైనేజీ వ్యవస్థను కోటి రూపాయల ఫండ్ తోనే కాకుండా ఇతర నిధులతో శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసానిచ్చారు.గత రెండు మూడు రోజులుగా పలు డివిజన్లలో పర్యటిస్తున్న తనకు ప్రజలు విశేషంగా మద్దతు తెలుపుతున్నారని కొనియాడారు.కాంగ్రెస్ అంటే ముస్లింలు,ముస్లింలు అంటే కాంగ్రెస్ పార్టీ అని రేవంత్ రెడ్డి అనడం తనకు హిందువుల పై ఉన్న అగౌరవాన్ని ప్రదర్శిస్తుందని కావున రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు బిజెపికి అండగా నిలబడి బిజెపి పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం టి యు ఎఫ్ ఐ డి సి లో మంజూరు చేసిన డివిజన్ కి కోటి రూపాయల అభివృద్ధి పనులలో భాగంగానిజామాబాద్అర్బన్శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ బుధవారం 45వ,22వ,6వ,23వ,25వ,24వ, 7వ,26వ, 40వ, 41వ,42వ, 47వ,48వ డివిజన్ ప్రాంతాలలో భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాలలో పబ్లిక్ హెల్త్ ఏఈ శంకర్ పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 21 నేటి శుభోదయ: మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను పరిశీలించారు.త్వరలోనే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో నిజామాబాద్ నగర పాలక సంస్థకు సంబంధించిన ఓట్ల లెక్కింపు,ఎన్నికల సామాగ్రి పంపిణీ,బ్యాలెట్ బాక్సులను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ వంటి వాటి కోసం ఈ కళాశాలలో అనువుగా ఉన్న ఆయా విభాగాల గదులను క్షేత్రస్థాయి లో పరిశీలించారు. రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలన జరిపారు.నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,ఇతర అధికారులతో కౌంటింగ్,డిస్ట్రిబ్యూషన్ కు సంబంధించిన అంశాలపై చర్చించారు.ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సాఫీగా జరిగేలా,అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.



# ఇటిక్యాల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్

**గెలుపొందిన నగదు బహుమతులను**

**అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితునికి ఆర్థిక సహాయం.**



గజ్వేల్ నియోజకవర్గం 21 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ క్రీడా అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన అభ్యర్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో గ్రామ యువకులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని, పోటీలో గెలుపొందిన వారిని అభినందిస్తూ, మొదటి బహుమతికి షీల్డ్ కప్ తో పాటు 5000 రూపాయలు నగదు, రెండవ బహుమతికి షీల్డ్ కప్ తో పాటు 2500 అందజేస్తున్నామని తెలిపారు. ఈ క్రికెట్ పోటీలో గెలుపొందిన అభ్యర్థులు మాట్లాడుతూ తుమ్మ సంతోష్, స్వామి లు మాట్లాడుతూ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఎర్రోళ్ల ఆనంద్ కు ఒక నెలకు సరిపడా మందుల కోసం ఆర్టిక సహాయం చేస్తున్నామని తెలిపారు. కష్టాల్లో ఉన్న తన తోటి మిత్రుడికి సహాయం చేయడం చాలా సంతోషం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ క్రీడా కమిటీ అధ్యక్షుడు నర్సోళ్ల ఐలయ్య, ఉపాధ్యక్షులు తుమ్మ సంతోష్, మన్నే హేమంత్ లు, ప్రధాన కార్యదర్శి బక్కోళ్ల మల్లేష్, ఆర్గనైజర్ బత్తిని ప్రవీణ్, కోశాధికారి ఎర్రోళ్ల నాగరాజు, కార్యదర్శి విరబత్తిని అజయ్, ఇటిక్యాల గ్రామప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## ప్రజా ఉద్యమాలకు పునరంకితం : డి. రాజా

### బెలూన్లు ఎగురవేసిన సిపిఐ నేతలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా ఉద్యమాలకు పునరంకితమవుతున్నామని భవిష్యత్తులో విస్తృత ప్రాతిపదికన ప్రజా ఉద్యమాలను నిర్వహించనున్నామని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో -జరిగిన జాతీయ స్థాయి సమావేశాలు ముగిసిన సందర్భంగా బుధవారం సాయంత్రం సిపిఐ నాయకులు బెలూన్లు ఎగురవేశారు. -సమావేశ స్థలం వద్ద ఎర్రటి బెలూన్లకు సిపిఐ జెండాలు కట్టి గాలిలోకి ఎగురవేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ -సందర్భంగా రాజా మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా కార్యాచరణ చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఎస్కె సాబీర్పాషా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, పలువురు రాష్ట్ర సమితి సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 21 నేటి శుభోదయ: జిల్లా కేంద్రంలోని అర్సపల్లి లో గల ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామినేషన్ సెంటర్ లో కొనసాగుతున్న జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు.విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు.175 మంది విద్యార్థులకు గాను ఉదయం సెషన్ పరీక్షకు 173 మంది,మధ్యాహ్నం సెషన్ పరీక్షకు 171 మంది హాజరయ్యారని కేంద్రం నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.కాగా,సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? సరిపడా పోలీసు బందోబస్తు ఉందా అని పరిశీలించారు.పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి,జెనరేటర్ ఇత్యాది వసతులు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు.ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు.కలెక్టర్ వెంట పరీక్ష కేంద్రం అబ్జర్వర్ శ్రీకాంత్,సెంటర్ ఇంచార్జి జావీద్,నార్త్ తహసీల్దార్ విజయ్ కాంత్ తదితరులు ఉన్నారు.



## శీతాకాల సమావేశంలో 33 శాతం బిల్లు ప్రవేశ పెట్టాలి

### ఎన్ఎఫ్‌డబ్ల్యూ జాతీయ ప్రధాన కార్యదర్శి నిషా సిద్దు




ఖమ్మం, నేటి శుభోదయ ::: రానున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని భారత జాతీయ మహిళా సమైక్య (ఎన్ఎఫ్‌డబ్ల్యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి నిషా సిద్దు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిప్రసాద్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎంతో కాలంగా మహిళలు పోరాటాలు చేస్తున్నారన్నారు. 1996 సెప్టెంబర్లో పార్లమెంటు సమావేశాల్లో భారత జాతీయ మహిళా సమైక్య -అప్పటి ప్రధాన కార్యదర్శి గీతాముఖర్జీ పార్లమెంటులో ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టారన్నారు. నాటి నుంచి నేటి వరకు మహిళల చట్ట సభలలో 33 శాతం రిజర్వేషన్ కోసం పోరాడుతూనే ఉన్నారని ఆమె తెలిపారు. సమాజ నిర్మాణంలో మహిళలకు తగిన గుర్తింపు లభించాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. తగినంత సంఖ్యాబలం ద్వారా పార్లమెంటు, శాసనసభలలో వారు తమ హక్కులను వినిపించాల్సిన సమయం గీతాముఖర్జీ తన ప్రసంగంలో చెప్పారనే విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం చాలా రంగాల్లో మహిళలు తమ -శక్తియుక్తులతో, తెలివితేటలతో రాణిస్తున్నారని కానీ రాజకీయాల్లో మాత్రం మహిళల పాత్ర తక్కువేనన్నారు. ఇప్పటి వరకు లోక్సభలో ఉన్న 542 సీట్లకు 78 మంది మహిళా ఎంపిలు ఉండటం శోచనీయమన్నారు. రాజ్యసభలో వారి -సంఖ్య 24తో మరింత దారుణంగా ఉందన్నారు. 33 శాతం ఉండాల్సిన రిజర్వేషన్ 13.3 శాతం మాత్రమే ఉందన్నారు. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగి రాజకీయాల్లోకి వస్తే అసమానతలు తొలుగుతాయని ఆమె -అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఎన?ఫ?ఐడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు. సుజన, -ఎన్. జ్యోతి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మందా సదాలక్ష్మి, ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోటు కళావతి, ఏపూరి లతాదేవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి నిర్మల, జిల్లా నాయకురాలు మందడపు రాణి, బత్తినేని నీరజ, ఎస్కె రంజాన్బీ తదితరులు పాల్గొన్నారు.

## 2వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా గోలి మమత సంతోష్




గజ్వేల్ నియోజకవర్గం 21 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గోలి మమత సంతోష్ బరిలోకి దిగుతున్నారు. గత కొన్నేళ్లుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ప్రజలతో మమేకమై, నిరుపేద కుటుంబాలకు పుస్తెమెట్టలు, క్రీడాకారులకు క్రీడా సామాగ్రి, నిరుపేద కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం, అన్నదాన కార్యక్రమములు నిర్వహిస్తూ నిరంతరం ప్రజాసేవలో ఉంటూ గోలి మమత సంతోష్ దంపతులు ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న వీరు, ప్రజాసేవే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వార్డును అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ఉద్దేశమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని, 2వ వార్డు ఓటర్లు తనను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని గోలి మమత సంతోష్ కోరారు.

## సాంఘిక శాస్త్రం లో టాలెంట్ టెస్ట్

### విజేతలకు బహుమతులు.

ఏన్కూర్, నేటి శుభోదయ: 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.. వీరిలో ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ స్థానం కే నందిత, కేజీబీవీ. బి హిమశ్రీ,, వి పూజిత, ద్వితీయ, తృతీయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏన్కూరు, తెలుగు మాధ్యమంలో జె కావ్య శ్రీ, ప్రథమ, ద్వితీయ ఆర్ ప్రశాంతి జడ్పీహెచ?స్,ఏన్కూరు, తృతీయ జే దేవి, జడ్పీహెచ?స్ తిమ్మారావుపేట విద్యార్థులు బహుమతులు సాధించారు. విజేతలకు ఎంఈఓ పి నాగిరెడ్డి, పాఠశాల హెచ?ం వాసవి దేవి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫోరం అధ్యక్షులు భీమ్ సింగ్, బి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు రాఘవరావు, టి శ్రీధర్, వసంత, మంగమ్మ, కుమారస్వామి, వర్జినియా, నరసింహారావు, శ్రీరామ్మూర్తి, సిఆర్పి కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 21 నేటి శుభోదయ: జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్,ఆర్మూర్,భీంగల్ మున్సిపాలిటీల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.మున్సిపల్ ఎన్నికలకు త్వరలో షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని బుధవారం నిజామాబాద్,ఖమ్మం,వరంగల్,కామారెడ్డి తదితర జిల్లాల కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎన్నికల



నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ..మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు.జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 729 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.వీటి వివరాలను ఇప్పటికే టీ.పోల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు.పోలింగ్ కేంద్రాల విషయమై వచ్చిన అభ్యంతరాలను నిశితంగా పరిశీలిస్తూ పరిష్కరించడం జరిగిందన్నారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ,వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.బ్యాలెట్ బాక్సులు,ఇతర సామాగ్రి అందుబాటులో ఉందని,షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా నిఘాను ఉంచేందుకు వీలుగా ఎస్.ఎస్.టీ,ఎఫ్.ఎస్.టీ టీంలను నియమిస్తున్నామని అన్నారు.బ్యాలెట్ బాక్సులు,సామాగ్రి,బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు,నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో తగిన సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులు,నోడల్ అధికారులు,జోనల్ అధికారులను నియమించేలా ఇప్పటికే సిబ్బందిని గుర్తించడం జరిగిందన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్,సామాగ్రి పంపిణీ,స్వీకరణ కేంద్రాలు,కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ల కోసం అవసరమైన ఏర్పాట్లు చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు.కాగా,ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్నికలను సాఫీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25 నుండి 31 వరకు ప్రత్యేక బస్సులు

### 170 బస్సులు ఏర్పాటు



మంథని, జనవరి-21, నేటిశుభోదయ: మేడారం జాతర -2026 ఏర్పాట్లను పర్యవేక్షించడానికి ఆర్టీసీ ఆర్ఎంఓ భూపతి రెడ్డి , ఆర్ఎం మల్లేశం లు మంథని బస్టేషన్ పాయింట్ ను సందర్శించి అధికారులకు ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని తగు సూచనలు చేశారు. ఈ నెల 25 నుండి 31 వ తేదీ వరకు మేడారం జాతరకు మంథని బస్టాండ్ పాయింట్ నుండి మేడారం కు 170 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు వారు ఒక ప్రకటన లో తెలియజేసినారు. ఇట్టి ప్రయాణానికి మంథని నుండి మేడారం కు పెద్దలకు 350 రూపాయలు, చిన్న పిల్లలకు 210 రూపాయలు గా చార్జి ఉంటుంది. ఈ ప్రత్యేక బస్సులలో మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని తెలియజేశారు. టీజీఎస?ర్టిసి బస్సులు సమ్మక్క సారలమ్మ గద్దెల దగ్గరి వరకు వెళుతాయని, ప్రవేట్ వాహనాలు గద్దెలకు దూరంగా వెళుతాయని పేర్కొన్నారు. ఆర్టిసి బస్ లో ప్రయాణం సురక్షితం -ప్రవేట్ వాహనాల్లో ప్రయాణం ప్రమాదకరం. మంథని పరిసర ప్రాంత ప్రజలు ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకుని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసి సమ్మక్క సారలమ్మ కృపకు పాత్రులు కాగలరని వారు తెలిపినారు.ఇట్టి కార్యక్రమంలో మంథని డి.ఎం. వి.శ్రవణ్ కుమార్, మెట్టుపల్లి డి.ఎం. సరస్వతి, వేములవాడ డి.ఎం శ్రీనివాస్, మంథని డిపో అసిస్టెంట్ మేనేజర్ ఏంజెల్, బస్టాండ్ ఎస్ం రవీందర్, కె. కె. రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక శాస్త్రం లో టాలెంట్ టెస్ట్

### విజేతలకు బహుమతులు.



ఏన్కూర్, నేటి శుభోదయ: 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.. వీరిలో ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ స్థానం కే నందిత, కేజీబీవీ. బి హిమశ్రీ,, వి పూజిత, ద్వితీయ, తృతీయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏన్కూరు, తెలుగు మాధ్యమంలో జె కావ్య శ్రీ, ప్రథమ, ద్వితీయ ఆర్ ప్రశాంతి జడ్పీహెచ?స్,ఏన్కూరు, తృతీయ జే దేవి, జడ్పీహెచ?స్ తిమ్మారావుపేట విద్యార్థులు బహుమతులు సాధించారు. విజేతలకు ఎంఈఓ పి నాగిరెడ్డి, పాఠశాల హెచ?ం వాసవి దేవి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫోరం అధ్యక్షులు భీమ్ సింగ్, బి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు రాఘవరావు, టి శ్రీధర్, వసంత, మంగమ్మ, కుమారస్వామి, వర్జినియా, నరసింహారావు, శ్రీరామ్మూర్తి, సిఆర్పి కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నేతాజీ నగర్ కాలనీలో మౌలిక వసతులపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి వినతిపత్రం..

### అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీ నెలకొన్న సమస్యలు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి వినతి పత్రం అందించిన కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో ఉన్న ప్రధాన సమస్యలు డ్రైనేజ్ పైప్ లైన్ సిసి రోడ్లు వేయించాలని కోరారు. నేతాజీ నగర్ కాలనీలో మురుగునీరు పోవడానికి చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కి వివరించడం జరిగింది.మరి ముఖ్యంగా నేతాజీ నగర్ కాలనీలో పేద మధ్య తరగతి కుటుంబాలు జీవిస్తున్నాయి. కాబట్టి ప్రతిరోజు పనికి వెళ్లే చాలామంది పేదవాళ్లు నల్లగండ్ల చెరువు కట్ట కింద ఉన్న దారి గుండా వెళ్లేవారు. ఇప్పుడు ఆ దారి మూసివేయబడింది. కాబట్టి లేబర్ ప్రజలకు ఆధార కూడా వెళ్లేలా చేయాలని ఆ దారిని తిరిగి పునరుద్ధరించాలని కోరారు. మరి ముఖ్యంగా నేతాజీ నగర్ కాలనీలో దాదాపు 620 ప్లాట్లు వేల కుటుంబాలు జీవిస్తున్నారు శానిటేషన్ సిబ్బంది జిహెచ?ంసి ప్రతిరోజు మోరీలో చెత్త పేరుకుపోయి చెత్తాచెదారంగా మారుతుంది కాబట్టి శానిటేషన్ సిబ్బందిని కూడా కాలనీకి కేటాయించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, కార్యదర్శి మణికంఠ, బంజారా సంఘం అధ్యక్షులు హనుమంతు నాయక్ పాల్గొన్నారు.

## మామిడిలో అధిక దిగుబడులకు యాజమాన్యం పద్ధతులు పాటించాలి





పులిచెర్ల, జనవరి 21,(నేటి శుభోదయ) :రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, కరకంబాడి అధ్వర్యంలో కోకోకోలా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో కెవికె శాస్త్రవేత్తలు మామిడిలో సమగ్ర పంట యాజమాన్యం పై రైతు శిక్షణ కార్యక్రమాన్ని మంగళంపేట గ్రామం, పులిచర్ల మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు మాట్లాడుతూ సమగ్ర పోషక మరియు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను అవలంబించినట్లయితే చీడపీడలను సమర్థవంతంగా నివారించి అధిక నాణ్యమైన దిగుబడులను పొందవచ్చునని తెలియజేశారు. తర్వాత, ఉద్యాన శాస్త్రవేత్త పిఎస్ సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో పూత ఒకేసారి రావడానికి మల్టి-కె 10గ్రాములు, క్లోరిపైరిఫాస్ 50 ఇసి 1 మి.లీటరు,వేపనూనె 3మి.లీ మరియు సాప్ 2గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. అదే విధంగా తేనె మంచు పురుగు నివారించేందుకు మామిడి పచ్చి పూత దశలో తేనె మంచు పురుగు, బూడిద తెగుల నివారణకు బుప్రఫెజిన్ 1.5 మి.లీ, హెక్సాకొవజోల్ 2మిలీ మరియు సూక్ష్మ పోషక మిశ్రమాన్ని 5గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. అనంతరం పిందె దశలో తేనె మంచు పురుగు, తామర పురుగు, నల్ల మచ్చ తెగులు, బూడిద తెగులు అసిఫేట్ం బుప్రోఫెజిన్ 1.5గ్రాముల ం థయోసల్ఫేట్ మిథైల్ 1గ్రాం సూక్ష్మ పోషక మిశ్రమం 5గ్రాముల చొప్పున లీటరుకు కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు సుధాకర్, అనిల్ కుమార్, ఉద్యాన అధికారిణి సంతోషి కుమారి, మంగళంపేట ఎఫ్.పి.సి ప్రెసిడెంట్ మునిరత్నం, సెక్రటరీ మొరవత్ బాష, వాటర్షెడ్ చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ మధు రాస్ ప్రాజెక్టు సిబ్బంది సాయి చంద్ర బాబు, కిషోర్, నీరజ్ మరియు మండలం చెందిన రైతులు పాల్గొన్నారు.

## ‘ప్రతి ఆడపడుచుకు పట్టు చీరను అందిస్తాను’

### తలుపులమ్మ తల్లి జాతర మహోత్సవంలో పాల్గొన్న ‘కంబాల’

### అన్నసమారాధన కార్యక్రమానికి లక్ష 25 వేలు రూపాయలు విరాళం..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ గ్రామం నుంచి శ్రీరంగపట్నం వెళ్లే రహదారిలోని దేవుని కొన్నేరు వద్ద బుధవారం జరిగిన శ్రీ తలుపులమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత ఆయనకు కమిటీ సభ్యులు తీన్మార్ డప్పులతో, మహిళలు హారతులు పట్టి, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అలయంలో అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు భక్తులకు వడ్డించి, స్వీకరించారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి లక్ష 25 వేలు రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలందరికీ బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమం ద్వారా వరలక్ష్మి రూపు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే కోరుకొండ గ్రామంలో ప్రతి ఆడపడుచుకు పట్టుచీరను అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వైఖరిని ఖండించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



నేటి శుభోదయ వికారాబాద్ 21 జనవరి : వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్?లు మాట్లాడుతూ, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్?పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వైఖరిని తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ స్పీకర్ పదవికి ప్రత్యేకమైన గౌరవం, ఉంటాయని, ఆ స్థాయిలో ఉన్న వ్యక్తిపై నిందారోపణలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి వ్యాఖ్యలు ప్రజల్లో తప్పుదోవ పట్టించేలా ఉంటాయని, రాజకీయ పరిపక్వత లేమిని చాటుతున్నాయని విమర్శించారు. మెతుకు ఆనంద్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్?కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు హోదా, బాధ్యతలను గుర్తుంచుకుని మాట్లాడాలని ఈ సందర్భంగా సూచించారు.

# యాడికిలో జేఎస్డబ్ల్యూ సిమెంట్ డిస్ట్రిబ్యూషన్ తీసుకున్న యాదాటి జగదీష్





యాడికి జనవరి 21 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలోగల అయ్యప్ప స్వామి కమిటీ హాలులో బుధవారం జేఎస్డబ్ల్యు ప్రతినిధులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన యాదాటి జగదీష్ జె ఎస్ డబ్ల్యూ సిమెంట్ డీలర్ షిప్ ను తీసుకోవడం జరిగిందని జెఎస్డబ్ల్యు సిమెంట్ కావాల్సినవారు యాదాటి జగదీష్ ను సంప్రదించవచ్చని తెలియజేశారు. ఇంకా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సుమారు 20 ఎంటీపీఏ కంటే ఎక్కువ వార్షిక సామర్థ్యంతో, ఆంధ్రా, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ మరియు ఒడిశాలో ప్లాంట్లను కలిగి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో యాడికి భవన నిర్మాణ కార్మికులు యజమానులు పాల్గొనడం జరిగింది..

# యాడికి మండలంలో వికసిత్ భారత్ జీ గ్యారంటీ రామ్ జీ పథకం గురించి అవగాహన



యాడికి జనవరి 21 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక:మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వద్ది రాజశేఖర్ ఆధ్వర్యంలో లో వికసిత్ భారత్ జీ గ్యారంటీ రామ్ జీ పథకం గురించి అవగాహన కోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు బిజెపి పార్టీ నేతలు, అడిషనల్ ప్రోగ్రాం అధికారి మదిలేటి ఎం.పీ.డీ.వో వీర రాజు హౌసింగ్ ఏ.ఈ లోకేష్ కుమార్ ఈశ్వర్ రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయగా వికసిత్ భారత్ జీ గ్యారంటీ రామ్ జీ పథకం పేదలకు వరం లాంటింది, ప్రధాని నరేంద్ర మోడీ పేద కుటుంబం నుంచి పుట్టాడు కాబట్టి పేదలకు న్యాయం



చేసేందుకు కృషి చేస్తున్నాడు అని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ఏడాదికి 125 పని దినాలు ఉపాధి కల్పించాడు. గత కాంగ్రెస్ పార్టీ 100 రోజులు మాత్రమే కల్పించింది. అవినీతిని కట్టడి చేసేందుకు కూలీలు పని చేసే చోట హాజరు నుండి జీతం చెల్లింపు వరకు అంత డిజిటల్ బయోమెట్రిక్ విధానం,అదే విధంగా వ్యవసాయ సీజన్లో కూలీల కొరతను తీర్చడం ద్వారా రైతులకు ఉపశమనం కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా కార్యవర్గ సభ్యురాలు పండు లక్ష్మీదేవి ,మురళీకృష్ణ , కేత వెంకటరమణ,రంగస్వామి, జక్కరామయ్య, కిట్టు తదితరులు పాల్గొన్నారు..

# ఆర్మూర్ లో శ్రీ భాషిత హై స్కూల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఆర్మూర్ జనవరి 21 నేటి శుభోదయ: ఆర్మూర్ పట్టణంలోని రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శ్రీ భాషిత హై స్కూల్?లో బుధవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్మూర్ ఎంవీఐ రాహుల్ కుమార్ ఆధ్వర్యంలో,ట్రాఫిక్ ఎస్?ఐ రఘుపతి, ఎస్?ఐ యాసిఫ్ అరఫర్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు,రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాల్సిన అవసరం,హెల్మెట్, సీట్?బెల్ట్ వినియోగం ప్రాముఖ్యత, అజాగ్రత్త వల్ల జరిగే ప్రమాదాలపై వివరించారు. రోడ్డు ప్రమాదాలను



తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ భాషిత స్కూల్ యాజమాన్యం,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కూటమి ప్రభుత్వం చదువు కోసం అన్ని రకాల ఏర్పాట్లు

### రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శివరామ ప్రసాద్ గౌడ్



ఉయ్యూరు, జనవరి 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ)విద్య పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు చదువు కోసం అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కూటమి ప్రభుత్వం అందజేయటం స్వాగతించదగ్గ విషయమని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని యనమలకుదురు జిల్లాపరిషత్ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను పంపిణి చేసిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచే కొరకు వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి వారికి మంచి భవిష్యత్తు కలిగే విధంగా చర్యలు తీసుకోవడం విద్యార్థుల్లో మనోధైర్యాన్ని నింపడమే అన్నారు. ముఖ్యంగా యువ నాయకుడు, మంత్రివర్యులు నారా లోకేష్ ప్రభుత్వ, విద్యాలయాల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి అవసరమైన సౌకర్యాలు అందించడానికి వెనుకాడకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. గత జగన్ రెడ్డి పాలనలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసి, విద్యార్థులు గంజాయి కి బానిస అయ్యేవిధంగా వారి భవిష్యత్తు నాశనానికి కారణం అయ్యాడు అన్నారు.ప్రభుత్వ పాఠశాలల స్థలాలను కూడా అమ్ముకోవడానికి



జగన్ రెడ్డి వెనకాడ లేదన్నారు. చదువు పూర్తయిన విద్యార్థులకు ఉద్యోగ కల్పన లేకుండా వారిని గాలికివదిలేసిన ఘనుడు జగన్ రెడ్డి అన్నారు. అటువంటి రాక్షసుడి పాలన పోవడం విద్యార్థులు వారి తల్లితండ్రుల అదృష్టం అన్నారు. కూటమి ప్రభుత్వం,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చదువుకుంటున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే ఆలోచనతో కొత్త కొత్త సంస్కరణలు తీసుకువచ్చి నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నం చేస్తున్నారని, పాఠశాలలో పనిచేస్తున్న టీచర్స్ సహకారం ఎంతో అభినందనీయం అన్నారు. కూటమి ప్రభుత్వం ,నారా చంద్రబాబు నాయుడు ఉన్నంతవరకు పిల్లల భవిష్యత్తుకు డోకా లేదన్నారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత మంత్రి నారా లోకేష్ తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో పాల్గొని ఎస్. ఎం. సి. ఛైర్మన్ దేవి, హెడమాస్టర్ శిరీష, కార్యదర్శి జోజయ్య, మాథ్స్ ఉపాధ్యాయులు బద్రీనారాయణ తదితరులు పంపిణి చేశారు.

# వయో వృద్ధుల కోసం అందుబాటులో డే కేర్ సెంటర్

## ప్రారంభోత్సవం చేసిన ప్రభుత్వ సలహాదారు,కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 21 నేటి శుభోదయ: వయో వృద్ధుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణాలో తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణామ్ కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టిందని,ఇందులో భాగంగా ఆయా జిల్లాలలో వృద్ధుల కోసం డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తోందని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడించారు.నిజామాబాద్ నగరంలోని రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో వృద్ధుల కోసం నూతనంగా నెలకొల్పిన డే కేర్ సెంటర్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠీతో కలిసి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి బుధవారం లాంచనంగా ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమాజ అభివృద్ధిలో వృద్ధుల సంక్షేమం అత్యంత కీలకమని,వృద్ధులకు ఆరోగ్య సంరక్షణ,మానసిక ఆత్మస్థైర్యం పెంపొందించడం,గౌరవప్రదమైన జీవన విధానం కల్పించాలనే సదాశయంతో ప్రభుత్వం డే కేర్ సెంటర్లను అందుబాటులోకి



తెచ్చిందని అన్నారు.వార్ధక్య దశకు చేరుకున్న తల్లిదండ్రులను పిల్లలు నిర్లక్ష్యం చేయకుండా వారి పట్ల ప్రేమ,ఆప్యాయతలతో వ్యవహరించాలని హితవు పలికారు.ఈ విషయమై ప్రభుత్వం కూడా సానుకూల దృక్పథంతో పలు కీలక నిర్ణయాలను తీసుకుందని,తల్లిదండ్రుల ఆలనాపాలనను పట్టించుకోని ఉద్యోగుల జీతాల నుండి కొంత మొత్తాన్ని తల్లిదండ్రులకు చెల్లిస్తామని ఇటీవలే ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమం సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారని గుర్తు చేశారు.వృద్ధులకు ఆరోగ్య సేవలు అందించే వైద్యులు కూడా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని,అవసరం మేరకు వారికి ఔషధాలు ప్రిస్క్రైబ్ చేయాలని హితవు పలికారు.కాగా,రెడ్?క్రాస్ సొసైటీ ద్వారా తలసేమియా,సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సేవలను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ప్రశంసిస్తూ,తన కోటా నిధుల నుండి రూ.15 లక్షల నిధులు మంజూరు చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ..వృద్ధులకు మానసిక ఆనందం,సామాజిక అనుబంధం పంచుతూ,అవసరమైన సేవలు అందించడం కోసం ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్ ను సమర్ధవంతంగా నిర్వహిస్తూ,నిజామాబాద్ జిల్లాను ఆదర్శంగా నిలుపాలని అన్నారు.ఒంటరితనంతో బాధపడే వృద్ధులకు ఈ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రభుత్వ తోడ్పాటుతో రెడ్?క్రాస్ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని అన్నారు.ముఖ్యంగా వృద్ధులకు నాణ్యతతో కూడిన బలవర్ధకమైన పౌష్టిక ఆహారం అందించాల్సిన అవసరం ఉంటుందన్నారు.సీనియర్ సిటిజన్లు తాము వృద్ధాప్యంలోకి చేరుకున్నామనే ఆలోచనను విడనాడి,ఆత్మవిశ్వాసంతో,ఆహ్లాదకరంగా జీవనం గడపాలని ఉద్బోధించారు.డే కేర్ సెంటర్ పై అంతస్తులో ఉన్నందున వృద్ధుల సౌకర్యార్థం లిఫ్ట్ ను ఏర్పాటు చేయిస్తామని అన్నారు.డే కేర్ సెంటర్ లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి,కలెక్టర్ ఇలా త్రిపాఠి,వయో వృద్ధులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,డి.సి.సి.బి మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి,జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి రసూల్ బీ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి రాజశ్రీ,రెడ్?క్రాస్ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్,కోశాధికారి కరిపే రవీందర్,కార్యదర్శి గోక అరుణ్ బాబు,బోధన్ డివిజన్ చైర్మన్ బసవేశ్వర రావు,ఎం.సి మెంబెర్స్ సూర్య నారాయణ,శ్రీనివాసులు,వెంకట కృష్ణ,హన్మంత్ రావు, వినియోగదారుల ఫోరమ్ అధ్యక్షులు రాజేశ్వర్,సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ప్రతినిధులు భూమన్న,దయానంద్,పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు పండరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు స్తంభాలను తొలగించి ప్రమాదాలను అరికట్టాలి - బీజేపీ పార్టీ డిమాండ్



నేటిశుభోదయ:తలకొండపల్లి : తలకొండపల్లి మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ జరిగి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికి కూడా రోడ్డు మధ్యలో ఇబ్బందికరంగా ఉన్న స్తంభాలను తొలగించలేదు. స్తంభాల విషయంపై విద్యుత్ ఏ ఇ కి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు.తలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షులు రవి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో 30 ఙ 35 సంవత్సరాల కిత్రం పైగా ఏర్పాటు చేసినటువంటి ఇనుప స్తంభాలను తొలగించాలని కోరుతూ గతంలో వర్షాకాలం గాలివానలకు శిథిలావస్థకు గురైనటువంటి ఇనుప స్తంభాలు నేల కూలడం జరిగింది. మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ఇనుప స్తంభాలను తొలగించి,వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరుతూ... మరి కొన్ని రోజులలో తలకొండపల్లి మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ



చెన్నకేశవ స్వామి వారి (జాతర) బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాబోతున్నాయి,ఇదే దారిలో తేరు ఉత్సవం ఊరేగింపు జరుగుతుంది.కావున ప్రమాదాలు జరిగేటటువంటి అవకాశాలు ఉన్నాయి కాబట్టి అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి ఇబ్బందికరంగా ఉన్నటువంటి స్తంభాలను మరియు గ్రామంలో ఇనుప స్తంబాలను తొలగించి ప్రమాదాలను అరికట్టాలనీ కోరుతూ బీజేపీ పార్టీ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది.భారతీయ జనతా పార్టీ నాయకులు సమస్య ఉన్నటువంటి స్తంభాలను పరిశీలించి విద్యుత్ అధికారికి స్తంభాలను తొలగించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.లేని యెడల బీజేపీ పార్టీ సమస్య పరిష్కారానికై ఉద్యమానికి సిద్ధంగా ఉంది.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు తిరుమని రవి గౌడ్ మరియు బీజేపీ జిల్లా నాయకులు శానమోనీ పాండు, నీలకంఠ పాండు,మాజీ ఉప సర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్,హరికాంత్ ,దుర్గపురం కుమార్, యాదయ్య, బోల్ల శీను,కుమార్ గౌడ్,చెన్నయ్య,చంద్రశేఖర్ గౌడ్, నూకం మహేష్,వెంకటేశ్ ,గ్రామ పెద్దలు రామచంద్రయ్య , కుమార్ నరసింహ కాలనీ వాసులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ గీతా వాహిని ఆధ్వర్యంలో ద్వారక లో భగవద్గీత పారాయణం




నేటి శుభోదయ వికారాబాద్ 21 జనవరి : వికారాబాద్ : భగవద్గీత ప్రచారంలో భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన గీతా వాహిని సంస్థ ఆధ్వర్యంలో ద్వారక, బెడ్ ద్వారక లో సంపూర్ణ భగవద్గీత గీతా పారాయణం నిర్వహించారు. గతంలో సంపూర్ణ భగవద్గీత పారాయణం కురుక్షేత్రం, అయోధ్య, యాదగిరిగుట్ట, ముచ్చింతలో కూడా నిర్వహించారు. భగవద్గీత ప్రపంచంలోనే జీవిత సత్యాన్ని బోధించే గ్రంథం, భగవంతుడు స్వయంగా చెప్పినటువంటి ఈ ఉపదేశం వల్ల అందరి ప్రజల యొక్క సంక్షేమం, వ్యక్తిత్వ నిర్మాణం ఆధారపడి ఉందని గీతా వాహిని అధ్యక్షురాలు టి. శ్రీదేవి తెలిపారు. మన జీవితంలో వచ్చే అనేక సమస్యలకు పరిష్కారం చూపించే గ్రంథమని, ఈ గ్రంథాన్ని ఇటీవల మన దేశంలో పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రపంచంలోని ఎన్నో దేశాలలో ఈరోజు భగవద్గీతను తమ భాషలలోకి అనువదించి చదువుతున్నటువంటి విషయం మనందరికీ తెలిసిందేనని గుర్తు చేశారు. భగవద్గీతను రాబోయే రోజులలో భావి తరాలకు అందించే విధంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఇందులో భాగంగానే శ్రీకృష్ణునికి సంబంధించిన స్థలాలలో ఈ సంపూర్ణ భగవద్గీత పారాయణం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజులలో శ్రీకృష్ణ జన్మస్థానమైన మధుర, పూరి జగన్నాథ్ ఆలయాలలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గీతా వాహిని కమిటీ సభ్యులైనా ఉపాధ్యక్షురాలు ఎం.లావణ్య, కోశాధికారి వి.వరలక్ష్మి, విజయ, మాధురి, సునీత, స్వరూప,ఝాన్సీ రాణి, నీరజ, కరుణ, స్వాతి, లక్ష్మి, సంజీవరాణి, సరిత, సరళ, జాగృతి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.సదానంద రెడ్డి, సిద్ధార్థ కాలేజ్ డైరెక్టర్ జయదేవ్, అమరేందర్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ పీఎస్ నిజామాబాద్ లో ఆపరేషన్ స్మైల్ పై సమీక్షా సమావేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 21 నేటి శుభోదయ: ఆర్?పీఎస్ నిజామాబాద్?లో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యుసి),నిజామాబాద్ పోలీసుల ఆపరేషన్ స్మైల్ బృందం,ఆర్?పీఎఫ్ సిబ్బంది సమన్వయంతో జరిగింది.ఈ సమావేశంలో శాఖలమధ్య సమన్వయం,విభాగాల పాత్రలు, బాధ్యతలు,అలాగే ఆపరేషన్ స్మైల్?ను సమర్థవంతంగా అమలు చేయడానికి అనుసరించాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.పిల్లల భద్రత,సంక్షేమ లక్ష్యాలను సాధించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని అధికారులు తెలిపారు.

# రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన వజ్జా శ్రీనివాసరావు




విజయవాడ, జనవరి 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్?గా వజ్జా శ్రీనివాసరావు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, తనకు ఈ కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రివర్గం మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు.సమాచార హక్కు చట్టం – – 2005 ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన చట్టమని పేర్కొన్న ఆయన, ప్రజలకు సమాచారంపై హక్కు కల్పించడం, పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడం ఈ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర సమాచార కమిషన్ ఒక స్వతంత్ర, నిష్పక్షపాత సంస్థగా పనిచేస్తుందని, చట్టాన్ని మాత్రమే ప్రమాణంగా తీసుకొని నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సాధారణ పౌరుడు అడిగే సమాచారం చట్టబద్ధంగా ఉంటే, అతనికి అది తప్పకుండా అందేలా చూడటం కమిషన్ బాధ్యత అని పేర్కొన్నారు.ఆర్. టి. ఐ.చట్టం అధికారులను భయపెట్టే చట్టం కాదని, పాలనలో విశ్వసనీయతను పెంచే సాధనంగా దీన్ని చూడాలన్నారు. సమాచార అధికారులు చట్టాన్ని సక్రమంగా అమలు చేసేలా అవగాహన కల్పించడంపై కూడా కమిషన్ దృష్టి సారిస్తుందని తెలిపారు. అలాగే, సమాచార హక్కు చట్టం కింద దాఖలైన పెండింగ్ అప్పీలు, ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించేందుకు ప్రాధాన్యం ఇస్తామని, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్రను గుర్తుచేసిన వజ్జా శ్రీనివాసరావు, సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచడంలో మీడియా సహకారం అవసరం అని పేర్కొన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ, చట్టానికి సంపూర్ణ విధేయత, పారదర్శక పాలన అనే సూత్రాలతో తన బాధ్యతలను నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ అందజేత

### ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన కాకర్లపల్లి గ్రామ కాంగ్రెస్ శాఖ

### మంత్రి శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు -లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం




మంథని, జనవరి-21 నేటి శుభోదయ: మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ముగ్గురికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసింది.మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు కాకర్లపల్లి గ్రామ కాంగ్రెస్ శాఖ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రలను అందజేయడం జరిగింది.నిరు పేద కుటుంబలైన స్వంత ఇళ్ళు లేని తమను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వనికి, మంత్రి శ్రీధర్ బాబు కు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.దింతో స్వంత ఇంటి కళ నేర వేరుతున్నందుకు లబ్ధిదారులు శారద.సరిత.శిరీష.తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో.కన్నవేన ఓదేలు. కన్నవేన కుమారస్వామి ఉపసర్పంచ్. ఆకుల ప్రత్యూష సాయికుమార్ తన్నీర లక్ష్మణ్ మెండే రాజయ్య ఆకుల మధుకర్ ఆకుల శ్రీనివాస్ ఎనగందుల వెంకటేష్ ఎలకుర్తి మహేష్ గుంటుకు గణేష్ మాదరవేన కిషన్ సెనం సంతోష్ కప్ప సతీష్ ఎలకుర్తి కతరశాల మదరవేన రవి తన్నీరు సది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈ నెల 27 నుంచి టాలీ కోర్సులో ఉచిత శిక్షణ

గన్నవరం, జనవరి 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్ లో ఈనెల 27 నుంచి అకౌంటింగ్ టాలీ కోర్సులో ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్నట్లు కేంద్రం అడ్మినిస్ట్రేటివ్ ఇన్చార్జి జి.అంకమ్మారావు తెలిపారు. బీకామ్, ఎంకామ్, బీబీఏ, ఎంబీఏ చదివి 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసు యువతీ యువకులు ఈ కోర్సు నేర్చుకునేందుకు అర్హులన్నారు. కోర్సు కాలవ్యవధి రెండు నెలలు ఉంటుందని, శిక్షణ పొందే అభ్యర్థులకు శిక్షణ, భోజన, వసతి సదుపాయా లు పూర్తిగా ఉచితమన్నారు. కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు నూరుశాతం ఉద్యోగావకాశాల కల్పనతో పాటు ఇ-మెటీరియల్, సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ఆసక్తి గల యువత ఈనెల 25లోపు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ తదితర జిరాక్స్ కాపీలు, నాలుగు పాస్పోర్ట్సైజ్ ఫోటోలతో నేరుగా కార్యాలయానికి విచ్చేసి దరఖాస్తు చేసుకోవాల న్నారు. వివరాలకు 9100033552, 9346607845 నెంబర్లలో సంప్రదించాలని అంకమ్మారావు సూచించారు.

## హేట్ స్పీచ్--హేట్ క్రైమ్స్ పై దేశవ్యాప్త చట్టం తీసుకురావాలి

### సీపీఐ జాతీయ కార్యదర్శి డి. రాజాకు వినతిపత్రం సమర్పించిన ఆర్పీవీ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: దేశంలో గత కొన్నేళ్లుగా పరమత దూషణలు, మతాలపై దాడులు, రాజకీయ వేదికలపై ఉద్దేశపూర్వకంగా ద్వేష ప్రసంగాలు పెరుగుతున్న వేళ వీటిని అత్యవసరంగా అరికట్టాల్సిన అవసరం ఉందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ అండ్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ స్పష్టం చేశారు. ఓట్ల రాజకీయాల కోసం హేట్ స్పీచ్?లకు పాల్పడి ఆస్తి-- ప్రాణ నష్టాలకు కారణమవుతున్న ఘటనలు దేశ ఐక్యతకు తీవ్ర ప్రమాదంగా మారాయని ఆయన పేర్కొన్నారు. సీపీఐ శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఖమ్మంలో జరుగుతున్న జాతీయ కార్యవర్గ సమావేశాల కాన్ఫరెన్స్ హాల్ వద్దకు వెళ్లిన సయ్యద్ సాదిక్ అలీ, సీపీఐ జాతీయ కార్యదర్శి డి. రాజాకు వినతిపత్రం సమర్పించారు. హేట్ స్పీచ్, హేట్ క్రైమ్స్?ను నిరోధించేందుకు దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలతో కలిసి కఠినమైన చట్టం తీసుకురావాలంటూ ఆయన కోరారు. ఇప్పటికే కర్ణాటక ప్రభుత్వం ఈ దిశగా చట్టం చేయగా, తెలంగాణ ప్రభుత్వం కూడా ఆలోచనలో ఉన్న నేపథ్యంలో, ఈ మంచి ఆలోచనను దేశవ్యాప్తంగా తీసుకెళ్లే బాధ్యత సీపీఐ వంటి బాధ్యతాయుత పార్టీపై ఉందని వినతిలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా డి. రాజాను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన డి. రాజా హేట్ స్పీచ్--హేట్ క్రైమ్స్?కు వ్యతిరేకంగా ప్రత్యేక చట్టాలు చేయాల్సిన అవసరం వచ్చిందని, సీపీఐ పార్టీ గత వందేళ్లుగా ప్రజాస్వామ్యం, మైనార్టీలు, బడుగు-- బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతోందని అన్నారు. భవిష్యత్తులో కూడా రాజ్యాంగ విలువల పరిరక్షణకు సీపీఐ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక మోమినన్ గౌరవ సలహాదారులు సయ్యద్ ఇస్మాయిల్, పాలేరు నియోజకవర్గ బాధ్యులు నజీరుద్దీన్ (నేలకొండ పల్లి), కూసుమంచి అధ్యక్షులు ఎస్.కే. సుభాని, తిరుమలాయ పాలెం మండల అధ్యక్షులు కలీం, నిజాంపేట్ కార్యదర్శి అహ్మద్ పాషా, గౌరవ సలహాదారులు హబీబ్, జాఫర్, రషీద్ ఖాన్, జబ్బర్, సుభాని, రహీం, టూటౌన్ బాధ్యులు అల్లా బక్ష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.



పెడన, జనవరి 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) కృష్ణా జిల్లాలోని పెడన నియోజక వర్గం, పెదచందాల గ్రామంలో జనసేన క్రియాశీలక సభ్యుడు చందు వీర వెంకట వసంతరాయలు కుటుంబాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇక, మృతుడి కుటుంబ సభ్యులకు పవన్ ధైర్యం చెప్పారు. క్రియాశీలక కార్యకర్త రాయల్ కుటుంబానికి 5 లక్షల చెక్ అందించారు. ఇక, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. అవయవ దానం చేసిన ఘటన నన్ను ఎంతో చలించింది.. ఇలాంటి ఘటనలు చాలా అరుదుగా జరుగుతాయి.. గుండె ధైర్యం చేసుకుని అవయవ దానం చేయడానికి ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. ఇక తమ దుఃఖాన్ని దిగమింగుకొని అవయవ దానం చేసిన ఆ కుటుంబానికి



నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను అని ఉప ముఖ్యమంత్రి పవన్ తెలిపారు. వసంతరాయలు కుటుంబాన్ని ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటాం.. ఆ కుటుంబానికి చెందిన ఒక అమ్మాయికి వినికిడి సమస్య ఉంది.. ఆ సమస్యను టీటీడీ శ్రవణం పథకం ద్వారా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులు నా దృష్టికి రెండు సమస్యలను తీసుకు వచ్చారు.. వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

## కిడ్నీ మార్పిడితో డయాలసిస్ సమస్య దూరం చేసుకోవచ్చు

### యశోద ఆసుపత్రి నెఫ్రాలజిస్ట్ డాక్టర్ మామిడి ప్రణీత్ రామ్ వెల్లడి.




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 21 నేటి శుభోదయ: బుధవారం జిల్లా కేంద్రంలోని యశోద ఆసుపత్రి కేర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ప్రణీత్ రామ్ మాట్లాడుతూ.. కిడ్నీ మార్పిడి వలన రోగికి డయాలసిస్ సమస్య శాశ్వతంగా దూరమవుతుందని యశోద ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రణీత్ రామ్ అన్నారు.నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన షకీల్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన రెండు కిడ్నీల సమస్యతో 2022 నుండి 2024 వరకు డయాలసిస్ ప్రారంభించిన వ్యక్తిని ప్రాణాపాయం నుండి రక్షించామన్నారు.డయాలసిస్ క్యాథెటర్ ఇన్ఫెక్షన్ల వంటి సవాళ్లని ఏదుర్కోన్నప్పటికీ పట్టుదలతో నిలబడ్డారన్నారు.షకీల్ కు కిడ్నీ మార్పిడికి ముందు చేసిన పరీక్షల్లో గుండె సమస్య బయటపడిందన్నారు.దీనికోసం ఆయనకు కరోనరీ ఆర్టరి స్టెంటింగ్ చేయడం జరిగిందన్నారు.స్టెంట్ వేసిన ఆరు నెలల తర్వాత ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా మారడంతో కిడ్నీ మార్పిడి విజయవంతంగా జరిగిందన్నారు.కిడ్నీ మార్పిడి ఆవశ్యకత గురించి అతనికి వివరించగా షకీల్ భార్య మనోవర్ ఇర్ఫానా తన కిడ్నీ ఇవ్వడానికి ముందుకు రావడం కీలకమైన మలుపు అని పేర్కొన్నారు.2024లో కిడ్నీ మార్పిడి జరిగిన తర్వాత ఇప్పుడు ఎవరి సహాయం లేకుండా ఉపాధ్యాయుడిగా తన వృత్తిని,వ్యక్తిగత జీవితాన్ని సమన్వయం చేసుకుంటూ సాధారణ జీవితాన్ని గడుపుతున్నారన్నారు.వయస్సు,అనారోగ్య సమస్యల వల్ల కిడ్నీ మార్పిడి పై సందేహాలు ఉన్నవారికి షకీల్ ప్రయాణం గొప్ప స్ఫూర్తి అని కొనియాడారు.సరైన వైద్యం,కుటుంబ సభ్యుల మద్దతు ఉంటే మళ్లీ ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందవచ్చాన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో యశోద ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ శ్రీరామ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెసులో చైర్మన్ పీఠం కోసం తీవ్ర పోటీ

### రోజురోజుకీ పెరుగుతున్న ఆశవాహల సంఖ్య
### ఎవరి ప్రయత్నాలు వారివే
### ఇప్పటివరకూ తెరపైకి ఆరు గురు అభ్యర్థులు



నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో కౌన్సిలర్ గా పోటీ చేసి చైర్మన్ దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది చైర్మన్ పదవి కోసం రోజు రోజుకి ఆశావాహులు సంఖ్య పెరుగుతుంది ఈ పథకం ఈ పదవి కోసం తమకున్న మార్గాల ద్వారా ఆశావాహులు ఎవరు ప్రయత్నాలు వారు తీవ్రంగా చేసుకుంటున్నారు ఇప్పటివరకు తెరపైకి ఆరుగురు అభ్యర్థులు వచ్చినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది ప్రధానంగా వైరాకు చెందిన ప్రముఖ వైద్యురాలు గైకానాలజిస్ట్ డాక్టర్ కాప చంద్రకళ చైర్మన్ రేస్ లో ఉన్నారు గత 20 సంవత్సరాలుగా వైద్యవృత్తులో కొనసాగుతున్నారు.ఆమె భర్త కాపా మురళీకృష్ణ అనే స్టేషియాగా డాక్టర్ గా పని చేస్తున్నారు అంతేకాకుండా ఆయన గతంలో లయన్స్ క్లబ్ తరపున గవర్నర్గా గెలుపొందారు ఖమ్మం జిల్లాలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాపా మురళి కృష్ణ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రస్తుతం ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్గా లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్గా కొనసాగుతున్నారు ఒకవైపు వైద్య వృత్తి తో పాటు మరోవైపు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ దంపతులు రాజకీయ క్షేత్రంలో నిలిచేందుకు ఉత్సాహం చూపుతున్నారు ఉత్సాహం చూపుతున్నారు అదేవిధంగా కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ సతీమణి పువ్వాళ ఇందుమతి చైర్మన్ రేసులో ఉన్నట్లు స్వర్గాల్లో ప్రచారం జరుగుతుంది పువ్వాళ దుర్గాప్రసాద్ సర్పంచిగా పనిచేశారు. అనంతరం అంచలంచెలుగా ఎదిగి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిని అలంకరించారు ఇటీవల వైరాకు చెందిన నూతి సత్యనారాయణ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా నియమతులయ్యారు. భవిష్యత్తులో దుర్గాప్రసాద్ కు కాంగ్రెస్ పార్టీ ద్వారా ఉన్నత పదవులు లభించే అవకాశం ఉన్నట్టు కూడా ప్రచారం జరుగుతుంది అదేవిధంగా పల్లిపాడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాంపూడి రోశయ్య కోడలు రాంపుడి రాజ్యలక్ష్మి చైర్మన్ ఉన్నట్లు తెలుస్తోంది కష్టకాలంలో కూడా ఆయన పార్టీని వీడకుండా రోశయ్య ఎన్నికల్లో పనిచేశారు వైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు సతీమణి ముళ్ళపాటి విజయలక్ష్మి కాంగ్రెస్ నాయకుడు కొప్పురావూరి శబరినాథ్ సతీమణి కొప్పురావూరి ప్రవల్లిక ఎడ్లపల్లి వీరయ్య చౌదరి సతీమణి ఎడ్లపల్లి వనజ కూడా చైర్మన్ బరిలో ఉన్నట్లు తెలుస్తోంది అయితే ఈ ఆశ హావులు కౌన్సిలర్ గా పోటీచే స్థానాలపై కూడా చర్చ దొరుకుతుంది జనరల్ మహిళలకు రిజర్వేషన్ అయిన ఆరో వార్డు నుంచి కాపా చంద్రకళ చేస్తారని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది ఎవరికైనా కేటాయిస్తే మూడో వార్డు లేదా ఐదో వార్డులో పోటీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది పువ్వాళ ఇందుమతి రాంపుడి రాజ్యలక్ష్మి 15వ వార్డులో ఉత్సాహం చూపుతున్నట్లు తెలుస్తోంది ముళ్ళపాటి విజయలక్ష్మి 13వ వార్డులో పోటీ చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం 12వ వార్డు నుంచి కొప్పురావూరు ప్రవళిక తో పాటు ఎడ్లపల్లి వనిజ పోటీ చేస్తారని చర్చ జరుగుతుంది. అయితే కాంగ్రెస్ అధిష్టానం ఆశీస్సులు ఎవరిపై ఉంటాయని విషయం ఉత్కంఠ గా మారింది

#### తెరపై అనూహ్య పరిణామాలు

వైరా మున్సిపల్ ఎన్నికలకు సమయంలో ఉండటంతో చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్లో తెరపై అనూహ్య పరిణామాలు వచ్చే అవకాశం ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి కాంగ్రెస్ పార్టీలో బలమైన ఓటు బ్యాంకు ఉన్న వర్గం వారు చైర్మన్ పదవి కోసం పట్టుబట్టే అవకాశం ఉంటుందని చర్చ జరుగుతోంది ఇదే జరిగితే తెరపైకి మరి కొంతమంది ఆశావాహులు పేర్లు వచ్చే అవకాశం కనిపిస్తోంది మరోవైపు కాంగ్రెస్ పార్టీ సిపిఎం టిడిపి తో పొత్తు పెట్టుకుని ఎందుకు ఆసక్తిగా ఉంది అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే సిపిఎం టిడిపి పార్టీలో చర్చలు జరిపినట్టు సమాచారం పొత్తులో భాగంగా సిపిఎం టిడిపి పార్టీలకు కాంగ్రెస్ పార్టీ కేటాయించే వార్డుల్లో రెబల్ అభ్యర్థులు బెడద ఉంటుందని కాంగ్రెస్ పార్టీ కొంతమంది నాయకులు అభిప్రాయం చెబుతున్నారు ఏది ఏమైనా వైరా మున్సిపాలిటీ ఎన్నికలవేళ చైర్మన్ పదవి తీవ్ర రాజకీయ ఉత్కంఠ రే పు తోంది

## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వద్ద బాపట్ల రూరల్ పోలీస్ ఔట్ పోస్ట్ ను ప్రారంభించిన బాపట్ల డి.ఎస్.పి గోగినేని రామాంజనేయులు





బాపట్ల నేటి శుభోదయ జనవరి 21: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల మెయిన్ గేట్ సమీపంలో పోలీస్ అవుట్ పోస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగినది . ఈ పోలీస్ ఔట్ పోస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల డి.ఎస్.పి రామాంజనేయులు హాజరై ఔట్ పోస్ట్ ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థల వద్ద పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయడం ద్వారా శాంతి భద్రతలు మెరుగుపడతాయని సమాజానికి చీడ పురుగు అయిన డ్రగ్ కల్చర్ కి దూరంగా ఉంటారని మరియు విద్యార్థులు నిర్భయంగా విద్యాభ్యాసం చేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు . బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు శ్రీ ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఔట్ పోస్ట్ ఏర్పాటుతో ట్రాఫిక్ నియంత్రణ , అల్లరి నివారణ మరియు అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పెరుగుతుందని చెప్పారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ మానవ నాగేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా మహిళా విద్యార్థులు భయం లేకుండా విద్యాభ్యాసం చేయడానికి ఈ పోలీస్ అవుట్ పోస్ట్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు,సెక్రటరీ మానం నాగేశ్వరావు బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఉమెన్ ఎస్సై అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

### - కలెక్టర్ వినోద్ కుమార్



బాపట్ల నేటి శుభోదయ జనవరి 21 : ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వానికి తావులేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్?కుమార్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం (పీజీఆర్?ఎస్) విభాగాన్ని ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పెండింగ్?లో ఉన్న అర్జీలను కలెక్టర్ పరిశీలించి, వాటి పరిష్కార విధానంపై సంబంధిత అధికారులతో చర్చించారు. అర్జీదారులతో నేరుగా ఫోన్?లో మాట్లాడి వారి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. పలు అర్జీలకు సంబంధించి మార్టూరు మండల ఎంఆర్?ఓతో పాటు ద్రోణదుల గ్రామ వీఆర్?ఓలతో ఫోన్?లో మాట్లాడి, అర్జీలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.ద్రోణదుల గ్రామానికి చెందిన ఒక అర్జీదారుడి సమస్యపై వీఆర్?ఓ రాంబాబుతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్జీదారుడికి సరైన సమయంలో సమాచారం ఇవ్వకపోవడం, నిర్ణీత గడువులో అర్జీని పరిష్కరించకపోవడంపై వివరణ కోరుతూ సంబంధిత వీఆర్?ఓకు షోకాజ్ నోటీసు జారీ చేశారు.ప్రజా ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి అర్జీని బాధ్యతతో పరిశీలించాలి అని అన్నారు.

## విద్యా సంస్థల పరిధిలో సిగరెట్లు అమ్మకం నేరం



### బాపట్ల పట్టణ సీఐ రాంబాబు
### 100 మీటర్ల లోపల స్కూల్స్, కాలేజీల పక్కన పొగాకు గుట్కా విక్రయం చట్టవిరుద్ధం

నేటి శుభోదయ జనవరి 21: ఈగల్ ఐజిపి ఆకే రవి కృష్ణ బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాలమేరకు బాపట్ల పట్టణం సూర్యలంక రోడ్డులో విద్యా సంస్థల సమీపంలో సిగిరెట్లు అమ్మకం చేస్తున్న దుకాణాలపై బాపట్ల ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ... బాపట్ల పట్టణంలోని విద్యా సంస్థల పరిధిలో నిబంధనలు అతిక్రమించి దుకాణాల్లో సిగిరెట్లు, పొగాకు సంబంధిత ఉత్పత్తులు విక్రయించేవారికి జరిమానా మరియు చట్టపరమైన చర్యలు తప్పవని బాపట్ల పట్టణ సీఐ రాంబాబు తెలిపారు. విద్యాలయాల చుట్టూ 100 గజాల దూరంలో సిగరెట్లు అమ్మకూడదని దుకాణదారుల యజమానులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలలో దూమపానం చేస్తే జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు.విద్యా సంస్థల పరిసరాలలో సిగిరెట్లు అమ్ముతున్న దుకాణదారులకు జరిమానా విధించారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల బిక్షం అలియాస్ (దాసు) కు అభినందనలు తెలిపిన పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్



నేటి శుభోదయ 21 జనవరి పల్నాడు జిల్లా మాచర్ల : విజయవాడలోని గాంధీనగర్ జింఖానా గ్రౌండ్ ప్రక్కన కందుకూరి కళ్యాణ మండపం నందు బుధవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల భిక్షం అలియాస్ దాస్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ పాల్గొని ఆయనను శాలవాలతో ఘనంగా సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గం నుండి మొట్ట మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ గా మేకలదాస్ కు పదవి రావటం సంతోషంగా ఉందని, గతంలో ఏపీ ఎమ్మార్పీఎస్ లో పనిచేసిన అనుభవంతో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ గా ఎస్సీల కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని ఎస్సీల కోసం ఆయన అందించిన సేవలను పార్టీ గుర్తించి ఆయనకు కూటమి ప్రభుత్వం ఈ పదవి ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో ఉన్న ఎస్సీల సంక్షేమం ,అభివృద్ధి కోసం పాటుపడాలని వారి హక్కులను కాపాడాలని, ఎస్సీల హక్కులకు ఎక్కడ భంగం కలిగిన వారికి అండగా ఉండి న్యాయం చేయాలన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను చేపట్టాలని కోరారు. అభినందనలు తెలియజేసిన వారిలో ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా కార్యదర్శి కందుకూరి రమేష్ ఉన్నారు

## కాలంలో జారిపడ్డ పిల్లవాడిని రెస్క్యూ టీం ద్వారా గాలింపు చర్యలు చేపట్టిన రెవెన్యూ అధికారులు



బాపట్ల నేటి శుభోదయ జనవరి 21 : బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామ నివాసి మిక్కిలి శరత్ బాబు గ్రామంలోని క్రిష్ట కాలువలో జారిపడిన ఘటన చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో బాపట్ల ఆర్డీవో గ్లోరియా మరియు మండల తాసిల్దార్ షేక్ సలీమా ఆధ్వర్యంలో రెస్క్యూ టీం బృందాలను కాలువ వద్దకు పిలిపించి గాలింపు చర్యలు చేపట్టారు.

## క్రీడల ప్రోత్సాహానికే సీఎం కప్

### సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు,పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్
### పెంజర్ల లో ఘనంగా సీఎం కప్ ప్రారంభం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 21 : క్రీడాకారులను ప్రోత్సహించి క్రీడల్లో వారి ప్రతిభను వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్?- క్రీడా పోటీలను నిర్వహించిందని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు,పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ అన్నారు. బుధవారం కొత్తూరు మండలంలోని పెంజర్ల ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన సీఎం కప్? క్రీడలను సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువకులు, మహిళలు, చిన్నారులకు క్రీడా అవకాశాలను కల్పించడం ఈ క్రీడల ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు.చదువుతో పాటు క్రీడలు ఉంటే శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు నాయకత్వ లక్షణాలు,టీమ్ వర్క్ గురించి నేర్చుకుంటారని క్రీడాకారులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘుపతి రెడ్డి,పిడి టీచర్ మోనాలిసా, దేశాల జైపాల్,మహబూబ్, హనుమంత్,హై స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కమిషనర్ సాబ్ మా గోసలు చూడండి

### తాగునీటి సమస్యను పరిష్కరించాలి

### ఏడాది పాటు నీళ్లు లేక తీవ్రఅవస్థలు పడుతున్న భరత్ నగర్ కాలనీవాసులు

### మున్సిపల్ కమిషనర్ బాలాజీకి నీటి సమస్యను పరిష్కరించాలని భరత్ నగర్ కాలనీవాసులు వినతి పత్రం అందజేత

### 10% ల్యాండ్ లో వాటర్ ట్యాంకును నిర్మించాలి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి జనవరి 21 : తాగునీటి సమస్యకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకున్న వారే లేకుండా పోయాడని,వెంటనే సమస్య పరిష్కరించాలని భరత్ నగర్ కాలనీవాసులు డిమాండ్? చేశారు. వివరాలకు వెళితే..కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ భరత్ నగర్ కాలనీ ప్రజలు ఏడాదిపాటు నీళ్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఈ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు ఇంటింటికి తిరిగి సంతకాలు సేకరించి మున్సిపల్ కమిషనర్ బాలాజీని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ..దాదాపు ఏడాది పాటు తాగు నీరు సరఫరా చేసే పైపులు రోడ్డు పనుల్లో ధ్వంసం అయ్యాయని తెలిపారు. రోడ్డు పూర్తయిన కూడా నీళ్లు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ గారు స్పందించి మా కాలనీకి 10% లో వాటర్ ట్యాంక్ నిర్మించాలని కాలనీవాసులు కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో రూప్సింగ్, యాదగిరి,శ్రీను,లక్ష్మణ్,సురేష్, ప్రభు,రాజశేఖర్,శ్రీకృష్ణ, రాజేందర్ రెడ్డి,సుమన్,తేజ,తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం పోలీస్ ఫ్యూచర్ సిటీ కమిషనర్ ఆధ్వర్యంలో

### పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం.

### ఇబ్రహీంపట్నం సిఐ మహేందర్ రెడ్డి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 21: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అందరిని శాస్త్ర గార్డెన్లో మానసిక వికాసం స్ఫూర్తి కార్యక్రమానికి హాజరైన సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఈరోజు నేటి విద్యార్థులే రేపటి పౌరులు అవుతారని ఆలోచనతో పిల్లలతో చిన్నారులతో పదవ తరగతి విద్యార్థులతో నిర్వహిస్తున్నాము వీళ్లు పెద్ద ఎత్తున చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకున్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో ఫస్ట్ ర్యాంక్ వాళ్లకి 10000 సెకండ్ ర్యాంకు వాళ్లకి 9000 చొప్పున





పెద్ద మనసుతో ఇబ్రహీంపట్నం సిఐ తెలిపారు. విద్యాధికారులు ఎంఈఓ అదేవిధంగా ఈ కార్యక్రమానికి పేద విద్యార్థుల్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుకు పిలుపునివ్వగానే టీచర్లు అంత సహకరించినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలుపుతున్నాము ముఖ్యంగా మండల విద్యాధికారి ఈ కార్యక్రమానికి సహకరించినందుకు సంబంధిత హెడ్మాస్టర్లు టీచర్లు సహకరించారు. అదేవిధంగా పోలీస్ సిబ్బంది ఎస? రామకృష్ణ కానిస్టేబుల్స్ మిగతా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ సిబ్బంది సహకరించినందుకు ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో తదితర టీచర్లు ఇబ్రహీంపట్నం మండల్ కు సంబంధించిన హెడ్మాస్టర్లు పోలీస్ సిబ్బందికి అనేక విధాలుగా వాళ్ల సేవల్ని కొనియాడారు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు అని అన్నారు.

### వాటర్ సర్వీస్ సెంటర్ అగ్నిప్రమాదానికి గురి

# ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం అంతారం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ కార్యకర్త నగేష్ తలకొండపల్లి ఎక్స్ రోడ్డులో లారీ, కారు మరియు బైకు వాటర్ సర్వీస్ సెంటర్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు. అకస్మాత్తుగా మంగళవారం రాత్రి షార్ట్ సర్క్యూట్తో అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోవడం జరిగింది.సుమారు 3.5 లక్షల విలువైన సామగ్రి కాలిపోయింది. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రమాద స్థలాన్ని పరిశీలించి మండల ఎమ్మార్వోతో మాట్లాడి తక్షణం పరిశీలించి ప్రభుత్వం తరపున సహాయం అందిచాలని సూచించారు.తక్షణ ఆర్థిక సహాయం 5,000/-అందించారు.కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్,యాట నర్సింహా మండల ముఖ్య నాయకులు పార్గొన్నారు.

## తెలంగాణ ఆదర్శ పాఠశాల పాలమాకుల డబ్ల్యూ ఓ డబ్ల్యూ (వెల్ బేరింగ్ ఆఫ్ ప్రెస్ట్)కార్యక్రమనికి గవర్నర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం:ప్రిన్సిపల్ రజనీకుమారి




రాజేంద్ర నగర్,జనవరి 21 (నీటి శుభోదయ):తెలంగాణ ఆదర్శ పాఠశాల పాలమాకుల డబ్ల్యూ ఓ డబ్ల్యూ(వెల్ బేరింగ్ ఆఫ్ ప్రెస్ట్)కార్యక్రమ నిర్వహణలో ప్రథమ బహుమతి సాధించి విద్యాలయాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు.డబ్ల్యూ ఓ డబ్ల్యూ లో భాగంగా పాఠశాల విద్యార్థిని దీక్షిత సెకండ్ రన్నరప్ గా నిలిచిందన్నారు.ఈ సందర్భంగా రవీంద్రభారతిలో జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్రగవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా పాఠశాల ప్రిన్సిపల్ రజనీకుమారి బహుమతి అందుకోవడం గర్వకారణం అన్నారు.ఈ విజయానికి కారణమైన విద్యార్థులకు అంకితభావంతో కృషి చేసిన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులకు,పాఠశాల ప్రిన్సిపాల్ రజనీ కుమారి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.ఐటిసి వారి సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

## బాపట్ల డి.ఎస్.పి రామాంజనేయులు డిఎస్పీగావిధులు నిర్వహిస్తు అడిషనల్ ఎస్పీగా పదోన్నత పొందటంతో శుభాకాంక్షలు తెలిపిన బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ మెంబర్స్



బాపట్ల నేటి శుభోదయ జనవరి 21: బాపట్ల డిఎస్పీగా విధులు నిర్వహిస్తూ అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది విజయవాడ ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టబోతున్న గోగినేని రామాంజనేయులు గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి సన్మానిస్తున్న మీడియా మిత్రులు.

## నేటి శుభోదయ దినపత్రిక క్యాలెండర్ ను సుప్రజా హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ షిగా విజయ్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభం:ఎడిటర్ గోంగూర శ్రీనివాస్

నాగోల్,జనవరి 21 (నేటి శుభోదయ):ఆరోగ్య సంరక్షణకు సుప్రజ హాస్పటల్ ప్రజలకు అందిస్తున్న సేవలు అమోగం అని నేటి శుభోదయ దినపత్రిక ఎడిటర్ గోంగూర శ్రీనివాస్ తెలిపారు. బుధవారం నేటి శుభోదయ దినపత్రికను సుప్రజ హాస్పటల్(ఏ



యూనిట్ అఫ్ దంతురి (గ్రూప్ హాస్పిటల్స్)మేనేజింగ్ డైరెక్టర్ షిగా విజయ్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషకరమైన విషయమని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అనతి కాలంలోనే పేద మధ్య తరగతి అనే



తారతమ్యం లేకుండా ప్రజారోగ్యం కోసం మల్టీ స్పెషల్ ఆరోగ్య సంరక్షణకు సప్రజ హాస్పటల్ సిబ్బంది అనేక సేవలందించడం జరుగుతుందన్నారు.ప్రతి జర్నలిస్టులకు ప్రత్యేక రాయితీతో వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని సుప్రజ హాస్పటల్(ఏ యూనిట్ అఫ్ దంతురి (గ్రూప్ హాస్పిటల్స్)మేనేజింగ్ డైరెక్టర్ షిగా విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు.అంతేకాకుండా ప్రతి ఒక్కరు నాగోల్ లోని సుప్రజా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి విచ్చేసి తమ ఆరోగ్యని మెరుగుపరుచుకునేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సతీష్-జనరల్ మేనేజర్,షిగా అజయ్ కుమార్ గౌడ్-





జనరల్ మేనేజర్ (కార్పొరేట్స్),మనోజ్ కుమార్-అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (కార్పొరేట్స్),అల్లు శ్రీనివాస్, అలేఖ్య స్పేస్ వనం వెంకటేష్,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ ను బర్తరఫ్ చేసేలా కార్యాచరణ చేపట్టాలే...

### మోసాన్ని కప్పి పుచ్చుకునేందుకే హరీష్?రావుకు నోటీసులు దావోస్?లో గురుశిష్యుల కుట్రలను యువత గమనిస్తోంది టీబీజికేఎస్..బీఆర్ఎస్ సంయుక్తంగా పోరాటం చేస్తం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్?



మంథని/రామగుండం, జనవరి-21 నేటి శుభోదయ: బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే కాంగ్రెస్? ప్రభుత్వాన్ని బర్త్?రఫ్? చేసేలా కార్యాచరణ చేపట్టాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట



మధూకర్? డిమాండ్? చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు సింగరేణి టెండర్లలో సైట్ విజిట్ నిబంధన పేరుతో కోట్ల రూపాయల బొగ్గు కుంభకోణానికి పాల్పడి సింగరేణిని కొల్లగొడుతున్న కాంగ్రెస్ నేతల అవినీతిని ఎండగడుతూ ఆర్జీ -3 జీఎం కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో టీబీజీకేస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆర్జీ 3 జీఎంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాడు ప్రభుత్వం టెండర్లు రద్దు చేసిందంటే అందులో మోసం ఉందని నిర్ధారణ అయిందని, ఇక విచారణ అవసరంలేదన్నారు. టెండర్ల విషయంలో జరిగిన మోసాన్ని కప్పిపుచ్చుకునేందుకు మాజీమంత్రి హరీష్?రావుకు నోటీసులు ఇచ్చి విచారణ పేరుతో మభ్యపెట్టే ప్రయత్నాలను, కాంగ్రెస్? డైవర్షన్? పొలిటిక్స్?ను యావత్? ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీఆర్?ఎస్? పార్టీ అంటేనే తెలంగాణ రాష్ట్ర ప్రజల పార్టీ అని ప్రజల కోసమే పార్టీ ఉంటుందనే విషయాన్ని గుర్తించాలన్నారు. హరీష్?రావుకు నోటీసులు ఇస్తే జంకిపోతారని అనుకుంటున్నారేమో కానీ బీఆర్?ఎస్?శ్రేణులు ఉవ్వెత్తున ఎగిసిపడి ఈ సింగరేణి సంస్థను కాపాడుకుంటున్నారు. తెలంగాణ ఆవిర్భావంలో సింగరేణిది సింహ బాగం ఉందని ప్రజల అర్థం చేసుకున్నారని, వేల కోట్లు సంపాదించుకున్న విషయం ప్రజలకు తెలుసునని ఇక దోపిడికి పాల్పడితే ఉపేక్షించమన్నారు. బీఆర్?ఎస్? పార్టీ జెండాలు కూలుస్తం,..గద్దెలను కూల్చివేస్తం పార్టీశ్రేణులను ఇబ్బందులకు గురి చేస్తమంటూ రేవంత్?రెడ్డి పిచ్చికూతలు కూస్తే ఎవరు భయపడరన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పట్టిన చీడ చెదలు అయిన తెలుగుదేశం పార్టీని మళ్లీ తీసుకురావాలని దావోస్?లో గురుశిష్యుల కార్యాచరణ కుట్రలను యువత గమనిస్తూనే ఉన్నారన్నారు. టీబీజీకేఎస్?, బీఆర్?ఎస్? సంయుక్తంగా పోరాటం చేసి సంస్థను కాపాడుకుంటామని, ఇప్పటికే సింగరేణి కార్మికులకు అనేక ఆశలు ఆరు గ్యారెంటీల పేరుతోమోసం చేశారన్నారు. సింగరేణి డబ్బులను దుబారా ఖర్చులకు వెచ్చిస్తే ఉపేక్షించేది లేదని, సైట్? విజిట్?ద్వారా వేల కోట్లు కొల్లగొట్టాలనే కుట్రను వీడాలని ఆయన ఈ సందర్భంగా హితవు పలికారు.

## చెక్కులు పంపిణీ చేసిన తుమ్మల యుగంధర్




ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం నగరంలో గల 15వ డివిజన్లో గల అల్లిపురం పుట్టకోట కొత్తగూడెం గ్రామాలలో సీఎంఆర?ఫ్ చెక్కులను బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావూరి సైదాబాబు, తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ తిమ్మాపూర్ ప్రజల కష్టాలు తీరనున్నాయి

### ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ కళ నెరవేరింది

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాశం కృష్ణ, స్టేషన్ తిమ్మాపూర్ గ్రామస్తులు

### రైల్వే ఏజీఎం కోట్ల విజయకుమార్,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నకు ప్రత్యేక శుభాకాంక్షలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 21 : స్టేషన్ తిమ్మాపూర్ ప్రజల కష్టాలు తీరనున్నాయి.. వివరాలకు వెళ్తే కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ తిమ్మాపూర్ ప్రజలకు రైల్వే ట్రాక్ వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.అయితే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న సహకారంతో స్టేషన్ తిమ్మాపూర్ ప్రజలకు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ను ఏర్పాటు చేయాలని రైల్వే ఏజీఎం కోట్ల విజయకుమార్ కోరగా వెంటనే సాంక్షన్ చేయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాశం కృష్ణ మాట్లాడుతూ.. ఫిబ్రవరిలో టెండర్ వేయించి ఏప్రిల్ లో పనులు ప్రారంభిస్తామని ఏజీఎం విజయ్ కుమార్ తెలిపినట్లు ఆయన మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా స్టేషన్ తిమ్మాపూర్ ప్రజల తరఫున ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఏజీఎం ను కలిసిన వారిలో సిహెచ్ సురేష్, అబ్దుల్ గని,బేరి శ్రీనివాస్,ఇరిగిజ జగన్, పాశం మల్లేష్,అన్నపురం రమేష్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## సివరెజ్ పైపు లైన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

### ప్రజా సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యం:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్,జనవరి 21(నేటి శుభోదయ):నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.హైదర్ గూడ డివిజన్ లో సుమారు16 లక్షల రూపాయలతో చేపట్టే సివరెజ్ పైపు లైన్ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్థానిక కార్పొరేట్ సంగీత తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నిర్మాణ పనులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.డివిజన్ లలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజా సమస్యల పరిష్కారంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,మహేష్,ప్రవీణ్ రెడ్డి,మహేందర్,మ్యాడం రమేష్,కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.



## అధ్యాపకులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

### యోగివేమన యూనివర్సిటీ వీసి రాజశేఖర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యార్థులు మెరుగైన బోధనలు పొందాలంటే అధ్యాపకులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని యోగి వేమన యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ , కవిత మెమోరియల్ డిగ్రీ



కళాశాల అటానమస్ గవర్నింగ్ బాడీ సభ్యులు ప్రొఫెసర్ బి.రాజశేఖర్ స్పష్టం చేశారు. బుధవారం నగరంలోని కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలను (అటానమస్) సందర్శించారు. అధ్యాపకులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవడం వల్ల విద్యార్థులకు సులువుగా బోధనలను చెప్పే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. దీని ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. అధ్యాపకుల ద్వారానే విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని దీనిపై అధ్యాపకులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె.వి.రమణారావు మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతరం శ్రమించే విధానాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం కళాశాలలో ఉన్న ఏర్పాట్లపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు వైస్ ఛాన్స్ లర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. సి.హెచ్. ఆంజనేయులు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్.యం.రంగారావు, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ అజయ్ కుమార్ చైతన్య, వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసొస్తవాల్లో పాల్గొన్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 21 నేటి శుభోదయ: రోడ్డు మాసోత్తవాల్లో భాగంగా బుధవారం నాగారంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ,టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని,మద్యం సేవించి వాహనాలు నడప రాదని,పిల్లలకు బైకులు ఇవ్వకూడదని,ప్రతి ద్విచక్ర వాహన దారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,రాంగ్ రూట్?లో వాహనాలు నడపకూడదని,వేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడపరాదు అని చెప్పారు.అలాగే,ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని,ప్రతి వ్యక్తి రోడ్డు భద్రత నియమాలను పాటించడం అత్యంత అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కె.నాగేష్ రెడ్డి,నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,నూడా ఛైర్మన్ కేశ వేణు,రాష్ట్ర వ్యవసాయ రైతు కమీషన్ సభ్యుడు గడుగు గంగాధర్,యువజన నాయకుడు విపుల్ గౌడ్,ఆర్టిఏ సభ్యుడు రాజా నరెంధర్ గౌడ్,డిటిఓ జె.ఉమా మహేశ్వర రావు,ఎంవిఐ బి.కిరణ్ కుమార్, ఏఎంవిఐకె.శృతి,ఏవోప్రహ్లాద్‌రావు,సిబ్బంది,డ్రైవర్లు,దరఖాస్తుదారులు,పోలీసులు ప్రజలు పాల్గొన్నారు.

## ఫుట్ ఓవర్ బ్రిడ్జి కళ నెరవేర్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు

### కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 21: స్టేషన్ తిమ్మాపూర్ ప్రజలకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి కళ నెరవేర్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్నకు కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా పోరాడుతున్న తిమ్మాపూర్ స్టేషన్ ప్రజల కష్టానికి చూసిన ఎమ్మెల్యే శంకరన్న వెంబడి సాంక్షన్ చేయించినందుకు స్టేషన్ తిమ్మాపూర్ ప్రజల తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

## సీఎంయూ సహకారంతో ఎస్ఆర్ఎంలో కృత్రిమ మేధ

### దశల వారీగా ఏఐ టెక్నాలజీ అభివృద్ధికి చర్యలు

### మీడియా సమావేశంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్




మంగళగిరి నేటి శుభోదయం జనవరి 21: ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ వంటి సాంకేతికతల వినియోగం పెరుగుతోంది. అన్ని రంగాల్లోనూ ఏఐ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏఐ ఇనిస్టిట్యూట్ ను ఏర్పాటు చేసి టెక్నాలజీ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని ఏపీ ఎస?ర్.ఎం. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆనార్య సిహెచ్ . సతోష్ కుమార్ పేర్కొన్నారు. ఏఐకి కేంద్రబందువుగా మారిన కార్నెగీ మెలన్ యూనివర్సిటీ (యూఎస్)లో ఎస్ఆర్ఎం వర్సిటీకి చెందిన నలుగురు ప్రొఫెసర్లు ఆరు నెలల పాటు శిక్షణా తరగతులకు హాజరయ్యారు. వీరితో కలిసి వైస్ ఛాన్సలర్ సతీష్ కుమార్ బుధవారం మీడియాతో మాట్లాడారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో ఏఐ వినియోగం ఇప్పటికే విస్తృతమైంది. ఈ సాంకేతిక వినియోగం సాఫ్ట్వేర్ కంపెనీ లకే పరిమితం కాదు. ఇంజనీరింగ్, బ్యాంకింగ్, ప్రభుత్వ సేవలు.... ఇలా అన్ని రంగాలూ దీన్ని వినియోగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏఐ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని వైస్ ఛాన్సలర్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా బోధనా నిపుణులను నియమించుకునే ప్రక్రియ మొదలు పెట్టడమే కాకుండా ఏఐ సేవలను విస్తృత పరిచే మౌలిక సదుపాయాలను వర్సిటీలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ నుంచి సీఎంయూకు వెళ్లి వచ్చిన ప్రొఫెసర్ నవీన్ కుమార్, డాక్టర్ సలేటి సుమలత, డాక్టర్ ఆషు అబ్దుల్, డాక్టర్ సునీల్ చిన్నదొరైలు కార్నెగీ మెలన్ యూనివర్సిటీలో తాము గుర్తించిన టెక్నాలజీ అభివృద్ధి అంశాలను వివరించారు. అక్కడి యూనివర్సిటీలో అమల్లో ఉన్న బోధనా పద్ధతులు, పాఠ్యప్రణాళిక, లేబోరేటరీలు, పరిశోధనల తీరును, వాటికి లభిస్తోన్న ప్రోత్సహకాలను వివరించారు. ఏఐ తో కొనసాగే రోబోటిక్స్, కోడింగ్, క్లౌడ్ కంప్యూటింగ్ తరగతుల గురించి వివరించారు. అంతర్జాతీయంగా పరిశీలిస్తే ఏఐలో టాప్ 2 లో ఉన్న యూనివర్సిటీ కార్నెగీ మెలన్ యూనివర్సిటీ. ఈ యూనివర్సిటీ క్యూఎస్ ర్యాంకింగ్ లోనూ రెండోస్థానంలో ఉందని, అక్కడి బోధనా పద్ధతులు, పరిశోధనల ప్రక్రియను ఏపీ ఎస్ఆర్ఎం లో అమలు సర్పాల్సి ఉందని వీరు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిత్ థాపా, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ సీవీ టామి, డాక్టర్ జితిన్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు అవగాహన కల్పించిన సీఐ ఆర్ శ్రీనివాసులు



యాడికి జనవరి 21 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండలంలోని పెద్ద పేట గ్రామంలో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై హెల్మెట్ వాడకంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని యాడికి సిఐఆర్ శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా వాహనదారులతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, ప్రాణ రక్షణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించడం తప్పనిసరి అని తెలిపారు. హెల్మెట్/సీటు బెల్ట్ ధరించడం, వేగ పరిమితులు పాటించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం, మొబైల్ ఫోన్ వాడకపోవడం, సిగ్నల్స్ మరియు జీబ్రా క్రాసింగ్ వద్ద జాగ్రత్తగా ఉండటం వంటి నియమాలు సురక్షిత ప్రయాణానికి తోడ్పడతాయని వాహనదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, యాడికి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది..

## జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాణాధికారికి పిఆర్టియు ఆధర్యంలో వినతిపత్రం



ఖమ్మం, నేటి శుభోదయ ::: పిఆర్టియు ఖమ్మంజిల్లా ఉపాధ్యాయు లకు సంబంధిన జిపిఎఫ్ అకౌంట్స్ అప్డేట్ చేయించుట , 317 ట్రాన్స్ఫర్ అయిన వారికి వారి అమౌంట్ ను అప్డేట్ చేసి ట్రాన్స్ఫర్ సంబంధిత జిల్లా ల కు పంపించడం . జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ , జిపిఎఫ్ లోన్స్ మంజూరీ చేసి సకాలంలో ఛేక్యూస్ ఈ - కుబేర కు పంపించాలని కోరుతూ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాణాధికారికి పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు , జిల్లా ఉపాధ్యక్షులు టి.రత్న కుమార్ లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది .

## మహాశివరాత్రికి పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు చేయాలని వినతి:మోండ్ర నర్సింహా



**రాజేంద్రనగర్,జనవరి 21(నేటి శుభోదయ):మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని రాంబాగ్ లోని చిన్న అనంతగిరి శివాలయములో 14-02-2026 నుండి16-02-2026 వరకు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని రాజేంద్రనగర్ ఏ.సి.పి.శ్రీనివాస్ శ్రీప్రణవ భక్త సమాజము అధ్యక్షులు మోండ్ర నర్సింహా,ఉపాధ్యక్షులు బర్ల మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్,ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి,ప్రచార కార్యదర్శి సాబాధ విజయ్ కుమార్,సుదర్శన్ ప్రసాద్ తివారికి వినతి పత్రం అందజేశారు.**

## మంథని చరిత్రను రూపుమాపే ప్రయత్నం చేస్తున్న దుద్దిళ్ల శ్రీధర్

### సొంత కుటుంబంపేరు కోసం కోట్ల నిధులు వృధా చేస్తుండు
### చరిత్రను కాపాడాలంటూ మేధావులకు లేఖలు రాస్తున్నా
### నిలదీయకపోతే మంథని మూలాలను మట్టిలో కలిపేస్తడు
### రూపురేఖలుమార్చి తండ్రి పేరు పెట్టాలని కుట్ర చేస్తుండు
### అన్యాయాలను అక్రమాలను నిలదీయకపోతే చరిత్ర క్షమించదు
### తమ హాయాంలో ఇబ్బందుల్లేకుండా అభివృద్ధి చేశాం
### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్?



మంథని, జనవరి -21, నేటిశుభోదయ: మన పూర్వీకులు పొందుపర్చిన మంథని పట్టణాన్ని ధ్వంసం చేసి చరిత్రను రూపుమాపేందుకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్? శ్రీకారం చుట్టారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్? పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ తాత ముత్తాతల కాలం నుంచి మంథనికి ఒక చరిత్ర ఉందని ఆ రోజుల్లోనే ఏది ఎక్కడ ఉండాలో ఆలోచన చేసి పొందుపర్చిండ్లని తెలిపారు. మంథని పట్టణ పరిధి అబాదీ స్థలంలో ఉందని పరిధి దాటితేనే రెవెన్యూ స్థలం మొదలవుతుందన్నారు.ఆనాడు టౌన్? మున్సిపాలిటిగా ఉన్న సమయంలో చైర్మన్?గా సువర్ణ చంటయ్య, ప్రభాకర్?రెడ్డి, ఎమ్మెల్యేగా గులుకోట శ్రీరాములు ఉండేవారని, అలాంటి గ్రామాన్ని పూర్తిగా అస్తవ్యస్తం చేసే విధంగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్? తన సొంత కుటుంబం పేరు కోసం ఆయన తండ్రి పేరు పెట్టుకోవడానికి వందల కోట్లను వృధా చేస్తూ మంథని చరిత్రను మట్టిలో కలుపే ప్రయత్నం ప్రారంభించారని అన్నారు. అయితే ఎమ్మెల్యే ప్రయత్నాలను, కుట్రలను అరికట్టాల్సిన బాధ్యత ఈ మట్టిలో పుట్టిన ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈనాడు మున్సిపాలిటీని తీసేసి పక్కకు కదుతాండ్లని, ప్రస్తుతం మున్సిపాలిటి కార్యాలయానికి వెళ్లకుండా అన్నీ ఆన్?లైన్?లోనే చేసుకుంటున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చరిత్ర ఉన్న మున్సిపాలిటీని అక్కడి నుంచి తొలగించడం, సివిల్? ఆస్పత్రిని చెరువులో నిర్మించడం, జడ్జిల క్వాటర్లనుకూలగొట్టడం,ఆర్?అండ్?బీ గెస్ట్? హౌస్?ను ఎక్కడో నిర్మించడంపై ఆయన అసహానం వ్యక్తం చేశారు. మంథనిలో ఉన్న మా చరిత్రను చెడిపేసి దుద్దిళ్ల కుటుంబ చరిత్రను రాసుకోవడానికి ఇవ్వాల చరిత్ర కల మంథనిని రూపుమాపుతున్నాడని ఆయన విమర్శించారు. ఈ విషయంలో పట్టణంలో ఉన్న మేధావులకు లెటర్లు రాస్తున్నట్లు ఆయన చెప్పారు. నూతనంగా రింగ్?రోడ్? నిర్మాణం చేపట్టి దానికి శ్రీపాద రింగ్?రోడ్? అనిపేరు పెట్టిండ్లని, దానితో ఎవరికి అవసరం ఉంటదో ఎవరికి ప్రయోజనం చేకూర్చుతుందో అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సు ఉచితంతో వ్యాపారాలు క్షీణించి పోయి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో ఈ రింగ్?రోడ్?తో ఇంకా ప్రమాదం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. మంథని ప్రజలు, సీనియర్? సిటిజన్లు నోరు మెదక పోతే మంథని చరిత్రను మట్టిలోకలుపతారని, ఎంతసేపు తన తండ్రి పేరు పెట్టుకోవాలని ఆలోచన చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్? తండ్రికి ఒక చరిత్ర లేదని, ఒక ఊరును పొందుపర్చలేదు... ట్యాంక్? కట్టలేదు ఆకలి తీర్చడానికి ఇండస్ట్రీ ఫ్యాక్టరీ కంపెనీ పెట్టలేదు అయినా వాళ్ల తండ్రి పేరు మాకు ఎందుకు ఆపాదించే ప్రయత్నం చేస్తున్నడో అర్థం కావడం లేదన్నారు. తాను మంథనిలో ఉన్న మేధావులు, సీనియర్? సిటిజన్?లైన గంగాధర్? సార్?, సీనియర్? న్యాయవాది సువర్ణ చంద్రశేఖర్?, నాటి టౌన్? మున్సిపాలిటి చైర్మన్? మాదాటి ప్రభాకర్?రెడ్డి, సీనియర్? నాయకులు కొండపాక సత్య ప్రకాశ్? అడ్వకేట్? ప్రభాకర్?రెడ్డి, గంగాశంకర్?, వార్డు మెంబర్?గా పని చేసిన అట్టెం మల్లయ్య, తాటి బుచ్చయ్య, రిటైర్డ్? అధికారి కుక్కడపు రామయ్య, పత్రికారంగంలో సీనియర్? పాత్రికేయులు కొమురోజు మారుతి, సీనియర్? న్యాయవాది అవధానుల రమేష్?బాబు, లైన్?గడ్డలో ఉన్న రిటైర్డ్? ఉద్యోగి బాబాయ్?, వార్డు మెంబర్?గా పని చేసిన పినగాని రాజమల్లుకు స్వయంగా తమ నాయకులు కలిసి లేఖలు అందిస్తారని తెలిపారు.మంథని చరిత్ర గురించి దుద్దిళ్ల శ్రీధర్?ను నిలదీయకపోతే మన మూలాలు తీసిపారేస్తూ వందల కోట్లు వృధా చేస్తూ స్థలాలను వృధా చేస్తాడన్నారు. తాజాగా ఆర్?అండ్?బీ, ఐబీ కార్యాలయాలు లేకుండా చేసిండన్నారు. ఆనాడు తమ హాయాంలోమంథని అభివృద్దిలో ఎవరికి ఇబ్బంది పెట్టలేదని, రింగ్?రోడ్డు నిర్మాణంలోఒక్క ఇల్లు పోకుండా నిర్మించామన్నారు. గ్రౌండ్?ను తీర్చిదిద్దామని, ఇంటర్నేషనల్? స్థాయిలో చేయాలనే ఆలోచనతో ప్లాట్? ఫాంలు తయారు చేశామన్నారు.బర్రెకుంటను తీసేసి స్టేడియం చేయాలని ఆనాడు ఇదే ఎమ్మెల్యే చూస్తే బర్రెకుంట కాదని అంబేద్కర్? నగర్? కుంట అని దానిని అభివృద్ధి చేసేందుకు బన్నెచెరువుకు లింక్? చేసి నీళ్లను తీసుకువచ్చినట్లు తెలిపారు. కూచిరాజ్?పల్లి గొల్లగూడెం బోయిన్?పేటను అభివృద్ధి చేయాలని చూశామన్నారు. ఇప్పుడు మంథని గ్రామ రూపురేఖలు లేకుండా పట్టణాన్ని ధ్వసం చేయాలని చూస్తున్నాడని, 80ఏండ్ల పైబడి ప్రజాజీవితంలో ఉద్యోగ రంగంలో పని చేసి అనుభవం ఉన్న వాళ్లు స్పందించాలన్నారు. మనం నోరు విప్పకపోతే మంథని పేరును దుద్దిళ్ల శ్రీపాద పేరు పెట్టే ప్రమాదం ఉందని, అన్యాయాలను అక్రమాలను నిలదీయకపోతే చరిత్ర క్షమించదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో శంకర్ లాల్, శంకర్ గౌడ్, కుమార్, శ్రీనివాస్ యాదవ్, రాజు గౌడ్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రతకు పకడ్బందీ చర్యలు

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### విద్యాసంస్థలు పిల్లల భద్రతకు అన్ని భద్రతా ప్రమాణాలు పాటించాలి
### సాంకేతిక లోపాలు ఉన్న ఫిట్?నెస్ సర్టిఫికెట్ లేని బస్సులను అనుమతించవద్దు
### రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణాశాఖ అధికారులు చేపడుతున్న చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని, విద్యాసంస్థలు రవాణా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా చేపడుతున్న చర్యలపై రవాణా శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, జాతీయ రోడ్డు భద్రతా మాసం--2026లో భాగంగా, రవాణా శాఖ హన్మకొండ డిప్యూటీ ట్రాన్స్?పోర్ట్ కమిషనర్ జి. సురేష్ రెడ్డి, రవాణాశాఖ కమిషనరేట్ డిప్యూటీ ట్రాన్స్?పోర్ట్ కమిషనర్ అఫ్రిన్ సిద్దిఖీ లు కలెక్టర్ కు రోడ్డు భద్రతా కార్యక్రమాలపై వివరాలు కలెక్టర్ కు సమర్పించారు. ఇటీవల పెనుబల్లిలో జరిగిన పాఠశాల బస్సు ప్రమాదం నేపథ్యంలో, జిల్లాలోని అన్ని విద్యాసంస్థల బస్సులు తప్పనిసరిగా రీ--ఇన్?స్పెక్షన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొత్తం 764 విద్యాసంస్థల బస్సుల రీ--ఇన్?స్పెక్షన్ చేపట్టామని, సత్తుపల్లి యూనిట్ కార్యాలయం పరిధిలో 153 బస్సులకు గాను 146 బస్సుల రీ--ఇన్?స్పెక్షన్ పూర్తి చేశామని, వైరా యూనిట్ కార్యాలయం పరిధిలో 135 బస్సుల్లో 133 బస్సుల తనిఖీలు పూర్తి కాగా, ఒక బస్సు మరమ్మతుల కారణంగా పెండింగ్?లో ఉందని తెలిపారు. ఖమ్మం పరిధిలో 484 బస్సుల్లో 320 బస్సుల రీ--ఇన్?స్పెక్షన్ పూర్తయినట్లు, మిగిలిన 120 బస్సుల పరిశీలనను త్వరలో పూర్తిచేయనున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. కొన్ని బస్సులకు ఫిట్?నెస్ సర్టిఫికెట్ లేకపోవడం, ఇంజిన్ సమస్యలు, వాహన వినియోగంలో లేనివిగా గుర్తించడంతో సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పిల్లల ప్రాణ భద్రత అత్యంత ముఖ్యమైనది, విద్యాసంస్థల బస్సులు రోడ్డు భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రవాణా శాఖ ప్రత్యేక ఎన్?ఫోర్స్?మెంట్ డ్రైవ్?లను కొనసాగిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల జరిగిన పాఠశాల బస్సు ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని, ఖమ్మం జిల్లాలోని అన్ని విద్యాసంస్థల బస్సులపై ప్రత్యేక రీ--ఇన్?స్పెక్షన్ చేపట్టామని అన్నారు. లోపాలు గుర్తించిన వాహన యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసి, లోపాలు సరిచేసే వరకు బస్సులను అనుమతించమని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, విద్యాసంస్థల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత విషయంలో జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, ప్రత్యేక ఎన్?ఫోర్స్?మెంట్ డ్రైవ్?లను కొనసాగిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆకస్మిక తనిఖీలు చేపట్టి, నిబంధనల ఉల్లంఘనలకు కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి జగదీష్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, అధికారులు, తదితరులు వున్నారు.

## కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.






రాజేంద్రనగర్,జనవరి21(నేటి శుభోదయ):గండిపేట్ మండల్ ఖానాపూర్ గ్రామంలో కమ్యూనిటీ హాల్ లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం చేశారు.మొత్తం లబ్ధిదారులు 50మంది మొత్తం విలువ రూ 50లక్షల 5800వేల ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.పేదింటి యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలు ఎంతో లబ్ధిచేకూరుస్తున్నాయన్నారు.కార్యక్రమంలో మండల తహసిల్దార్ సిబ్బంది స్థానిక నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రెవెన్యూ శాఖలో 16 మందికి ఐఏఎస్ గా పదోన్నతి

హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న 16 మంది అధికారులను కన్ఫర్డ్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్) అధికారులుగా ప్రమోట్ చేస్తూ కేంద్ర వ్యవహారాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 2022, 2023, 2024 సంవత్సరాలకు గాను డిప్యూటీ కలెక్టర్ హోదాలో సేవలందించిన అధికారులను ఐఏఎస్?లుగా నియమించారు. ఐఏఎస్?గా ప్రమోట్ అయిన అధికారులు వీరే. డి. మధుసూదన్ నాయర్, ఎం. సత్యవాణి,జె. భవాని శంకర్,జె. లింగనాయక్,ఎ. నిరంజనరెడ్డి,జి. వీరారెడ్డి, జి.వి. శ్యాంప్రసాద్ లాల్, యం. రమణ శర్మ, పి. చంద్రయ్య, జి. ముకుందరెడ్డి. ఎ. భాస్కర్ రావు, వై.వి. గణేష్, అబుల్ హమీద్, బి. వెంకటేశ్వర్లు, ఎన్. భీమానాయక్, కె. గంగాధర్.ఈ పదోన్నతులతో రాష్ట్ర పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతం కానుందని అధికార వర్గాలు వెల్లడించాయి. అనుభవజ్ఞులైన అధికారుల సేవలు ఇకపై ఐఏఎస్ హోదాలో రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడనున్నాయి. త్వరలోనే వీరికి కొత్త పోస్టింగ్?లు కేటాయించే అవకాశముందని సమాచారం.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు వివిధ పార్టీల నాయకులకు ఆహ్వానం

### మాజీ ఎమ్మెల్యే గుర్కాజైపాల్ యాదవ్
### జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజీ ఆచారి
### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్





నేటిశుభోదయ తలకొండపల్లి: తలకొండపల్లి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 23,24,25,తేదిలలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ పార్టీల నాయకులకు ఆలయం కమిటీ సభ్యులు ఆహ్వానాలు అందజేయడం జరిగింది. మొదటగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ మరియు, జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, మరియు రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ లను మర్యాద పూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగిందని ఆలయం కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తుమ్మ నర్సింహ్మా, 6 వ వార్డు మెంబర్ కనుక వెంకటయ్య,11 వార్డ్ మెంబర్ తుమ్మ నర్సింహ్మా,బేగరి సాయిలు ఆర్టీసీ, తుమ్మ మల్లేష్, కనుక వెంకటయ్య తుమ్మ నరసింహ,మకాన కిరణ్, కట్టుమాల పురుషోత్తం, సంగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ దయ ఉంటే అంత ఉన్నట్టే : బోయిని సాయి యాదవ్

### కొండపోచమ్మ అమ్మవారు కోరిన కోరకలు తీర్చే బంగారు తల్లి



గజ్వేల్ నియోజకవర్గం 21 జనవరి 2026 :నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : జగదేవ్ పూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండపోచమ్మ ఆలయ ప్రాంగణంలో హైదరాబాద్ నివాసి బోయిని సాయి యాదవ్ సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి హాజరై కొండపోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సాయి యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం బ్రహ్మ ముహూర్తంలో అమ్మవారి ప్రాంగణంలో చండీహోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా ప్రసాదం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



ఈ సందర్భంగా బోయిని సాయి యాదవ్ మాట్లాడుతూ కొండపోచమ్మ అమ్మవారు కోరిన కోరకలు తీర్చే బంగారు తల్లి అని అమ్మవారికి సేవ చేయడం కోసం ప్రతి సంవత్సరం ఘటం, భోనం చేసి మొక్కులు చెల్లించుకోవడం ఆనవా యితని తెలిపారు. అమ్మవారి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అమ్మవారికి సేవ చేయడానికి సహకరించిన ఆలయ సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి దయతో వచ్చే సంవత్సరం ఉత్సవాలను ఇంకా ఘనంగా నిర్వహిస్తానని తెలిపారు. మొదటి వారం కావడంతో భక్తులు తండోపతండాలుగా వచ్చి అమ్మ వారికి భోనం సమర్పించి మొక్కు లు చెల్లించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వేసిన వేషధారణ, వారు చేసిన సంప్రదాయం నృత్యాలు ప్రేక్షకులను అలరింపజేశాయి.

## కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి




రాజేంద్ర నగర్,జనవరి21(నేటి శుభోదయ):రాజేంద్ర నగర్ నియోజక వర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆయన నివాసానికి విచ్చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డివిజన్ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కార్పొరేటర్ ను కలిసి ఆయనకు శాలువ,గజమాలతో ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపాటు.ఈ సందర్భంగా భగవంతుని చల్లని ఆశీస్సులు దీవెనలతో జీవితంలో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని మనసారా ఆశీర్వదించడం జరిగిందన్నారు.




## శ్రీ వాసవీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భముగా కోరుకొండలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు..

### ఆర్యవైశ్య సంఘ నాయకుల ఆధ్వర్యంలో కోరుకొండలో ప్రత్యేక కార్యక్రమాలు..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); శ్రీ వాసవీ అమ్మవారిని మోహించిన విష్ణువర్ధన మహారాజును శపించి, సంహరించిన తరువాత అమ్మవారు తన భౌతిక శరీరాన్ని అగ్ని కుండములో విడిచిపెట్టి పరమేశ్వరునిలో ఐక్యమైన దినాన్ని వైస్యులు అమ్మవారి ఆత్మార్పణ దినం గా జరుపుకొంటారు. మంగళవారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరుకొండ మండల ఆర్యవైస్యులు అందరూ అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజించి, తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమశీలో ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు కటకం చలం, ఓలేటి సూర్యనారాయణ మూర్తి, బొండాడ చందు, కారుమూరి బాబ్జి, ఓలేటి రాధా కృష్ణాజీ, ఓబిలిశెట్టి సాయి, కటకం వీరవెంకట సత్యనారాయణ, స్వామి శ్రీనివాసు, బోనగిరి సతీష్, బోనగిరి వెంకటేశ్వరావు, గ్రంధి కాశీ, బొండాడ కిరణ్, చొప్పెర్ల ప్రసాద్,ముమ్మిడివరపు భగవాన్, సంఘ సభ్యులు యూత్ నాయకులు, తదితరులు పాల్గొఅన్నారు

## రేవంతన్న కానుకగా షాద్‌నగర్ 8, 17వ వార్డులలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 21: షాద్?నగర్ మున్సిపాలిటీ 8వ వార్డు ఆర్టీసీ కాలనీలో, అదేవిధంగా 17వ వార్డు నెహ్రూ కాలనిలో బుధవారం మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇందిరా మహిళాశక్తి మహిళా స్వయం సహాయక సంఘం అక్కా చెల్లెళ్లకు మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా రేవంతన్న కానుకగా ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐటి ఐ రాజు మరియు మాజీ కౌన్సిలర్ సతీమణి వర్షా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి చేతుల మీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడితేనే సమాజం ముందుకు సాగుతుందని, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు మరింత మద్దతు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, వార్డుకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఆధారంగా ఎదగాలని నాయకులు సూచించారు.

## భావ న ఋషి కాలనీలో భక్త మార్కండేయ జయంతి వేడుకలు



రాజేంద్రనగర్ నేటి శుభోదయ: భ?క్త మార్కండేయ ఆశీస్సుల?తో ప్ర?జ?లంతా సంతోషంగా ఉండాల?ని ప?ద్మ?శాలీలు తెలంగాణ పద్మశాలి సంఘం కార్యదర్శి కాశిగారి యాదగిరి ఆకాంక్షించారు. బుధ?వారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ ఆప్కోకాలనీలోని భక్త మార్కండేయ భగవాన్ జ?యంతి వేడుక?ల?ను భావన ఋషి కాలనీలో నిర్వ?హించారు. ఈ సంద?ర్భంగా ప?ద్మ?శాలీలు మార్కండేయ జయంతి సందర్భంగా స్వామివారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కాశిగారి యాదగిరి మాట్లాడుతూభక్త మార్కండేయ స్ఫూర్తితో పద్మశాలీలు ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. అన్ని రంగాల్లో ముందుండి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆర్. సత్యనారాయణ, డి. రాజు, రాదా కృష్ణ, కొంపల్లి జగదీష్, ఎం. రాజు, ఎస్.యాదియ్య,ఎం. నర్సింహా,రాజకుమార్,బి. యాదగారి,శీను,రాజు, బాలరాజ్, జి. రాజు, మల్లేష్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగానికి ఎన్నెన్నో సవాళ్లు


### దేశంలో నానాటికీ పెరుగుతున్న అసమానతలు జీవధాతువులైన ప్రాథమిక హక్కులు- ప్రజాస్వామ్య లోపం అసమానతలు లేని రాజ్యాంగ పరిరక్షణే కమ్యూనిస్టుల లక్ష్యం ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో సెమినార్ ' భారత రాజ్యాంగం ఎదురవుతున్న సవాళ్ల'ను విశ్లేషించిన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ.కాశీం




ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత రాజ్యాంగం కులతత్వం, మతతత్వం, కార్పొరేట్ రాజకీయాల పెత్తనం, అవినీతి, లౌకికతత్వం లోపించటం, అణగారిన వర్గాల సమస్యలు, ప్రాథమిక హక్కుల



అమలులో అడ్డంకులు వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్, ప్రొఫెసర్ కాశీం ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ లక్ష్యాలైన సామాజిక, ఆర్థిక న్యాయం, సమానత్వం, భిన్నత్వంలో ఏకత్వాన్ని ఇవి దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో స్థానిక మంచికంటి మీటింగ్ హాల్ లో బోడపట్ల రవీందర్ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన ' భారత రాజ్యాంగం- ఎదురవుతున్న సవాళ్ల'పై సెమినార్ లో కాశీం విశ్లేషించారు. భారత రాజ్యాంగానికి జీవధాతువులైన ప్రాథమిక హక్కులు- ప్రజాస్వామ్యం సందిగ్ధంలో పడినవి అన్నారు. అసమానతలు లేని రాజ్యాంగ పరిరక్షణే కమ్యూనిస్టుల లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, లింగ, ప్రాంతం, భాష అసమానతలు లేని రాజ్యాంగాన్ని కోరుతున్నామని తెలిపారు. ప్రాథమిక హక్కులు అమలైన చోట ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని నెహ్రూ అన్న మాటలకు భిన్నమైన పరిస్థితులు నేడు ఉన్నాయన్నారు. దేశ ప్రజలకు విశ్రాంతితో జీవించే స్థితి కూడా లోపించింది అన్నారు. వర్గ అసమానతలు తగ్గించాలని రాజ్యాంగం చెబుతున్నా నానాటికీ అవి పెరిగిపోతూనే ఉన్నాయన్నారు. పార్లమెంటరీ విధానమంటే ఓ మనిషికి ఓటు హక్కు ఉండటం, ప్రజాస్వామ్యానికి ఓటు అనేది విలువైనదై ఉండాలని చెప్పారు. ప్రతిపక్షాలు బలీయమైన శక్తిగా ఉండాలన్నారు. ప్రజాస్వామ్యం అంటే ప్రభుత్వ రూపం, సామాజిక వ్యవస్థ రూపమని పేర్కొన్నారు. అటువంటి ప్రజాస్వామ్యంలో నియంతృత్వ చట్టాలు రూపొందించకూడదని రాజ్యాంగం చెబుతోందని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజా చైతన్యం పరిఢవిల్లటమని అర్థం అన్నారు. కారల్ మార్క్స్ చెప్పినట్లు వర్గ రహిత సమాజం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమాజాన్ని విప్లవకరంగా మార్చాల్సిన బాధ్యత కమ్యూనిస్టులదేనని సూచించారు. నిస్వార్థ పోరాట చరిత్ర కమ్యూనిస్టులకే ఉందని నిర్బంధాలు దాడులు హత్యలు ఉన్నా కమ్యూనిస్టు సిద్ధాంతానికి చావు లేదని, అదే పెట్టుబడిదారులు, దోపిడీదారుల భయం అని పేర్కొన్నారు. చలనంలో ఉండే మెదడు సమాజం ప్రగతిదాయకంగా మారాలని ఆశిస్తుందని మార్క్స్ అన్న మాటలను గుర్తు చేశారు.



### లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తున్న కుల, మత తత్వాలు

కులతత్వం, మతతత్వం, రాజ్యాంగం లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయన్నారు. సమాజంలో కుల, మత విభజనలను పెంచుతున్నాయని తెలిపారు. అదానీ, అంబానీ వంటి కార్పొరేట్?ల నియంత్రణలో రాజకీయాలు ఉండటం, వారి వ్యాపార ప్రయోజనాల కోసం రాజ్యాంగ లక్ష్యాలను పక్కన పెట్టడం ఒక పెద్ద సమస్యగా సూచించారు. అవినీతి, అధికార దుర్వినియోగం ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరుస్తూ, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నా యన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రక్షణలు సరిగా అమలు కావడం లేదన్నారు. సామాజిక వ్యవస్థ సంక్షోభంలో పడుతుందన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను తగ్గించకపోతే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని అంబేద్కర్ రాజ్యాంగాన్ని సమర్పించే సమయంలో ఉటంకించిన వ్యాఖ్యలు నేటికీ వాస్తవ రూపాలుగానే ఉన్నాయన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ సూత్రాలను కార్పొరేట్ శక్తులు ప్రభావితం చేస్తున్నాయని ఆవేదన వెలిబుచ్చారు.

### రాజ్యాంగానికి స్వతంత్రత లోపం

ఎన్నికల ప్రక్రియ, పాలనలో అవినీతి పెరుగుతుందని అన్నారు. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం వంటి సంస్థల స్వతంత్రత లోపిస్తోందన్నారు. పార్లమెంటరీ హక్కులు హరించి వేయబడుతున్నాయని తెలిపారు. మన విద్యలో శాస్త్రీయత లోపిస్తోందన్నారు. రాజ్యాంగపు ప్రాథమిక స్ఫూర్తిని దెబ్బతీసే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయన్నారు. రాజ్యాంగం ఆశయాలను కాపాడటం, ప్రజల భాగస్వామ్యంతో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం అవసరమని అన్నారు. ఈ సెమినార్ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక కోఆర్డినేషన్ కమిటీ ప్రొఫెసర్ కాశీంకు పుస్తక బహూకరణ చేసింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక నాయకులు ఎం. సుబ్బారావు, నరేందర్, బాలాజీ సింగ్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో 60 ఏళ్లు పైబడిన జర్నలిస్టులకు చికిత్సపై 75 శాతం తగ్గింపు

సీనియర్ జర్నలిస్టులకు యశస్విని మరియు పెన్షన్ ప్రయోజనాలను సరళీకృతం చేయనున్న ప్రభుత్వం

బెంగళూరు, నేటి శుభోదయ ::: సమాజాన్ని సరిదిద్దడానికి మార్గనిర్దేశం చేయడానికి తమ జీవితాలను అంకితం చేసిన జర్నలిస్టులకు ప్రత్యేక ప్రయోజనాలను అందించడానికి మా విభాగం చొరవ తీసుకుంది. 60 ఏళ్లు పైబడిన అన్ని జర్నలిస్టులు వైద్య విద్య శాఖ పరిధిలోని అన్ని ఆసుపత్రులలో వైద్య చికిత్సపై 75 శాతం రాయితీని పొందుతారు. వారు నామమాత్రపు రుసుము మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని వైద్య విద్య, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి, రాయచూర్ జిల్లా ఇన్?చార్జ్ మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ ఆర్. పాటిల్ అన్నారు. వైద్య విద్య శాఖ, జయదేవా ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్డియోవాస్కులర్ సైన్సెస్ అండ్ రీసెర్చ్, సీనియర్ జర్నలిస్ట్స్ ఫోరం బుధవారం ఇక్కడ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులకు హెల్త్ కార్డులను పంపిణీ చేసిన తర్వాత ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రితో సంప్రదించి, మిగిలిన 25 శాతం చికిత్స ఖర్చులపై రాయితీ మంజూరు చేయడంపై రాబోయే రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. "జర్నలిస్టులు మన ప్రభుత్వ బాధ్యత. పదవీ విరమణ చేసిన సీనియర్ జర్నలిస్టులు గౌరవప్రదమైన జీవితాన్ని గడపగలరని నిర్ధారించుకోవడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని ఆయన అన్నారు. తమ వృత్తి ద్వారా సమాజానికి గణనీయమైన కృషి చేసి పదవీ విరమణ చేసిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఈ పెన్షన్ పథకం నియమాలు మరియు విధానాలను సరళీకృతం చేయడానికి చర్యలు తీసుకుంటామని డాక్టర్ పాటిల్ తెలిపారు. అధికారులతో చర్చించిన తర్వాత, యశస్విని ఆరోగ్య పథకం ప్రయోజనాలను సీనియర్ జర్నలిస్టులకు కూడా విస్తరించాలని నిర్ణయం తీసుకుంటామని మంత్రి అన్నారు. "రాజ్యాంగంలోని నాల్గవ స్తంభమైన మీడియా ప్రతినిధులకు మంచి ఆరోగ్య సౌకర్యాలు కల్పించడం మా ప్రాథమిక లక్ష్యం. ఈ దిశలో, జయదేవ ఇన్స్టిట్యూట్ ద్వారా సీనియర్ జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు జారీ చేయబడుతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. జయనగర్ ఎమ్మెల్యే సి.కె. రామమూర్తి, జయదేవ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ బి. దినేష్, సీనియర్ జర్నలిస్ట్స్ ఫోరం అధ్యక్షుడు ఆర్.పి. సాంబ సదాశివరెడ్డి, సీనియర్ అధికారులు, ఎం.ఎ. పొన్నప్ప, వెంకటేష్ ప్రసాద్, ఇతరులు పాల్గొన్నారు.

## లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి..!



నేటి శుభోదయ 19 పల్నాడు జిల్లా కారంపూడి : పల్నాడు జిల్లా మాచర్ల :తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం పిలుపునిచ్చారు. ఈ నెల 23 న నియోజకవర్గ వ్యాప్తంగా ఒక పండగ వాతావరణం జన్మదిన వేడుకలు నిర్వహించాలని ఆయన కోరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ, వార్డు, బూత్ ఇన్చార్జులు సమన్వయంతో ఒక వేడుకగా కూటమి పార్టీల వారిని కలుపుకుని అట్టహాసంగా వేడుకలను, సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని సూచించారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ డైరెక్టర్ (పి.ఆర్.ఓ)గా డాక్టర్ కే.వి.రమణాచారి నియామకం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 21 నేటి శుభోదయ: తెలంగాణ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరి రావు ఆదేశాలకు అనుగుణంగా డాక్టర్ కే.వీ.రమణాచారిని డైరెక్టర్ పిఆర? గా నియమిస్తూ విశ్వవిద్యాలయ రిజిస్టర్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి ఉత్తర్వులు అందజేశారు.డాక్టర్ కే.వీ.రమణాచారి గతంలో బీసీ సెల్ డైరెక్టర్గా,అడిషనల్ కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్స్ గా విధులు నిర్వర్తించారు.ప్రస్తుతం కాంపిటెటివ్ సెల్ డైరెక్టర్ గా కూడా విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వైస్ ఛాన్సలర్,రిజిస్ట్రార్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అలాగే తనను అభినందించిన అధ్యాపక,అధ్యాపకేతర బృందాని కి ధన్యవాదాలు తెలియజేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ఆర్మూర్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 21 నేటి శుభోదయ: బుధవారం ఆర్మూర్ పట్టణంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో క్షత్రియ కల్యాణ మండపంలో బీఆర్ఎస్ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కె.ఆర్ సురేష్ రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి మెజారిటీ స్థానాలు కైవసం చేసుకునేలాగా కృషి చేయాలని అన్నారు.రాజ్యసభ నిధుల నుంచి ఆయా కాలనీల అభివృద్ధికి



తనవంతుగా నిధులను కేటాయిస్తానన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి ఆర్మూర్ మున్సిపాలిటీపై బీఆర్?ఎస్? జెండా ఎగురవేయాలని కేఆర్ సురేష్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్మూర్ గడ్డ....కెసిఆర్ అడ్డా అని అన్నారు.కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా పథకాలే బీఆర్ఎస్ పార్టీకి ప్రధాన బలమని ఆయన తెలిపారు.రైతుబంధు,రైతు బీమా,మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ,దళిత బంధు,షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి,24 గంటల ఉచిత విద్యుత్,కేసీఆర్ కిట్టు,వృద్ధులకు 2000 రూపాయలు,వికలాంగులకు 4000 రూపాయలు పెన్షన్ల వంటి చారిత్రాత్మక పథకాలు ప్రజల జీవితాల్లో పెనుమార్పులు తీసుకొచ్చాయని ఆయన గుర్తు చేశారు.ఈ పథకాలను ప్రజలు మర్చిపోలేరని గుర్తు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను తెలియజేస్తూ ఓట్లు అడగాలని అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడగాలన్నారు.పట్టణంలో ఎటు చూసినా బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తాయి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆర్మూర్?లో అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు.ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు.పెన్షన్లు పెంచుతామని చెప్పి,తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్,నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా,మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్,బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పూజ నరేందర్,పోల సుధాకర్, సత్య ప్రకాష్,సుంకరి రవి, మోయిన్,మాలిక్ బాబా,గంగాధర్,నచ్చు చిన్నారెడ్డి,అంజాద్,రహమాన్,షాకీర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా




గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి మేరా భారత్ మహన్ ఎక్స్క్లూజివ్ సర్వీస్ అవార్డు 2026 కు పిట్టలవానిపాలెం శాఖ గ్రంథాలయ అధికారి డాక్టర్ మోర్ల శ్రీనివాసరావును ఎంపిక చేసినట్లు ఫౌండర్ అండ్ చైర్మన్ కొట్టిముక్కలు చెన్నకేశవులు ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ అవార్డును ఈనెల 25న మార్కాపురంలో ని ప్రెస్క్లబ్ నందు ప్రముఖుల చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ అవార్డుకు ఎంపికైన సందర్భంగా గ్రంథాలయ అధికారి డాక్టర్ మోర్ల శ్రీనివాసరావుని పలువురు ప్రముఖులు శ్రేయోభిలాషులు బంధుమిత్రులు గ్రంథాలయ పాఠకులు అభినందనలు తెలియజేశారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620